


మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ : విశాఖపట్నం పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర సంపుటి : 01 సంచిక : 40 బుధవారం 24 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు పేజీలు : 12 వేల రూ :7.00


## ఏడు నెలల్లో ఏడు యుద్ధాలు ఆపాను

- యుద్ధాలు ఆపడంలో ఐరాస విఫలం
- అసాధ్యం అనుకున్నది నేను సుసాధ్యం చేశాను
- నాకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలి
- ఐరాస జనరల్ అసెంబ్లీలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్



న్యూయార్క్, (మనసులోమాట), సెప్టెంబర్ 23: కేవలం ఏడు నెలల్లో తాను ఏడు యుద్ధాలను ఆపానని, తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఉద్ఘాటించారు. ఐక్య రాజ్య సమితి (ఐరాస) 80వ జనరల్ అసెంబ్లీలో తాజాగా ఆయన మాట్లాడుతూ.. కాంబోడియా థా య్‌ల్యాండ్, ది కాంగో రువాండా, పాకిస్థాన్ భారత్, ఇజ్రాయెల్ ఇరాన్, ఈజి ప్ట్ ఇథియోపియా, అర్మెనియా అజర్‌బైజన్, సెర్బియా అంతర్యుద్ధాలను ఆపానని చెప్పుకొచ్చారు. ఇతరులు అసాధ్యమని భా వించిన దానిని తాను సుసాధ్యం చేసి చూ పించానని పేర్కొన్నారు. కొన్ని దేశాల మధ్య మూడు దశాబ్దాలుగా యుద్ధాలు జరుగుతున్నాయని, యుద్ధాల్లో లక్షలాది మంది ప్రజ లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అ మెరికా ఏడాది క్రితం తీవ్రమైన ఇబ్బందుల్లో ఉందని, తన అధికార మిగతా 2

# ఆరోగ్యాంధ్రే లక్ష్యం.



**90శాతం సిజేరియన్లు ప్రైవేటు ఆస్పత్రుల్లోనే.. ఇది ప్రమాదకర ధోరణి.. వెంటనే కట్టడిచేయాలి: సీఎం**

**ప్రతి ఒక్కరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా హామీ రాష్ట్రంలో అందరికీ 41 రకాల వైద్య పరీక్షల నిర్వహణ**

అమరావతి, (మనసులోమాట), సెప్టెంబర్ 23: అనుకున్న ప్రగతిని త్వరితగతిన సాధించాలంటే పీపీపీ విధానమే మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పీపీపీ మెడికల్ కాలేజీల్లో పేదలకు పూర్తి ఉచితంగా వైద్యం లభిస్తుందన్నారు. "నేను సీఎంగా ఉండగా గతంలో జేగురుపాడు పవర్ ప్లాంట్‌ను పీపీపీ విధానంలో జీవీకే కంపెనీకి అప్పగించాను. దానిని పూర్తి చేసి తిరిగి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అదీ పీపీపీ మోడల్ పవర్. ఇదే విధానంలో మెడికల్ కాలేజీలను నిర్మించనున్నాం. ఆస్తి ప్రభుత్వానిది.. నిర్వహణ ప్రైవేటుది. బాగా నిర్వహించి, వచ్చిన లాభాలతో అప్పులు చెల్లించి, మిగిలినదానిలో కొంత లాభం వారు తీసుకుంటారు. 33 ఏళ్ల తర్వాత ఆ ఆస్తిని ప్రభుత్వానికి తిరిగిచ్చేస్తారు" అని చంద్రబాబు వివరించారు. మంగళ వారం అసెంబ్లీలో ఆరోగ్య శాఖపై జరిగిన లఘుచర్చలో ముఖ్య మంత్రి ప్రసంగిం చారు. కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణంపై తలెత్తుతున్న అనుమా నాలను ఈ సందర్భంగా నివృత్తి చేశారు. ఆరో గ్యాంధ్ర లక్ష్యంగా కార్య మిగతా 2

## నిరుద్యోగం, అవినీతికి కారణం 'ఓట్ చోరీ'



-దేశంలో 45 ఏళ్ల గరిష్ఠస్థాయికి నిరుద్యోగం

-ఉపాధి, ఉపాధి అవకాశాల కోసం యువత పాట్లు

-ప్రధాని మోదీ మాత్రం కార్పొరేట్ శక్తులకు ఊడిగం

-ఓట్‌చోరీని ఇకపై యువత సహించదు

-'ఎక్స్'లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ

## జాతీయ సినీ అవార్డుల ప్రదానం.

**మురిసిన తెలుగు బలగం**



న్యూఢిల్లీ, (మనసులోమాట), సెప్టెంబర్ 23: జాతీయ సినీ అవార్డుల ప్రదానం.. %71వ జాతీయ చలన చిత్ర పురస్కా రాలను గత ఆగస్టు 1న ప్రకటిం చిన సంగతి తెలిసిందే. 2023లో విడుదలైన సినిమాలు, నటులు, సాంకేతిక మిగతా 2

## పోటాపోటీగా తీర్మానాలు

**మోడీకి అభినందనలు తెలుపుతూ ప్రభుత్వం పెట్టుబడుల ఉపసంహరణను రద్దు చేయాలంటూ వైసిపి**



అమరావతి (మనసులోమాట), సెప్టెం బర్ 23: రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల సాధన, విశాఖ ఉక్కు పరిశ్రమ మనుగడపై శాసన మండలిలో మంగళవారం వాడీవేడిగా చర్చ జరిగింది. దాదాపు మూడున్నర గంటల పాటు ఈ అంశంపై టిడిపి, వైసిపి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఒక దశలో మంత్రి నారా లోకేష్ ఐదేళ్లు మీరు ఏం పీకారని అనడంతో గందరగోళం నెలకొంది. వైసిపి సభ్యులు పోడియం ను ముట్టడించారు. ఈ వాదనల మధ్యే విశాఖ ఉక్కుకు కేంద్రం రూ.11,440 కోట్ల రూపాయలు సాయం చేసినందుకు గానూ ప్రధాని మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి అభినందనలు తెలుపుతూ మంత్రి నారా లోకేష్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి మద్దతు ఇవ్వాలని వైసిపిని కోరారు. దీనిపై మాట్లాడిన ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ ప్రభుత్వ రంగంలోనే విశాఖ ఉక్కును పరిరక్షించాలని, పెట్టుబడుల ఉపసంహరణ నిర్ణయాన్ని పూర్తిగా వెనక్కి తీసుకోవాలని కోరుతూ తాము కూడా తీర్మానం ప్రవేశ పెడతామనిదానిని కూ డా ఆమోదించాలని అన్నారు. ఆ మేరకు రెం డు తీర్మానాలను మిగతా 2

## వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కల్యాణ్



అమరావతి (మనసులోమాట), సెప్టెంబర్ 23: జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడు తున్నారు. పార్టీ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, ఆయనకు వైరల్ జ్వరం వచ్చినట్లు తెలుస్తోంది. గత రెండు రోజులుగా పవన్ కళ్యాణ్ ఈ జ్వరంతో ఇబ్బంది పడుతున్నారని పార్టీ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్యంపై మిగతా 2



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## దండకారణ్యానికి భారీగా బలగాలు



న్యూఢిల్లీ, (మనసులోమాట), సెప్టెంబర్ 23: మధ్యభారతంలో మావోయిస్టుల అంతమే లక్ష్యంగా విరుచుకుపడుతున్న కేంద్ర బలగాలు నిర్ణయాత్మక దాడులకు సిద్ధమవుతున్నాయి. నక్సల్స్ కదలికలు ఉన్న ఛత్తీసగఢ్, జార?ండ్, ఒడిశా, మహారాష్ట్రలకు మరిన్ని బలగాలను పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా అమర్‌నాథ్ యాత్ర కోసం జమ్మూకశ్మీర్‌లో నియమించిన కేంద్ర పోలీస్ సాయుధ బలగాల్లో (సీఏపీఎఫ్) ఇంకా అక్కడే ఉండిపోయిన వారిలో 80్న మేర మావోయిస్టు ప్రభా విత ప్రాంతాలకు తరలించనున్నారు. ఈ విషయాన్ని సీఏపీఎఫలోని సీనియర్ అధికార వర్గాలు ధ్రువీకరించాయి. మావ ోయిస్టు నాయకత్వాన్ని భౌతికంగా బలహీనపర చడం...ఇప్పటికీ వారి చేతుల్లోని ప్రాంతాలను ఒక్కొక్కటిగా స్వాధీనంలోకి తెచ్చుకోవడం లక్ష్యంగా అదనపు బలగాలను కేటాయిస్తున్నట్టు తెలిపాయి. రాబోయే కొన్ని వారాల్లో అవి ఎర్ర బీభత్స ప్రాంతాలకు (రెడ్‌జోన్) చేరుకుంటాయని తెలిపాయి. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి మావోయిస్టుల రహిత భారత్‌ను నిర్మిస్తామని ఇప్పటికే కేంద్ర హోంశాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రధాన నాయకత్వాన్ని బలహీనపరిచేందుకుగాను కేంద్ర కమిటీ సభ్యులపై గురిపెట్టి కేంద్ర బలగాలు దాడులు సాగిస్తున్నాయి. తాజాగా ఒకే ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి (రాజుదాదా), కడారి సత్యనారాయణరెడ్డి (కోసా) మృతిచెందారు. ఈ ఏడాదిలో దాదాపు ఎనిమిదిమంది సీసీ సభ్యులను ఎన్‌కౌంటర్ చేశారు. ఒక సీసీ మెంబరు లొంగిపోయారు. నాయకుల్లో అధిక భాగం ఛత్తీసగఢ్, జార?ండ్, ఒడిశాల్లో తలదాచుకున్నట్టు కేంద్ర హోంశాఖ వద్ద సమాచారం ఉంది. ఈక్రమంలో ఈ మూడు రాష్ట్రాలపైనే దృష్టి పెట్టి.. అదనపు బలగాలను అక్కడకు అధికంగా తరలించాలని నిర్ణయించింది. కాల్పులవిరమణ.. ఓ ఎత్తుగడమావోయిస్టులు చేస్తున్న కాల్పుల విరమణ ప్రతిపాదనను కేంద్ర బలగాలు తిరస్కరించాయి. బలగాల దృష్టిని మళ్లించడం కోసం ఒక ఎత్తుగడగా ఈ ప్రతిపాదన చేస్తున్నారని పెదవి విరిశాయి. ఇటువంటి ప్రతిపాదనలతో మావోయిస్టులు ముందుకురావడం కొత్తకాదని, వాటికి పెద్దగా సాధికారికత కూడా లేదని కేంద్ర హోంశాఖలోని సీనియర్ అధికార వర్గాలు తెలిపాయి. సీనియర్ నాయకులు చనిపోతుండటంతో ఇప్పటికే ఆత్మరక్షణలో పడిపోయిన మావోయిస్టులు ఇలాంటి ఎత్తుగడలు పన్నుతున్నారని ఈ వర్గాలు తెలిపాయి. దండకారణ్య కమిటీ, కేంద్ర కమిటీలో ఇంకా మిగిలిన

## బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు మజ్లిస్ సమాయత్తం



హైదరాబాద్, (మనసులోమాట), సెప్టెంబర్ 23: బిహార్ శాసనసభ ఎన్నికల్లో 30 నుంచి 35 స్థానాల్లో పోటీ చేయడానికి ఎంఐఎం ఏర్పాట్లు చేసుకుంటోంది. గత శాసనసబ (2020)ఎన్నికల్లో 25 స్థానాలకు పోటీ చేసి 5 స్థానాల్లో విజయం సాధించిన మజ్లిస్ ఈసారి అదనంగా మరో పది స్థానాల్లో అభ్యర్థులను బరిలో దించాలని చూస్తోంది. బిహార్‌లో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన సీమాంచల్‌లో నివసిస్తున్న ముస్లిం మైనారిటీల ఓట్లతో విజయం సాధించవచ్చనే ధీమాతో మజ్లిస్ ఆ ప్రాంతంలోని నియోజకవర్గాల నుంచి అభ్యర్థులను పోటీలో దించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఈ నెల 24 నుంచి 27 వరకు నాలుగు రోజుల పాటు బిహార్‌లోని కిషన్‌గంజ్ నుంచి 'సీమాంచల్ న్యాయ యాత్ర' పేరుతో ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు మజ్లిస్ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# ఆరోగ్యాంధ్రే లక్ష్యం.

మొదటి పేజీ తరువాయి

క్రమాలు చేపడుతున్నామని, ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు. సిజేరియన్లు అధికంగా ప్రైవేటు ఆస్పత్రుల్లో జరుగుతున్నాయని, ఈ విధానాన్ని ప్రభుత్వం సమర్థించబోదని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే..'పులివెందుల'కు మాత్రమే మెడికల్ కళ"గత ప్రభుత్వం మెడికల్ కాలేజీలు కట్టినట్లు కడితే మరో 23 ఏళ్లు పడుతుంది. అంతకాలం మనుషులు బతికి ఉండాలి... అప్పుడుగానీ కాలేజీలు సిద్ధం కావు. కానీ, మేం అలా కాదు. పీపీపీ విధానంలో పూర్తి చేస్తాం. 17 మెడికల్ కాలేజీలు కట్టేశామని గొప్పలు చెప్పుకొని, ఫేక్ మాట్లాడి ప్రజల్ని గత వైసీపీ ప్రభుత్వం మభ్య పెట్టాలని చూసింది. ఇది సరికాదు. వాస్తవాలను వాస్తవాలుగానే చూడాలి. 17 మెడికల్ కాలేజీలు పెడతామని ఆనాడు ప్రకటించి, వీళ్లు (వైసీపీ) ఖర్చు చేసింది కేవలం రూ.1550 కోట్లు. అవన్నీ పూర్తి కావాలంటే మొత్తం రూ. 8480 కోట్లు ఖర్చు చేయాలి. అంటే వీళ్లు ఐదేళ్లలో వ్యయం చేసింది 17శాతమే. మేం రాగానే రూ.783 కోట్లు (తొమ్మిదిశాతం) విడుదల చేశాం. రాజమండ్రి మెడికల్ కాలేజీకి రూ.487 కోట్లకుగాను నాడు కేవలం రూ.81 కోట్లు ఖర్చు చేశారు. మేం 82 కోట్లు ఇచ్చాం. జగన్ ఊరు కాబట్టి పులివెందుల మెడికల్ కాలేజీకి రూ.500 కోట్ల గాను రూ.396 కోట్లు ఖర్చు పెట్టారు. పార్వతీపురానికి రూ.600 కోట్లు కావాల్సి వస్తే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. వాస్తవం ఇది కాగా, 'కాలేజీ కట్టేశాం.. మీరు దానిని ప్రైవేటుకు ఇస్తున్నారు' అని ఆరోపిస్తున్నారు. వీళ్లను ఏమనాలో తెలియడం లేదు. మనం ఆనాడు విజయనగరంలో ట్రైబల్ యూనివర్సిటీ పెట్టాలని నిర్ణయించాం. ఎయిర్‌పోర్టు దగ్గర మంచి వర్సిటీ వస్తుందని భావించాం. కానీ దాన్ని గత పాలకులు సాలూరికి తీసుకువెళ్లారని చెప్పారు. సాలూరుకు తీసుకువెళ్లారని దానిని అడ్డుకోను. సాలూరులో ట్రైబర్ వర్సిటీ పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాను. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలూ చెల్లించాం."ఆరోగ్యం మెరుగు.. పేద విద్యార్థులకు సీట్లు"ఆనాడు అన్ని విభాగాలను ధ్వంసంచేశారు. వాటిని సరిచేయడానికి చాలా సమయం పడుతుంది. అనుభవం ఉంది కాబట్టి చేయగలుగుతున్నాం. లేదంటే పిచ్చి బట్టి పారిపోయే పరిస్థితి. స్వభావరీత్యా నేను విధ్వంసాలకు దూరం. ఆనాడు వైద్యరంగాన్ని అభివృద్ధి చేయకపోగా.. మేం ఆ పని చేస్తుంటే వీళు ్ల అబద్ధాలు చెబుతున్నారు. పీపీపీ కొత్తగా మనం తెచ్చింది కాదు. యూపీ, ఒడిశా, జార?ండ్‌లో పీపీపీకి ఇస్తున్నారు. ఐఐటీ చెన్నై, ఉదయపూర్ ఐఐఎం, నాగపూర్ ఐఐటీలో మౌలిక సదుపాయాల కల్పనను ప్రైవేటుకు అప్పగించారు. పీపీపీ విధానంలో ప్రతి పేదవాడి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆ బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. పేద విద్యార్థులకు ఎక్కువ సీట్ల వస్తాయి. ఎమ్మెల్యేలు ఈ విధానం గురించి తెలుసుకోవాలని కోరుతున్నాను. రాష్ట్రంలో 1995-96 నాటికి ఆరు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. 2004నాటికి, అంటే పదేళ్లలో నా హయాంలో ఎనిమిది కాలేజీలు తెచ్చాను. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వరంగంలో 18, ప్రైవేటురంగంలో 18, ఎయిమ్స్ 1, గీతం 1 మొత్తం కలిసి 38 కాలేజీలున్నాయి. బెంచ్‌మార్కులో 80 శాతం కచ్చితంగా ఉండాలి. 90 ప్లస్‌కు చేరాలి.' దేశంలో యువకుల సమస్య పొంచి ఉంది. రాష్ట్రంలో 1.54 శాతం జననాల రేటు ఉంది. అది 2.1 శాతం కంటే తగ్గితే రాబోయే రోజుల్లో జనాభా తగ్గుతుంది. 2047నాటికి 1.35 శాతం మాత్రమే ఉంటుంది. మన ప్రయత్నం 2.1 శాతం చేరుకోవాలని.. భారతీయ ప్రభుత్వ వైద్య ప్రమాణాల ప్రకారం ఆరోగ్య పరంగా మనం మెరుగ్గా ఉన్నాం. డబ్ల్యూహెచ్‌వో నిబంధనల ప్రకారం వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది విషయంలోను మనం ఫరవాలేదు. ఆరోగ్యాంధ్రే లక్ష్యం."పది టాస్క్‌ఫోర్స్‌లు వేస్తాం.."రాష్ట్రంలో ప్రధానంగా గుర్తించిన పది వ్యాధుల నివారణపై దృష్టిపెట్టాం. దీనికోసం మన దగ్గర ఉన్న ఉత్తమ వైద్యులు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వైద్య నిపుణులను తెచ్చి 10 టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటుచేస్తాం. ఆయా వ్యాధులు ఏ జిల్లాలో ఉన్నాయో గుర్తించి ముందుకెళతాం. టాటా, బిల్‌గ్రేట్స్‌తో కలిసి ఆరోగ్య సంరక్షణ కోసం పని చేస్తున్నాం. 'రియల్ టైమ్ మోనిటరింగ్ - పర్సనల్రైజ్ హెల్త్ కేర్ ఫర్ ఆల్ రెసిడెన్స్".. లక్ష్యంతో ముందుకెళుతున్నాం. పేదవాళ్లందరికీ రూ.25 లక్షల బీమా సదుపాయం కల్పిస్తున్నాం."అన్నీ అసత్యాలే.."కాలేజీలు, సీట్ల గురించి మొత్తం అసత్యాలే చెబుతున్నారు. పాత మెడికల్ కాలేజీల్లో 15 శాతం ఆల్ ఇండియా కోటా, 85 శాతం సీట్లు ప్రభుత్వానికి వస్తాయి. కొత్త కాలేజీల్లో ఆల్ ఇండియా కోటా 22 సీట్లు (15శాతం) వెళ్లగా, కన్వీనర్ కోటా 64 సీట్లు (42.5శాతం), సెల్ఫ్ ఫైనాన్స్ (మేనేజ్‌మెంట్ కోటా) 45 సీట్లు (29.75శాతం), ఎన్ఆర్ఐ కోటా 19 సీట్లు (12.75) ఉండేలా గత ప్రభుత్వంలో కేటాయింపులు చేశారు. మా ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీలో ఆలిండియా కోటా సున్నా, కన్వీనర్ కోటా 75 సీట్లు (50శాతం), సెల్ఫ్ ఫైనాన్స్ 53 సీట్లు, ఎన్ఆర్ఐ కోటా 22 సీట్లు ఇస్తున్నాం. 11 సీట్లు (కన్వీనర్ కోటా) అదనంగా ప్రతి కాలేజీలో ఇస్తున్నాం. ఇంకెక్కడ మేం పేదలకు అన్యాయం చేశామో చెప్పాలి. నోరుంది. ఏదైనా మాట్లాడతా.. ఫేక్ న్యూస్ పెడతాం... మీరు ఏదైనా చేయండని అంటున్నారు. అసలు మనం ఎక్కడికి పోతున్నాం? మీరు కడితే 23 ఏళ్లు పడుతుంది. మేం రెండేళ్లలో పూర్తిచేసి చూపిస్తాం. ప్రైవేటుకు ఇవ్వడం కాదు.. పీపీపీ విధానంలో నిర్మాణాలకు ఇస్తున్నాం. పీపీపీ కింద తయారైన మెడికల్ కాలేజీ అనుబంధ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తాం. మందులు ఉచితం. ఎన్టీఆర్ వైద్య సేవ అమలు చేస్తాం. వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తాం. పేద వాళ్లకు అన్యాయం జరగకుండా చికిత్స, సీట్లలో వారికి అండగా నిలుస్తాం."డిప్యూటీ స్పీకర్‌కూ వర్తిస్తుంది.."ప్రధాని మంత్రి నరేంద్రమోదీకి 75 ఏళ్లు. నాకంటే ఆరు నెలలు చిన్న. దేశం కోసం ఈ వయసులో ఆయన అద్భుతంగా పని చేస్తున్నారు. ఇప్పటి వరకూ ఆయన లీవ్ తీసుకులేదు. నేను కూడా లీవ్ తీసుకోలేదు. ఆరోగ్యమే ఔషధం.. వంటిల్లే వైద్యశాల.. అనేది నేను ఎప్పుడూ చెబుతుంటాను. దానిని అనుసరిస్తే ఆరోగ్యం మెరుగుపడుతుంది. రామ్‌దేవ్ బాబాను కలిసినప్పుడు.. 120 ఏళ్ల పాటు తినాల్సిన ఆహారం 40 ఏళ్లలోనే తినేస్తున్నారని ఆయన తెలిపారు. ఇది డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుకు కూడా వర్తిస్తుంది. (సరదాగా. సభలో నవ్వులు..) గతంలో మా ట్రస్ట్ ద్వారా న్యూట్రి ఫుడ్స్ ప్రారంభించాం. ఇప్పుడు ఏడు లక్షల మంది సభ్యులు ఉన్నారు. న్యూట్రి ఫుడ్స్ విధానం కింద పరీక్షలుచేసి.. సలహాలు ఇస్తున్నాం. మూడు నెలలకు ఒకసారి 41 రకాల పరీక్షలు చేసుకుని చాలామంది ఆహారనియంత్రణ పాటిస్తున్నారు."సిజేరియన్ తగ్గాలి...'రాష్ట్రంలో 52 నుంచి 62 శాతం సిజేరియన్లు జరుగుతున్నాయి. ఇందులో 90 శాతం ప్రైవేటు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయి. ఎన్టీఆర్ వైద్య కింద జరిగే ఆపరేషన్లలో సిజేరియన్ల కోసం 4.12 శాతం ఖర్చుపెడుతున్నాం. డెలివరీ డేట్ నెల ముందే చెబుతున్నారు. ముహూర్తం పెడుతున్నారు.. ఇది చాలా తప్పు. ప్రమాదకర ధోరణి. డాక్టర్లు డబ్బుల కోసం సిజేరియన్‌ను ప్రోత్సహిస్తున్నారు. దీంతో సిజేరియన్లు మన రాష్ట్రంలోనే అధికంగా ఉంటున్నాయి. ఆరోగ్యశాఖ మంత్రి వారితో మాట్లాడాలి. దేవుడిచ్చిన సహజసిద్ధ శరీరాన్ని కోయడం సరికాదు. వేరే ఆరోగ్య సమస్యలు ఉంటే తప్ప, సాధారణ డెలివరీలనే ప్రోత్సహించాలి."

## ఏడు నెలల్లో ఏడు యుద్ధాలు ఆపాను

మొదటి పేజీ తరువాయి

పగ్గాలు చేపట్టాక పాలనలో మార్పులు వచ్చాయన్నారు. తమ దేశా నికిది స్వర్ణయుగమని అభివర్ణించారు.

ఐరాస విఫలం..

తాను ఏడు యుద్ధాలు ఆపానని, అయినప్పటికీ తనకు ఐరాస ఏమాత్రం సాయ పడలేదని ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశా రు. సాధారణంగా యుద్ధం ఆపే పనులు ఐరాస ఆపుతుందని, కానీ.. ఐరాస ఆ పనికి పూనుకోలేదని, ఆయా దేశాల్లో యుద్ధం ముగించి శాంతి నెలకొల్పేందుకు తాను అన్ని దేశాధినేతలతో మం తనాలు సాగించానని, కానీ, ఐరాస మాత్రం కనీసం తనకు కాల్ అయినా చేయలేదని మండిపడ్డారు.

ఏడు యుద్ధాలను ఆపినందుకు తనకు నోబెల్ బహుమతి రావాల్సి ఉందని వ్యాఖ్యానించారు. అలాగే ఐరాసలో తనకు ఎదురైన అనుభవాన్ని సైతం వేదికపై మాట్లాడారు. తాను సభకు వస్తుండగా ఎస్కలేటర్ ఉన్నట్టుండి మధ్యలో ఆగిపోయిందని, తన భార్య మెలానియా మంచి ఫిట్‌నెస్‌లో ఉన్నందువల్ల తనను కాపాడగలిగిందన్నారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధం కొనసాగింపునకు భారత్, చైనా కారణమని ఆరోపించారు. ఆ రెండు దేశాలు చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తూ రష్యాకు సాయం చేస్తున్నాయని విమర్శించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు తగ్గించడంలో ఐరోపా, నాటో దేశాలు విఫలమయ్యాయని ట్రంప్ మండిపడ్డారు.

## జాతీయ సినీ అవార్డుల ప్రదానం.

మొదటి పేజీ తరువాయి

నిపుణులకు కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. ఈ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం అట్టహాసంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు పురస్కారాలను, ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు.ఇదే వేదికపై ప్రతి ష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును మోహన్‌లాల్‌కు అందజేశారు. అంతకుముందు ఆయన శాలువా సత్కారాన్ని స్వీక రించారు. ఇక జాతీయ అవార్డులకు సంబంధించి ఈసారి ఉత్తమ నటుడిగా ఇద్దరికి ప్రకటించిన విషయం విదితమే. ఈ అవార్డును షారుక్‌ఖాన్ (జవాన్), విక్రాంత్ మా స్సే (12ఫెయిల్) స్వీకరించారు. ఇక ఉత్తమ నటి అవార్డు రాణీ ముఖర్జీ (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే) అందుకున్నారుఈ అవార్డుల్లో భాగంగా మొత్తం 22 భాషల్లో 115 సినిమాలను వీక్షించిన జ్యూరీ కమిటీ అవార్డులను ప్రకటించగా, తెలుగు సినిమాలు ఏడు క్యాటగిరీల్లో అవార్డులు దక్కిం చుకున్న సంగతి తెలిసిందే. ఉత్తమ ప్రాంతీ య తెలుగు చిత్రంగా ఎంపికైన 'భగవంత్ కేసరి' దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి అవార్డులను అందుకున్నారు. 'బేబి' చిత్రానికి గాను ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డును దర్శకుడు సాయి రాజేశ్ స్వీకరించగా, ఇదే చిత్రానికి ఉత్తమ నేపథ్య గాయకుడిగా ('ప్రేమిస్తున్నా' గీతం) పీవీఎన్ఎస్ రోహిత్ అవార్డు అందుకున్నారు.'హనుమాన్' సినిమాకు ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ కామిక్స్ విభాగంలో వెంకట్‌కుమార్, యాక్షన్ కొరియోగ్రఫీకి గాను స్టంట్స్ కొరియోగ్రాఫర్లు నందు, పృథ్వీతోపాటు ఈ చిత్ర దర్శకుడు ప్రశాంత్‌వర్మ, నిర్మాత నిరంజన్‌రెడ్డి అవార్డులు అందుకున్నారు. బలగం సినిమాలో ని 'ఊరు పల్లెటూరు..' పాటకు ఉత్తమ గీత రచయితగా కాసర్ల శ్యామ్ అవార్డు స్వీకరించారు.ఉత్తమ బాలనటి అవార్డును టాలీవు డ్ డైరెక్టర్ సుకుమార్ కూతురు సుకృతివేణి (గాంధీ తాత చెట్టు చిత్రం) చేసిన సినిమాలకూ వివిధ కేటగిరీల్లో అవార్డులు వ రించాయి. ఇందులో సందీప్‌రెడ్డి వంగ దర్శక త్వంలో రూపొందిన 'యానిమల్' (హిం దీ) సినిమాకు ఉత్తమ నేపథ్య సంగీతం అ వార్డును హర్షవర్ధన్ రామేశ్వర్ అందుకున్నారఇదే సినిమాకు బెస్ట్ సౌండ్ డిజైన్ విభాగంలో హరిహరన్, డై రెక్ట్ చేసిన 'వాతి' సినిమాకు ఉత్తమ సంగీత దర్శకత్వం అవార్డును జీవీ ప్రకాశ్‌కుమార్ తమిళ భాష ఎంట్రీ నుంచి అందుకున్నారు.అంతా మ్యాజిక్ అనిపిస్తోంది: మోహన్‌లాలఅవార్డు అందుకున్న సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడారు. "దాదాసా హెబ్ ఫాల్కే పురస్కారాన్ని నేను కలలో కూడా ఊహించలేదు. అంతా మ్యాజిక్ అనిపిస్తోంది. ఈ అవార్డు అందుకోవటం గౌర వంగా ఉంది. ఈ పురస్కారం నా ఒక్కడికే కాదు.. ఇది మలయాళ సినీపరిశ్రమకు చెందుతుంది. మరింత బాధ్యతగా పనిచేస్తా" అని తెలిపారు.

## పోటాపోటీగా తీర్మానాలు

మొదటి పేజీ తరువాయి

ఇరువురు ప్రతిపాదించారు. రెంటినీ ఆమోదిస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు.

ప్రైవేటీకరణ లేదని ప్రకటన చేయించాలి: గోపి మూర్తి

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని కేంద్ర ప్రభుత్వంతో ప్రకటన చేయించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల సెంటిమెంటల్ ఐకాన్ అని, దానిని ప్రైవేటీకరణ చేయడం తగదన్నారు. ఇప్పటికీ ప్రైవేటీకరణ జరగదని భరోసా లేదన్నారు. ఒక వైపు ఆర్థిక సాయం చేస్తున్నట్టు చెబుతూనే మరో వైపు విభాగాల వారీగా ప్రైవేటీకరణ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని మంత్రి లోకేష్ అన్నారు. . గతంలో వైసిపి హయంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని చెప్పిన వారే, ప్రస్తుతం సభను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రొడక్షన్ కెపాసిటీని దాదాపు 80శాతానికి తీసుకువచ్చామన్నారు. 'దేశ ప్రయోజనాల కోసం మేం ఎన్‌డిఎకు బేషరతుగా మద్దతు ఇస్తున్నాం. కేంద్రంతో గొడవ పెట్టుకోం, మేం చర్చిస్తాం, మాట్లాడతాం.' అని లోకేష్ అన్నారు. తాను ప్రవేశపెట్టిన తీర్మానానికి వైసిపి సభ్యులు ఆమోదం తెలుపుతున్నారా, లేదా వ్యతిరేకిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. అయితే, సభ ముగిసిన తరువాత వైసిపి తమ తీర్మానానికి మద్దతు పలికిందని పేర్కొంటూ లోకేష్ ఒక ప్రకటన విడుదల చేశారు.దీనికిగానూ, వైసిపికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో వైసిపి ప్రవేశపెట్టిన తీర్మానం అసందర్భంగా ఉందని బొత్సా సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగించాలని, పెట్టుబడులు ఉపంసహరణ వెనక్కి తీసుకోవాలని, సొంత గనులను కేటాయించాలని కోరారు. ఈమేరుకు తీర్మానం కాపిని చైర్మన్‌కు అందచేశారు. కేంద్రం ఇచ్చిన రూ.11 వేల కోట్ల నిధులలో ఇప్పటి వరకు వచ్చిన సొమ్ములో జిఎస్‌టి బకాయిలు, బ్యాంకు రుణాలు ఇతర ఖర్చులకు వినియోగించారని బొత్స తెలిపారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపికి మద్ధతు ఇస్తున్న టిడిపి వత్తిడి తెచ్చి అవసరం అయితే మద్ధతు ఉపసంహరించుకుని ప్రైవేటీకరణ ఆపాలన్నారు. గతంలో వైసిపి హయంలో అప్పటి సిఎం జగన్ కేంద్రంపై వత్తిడి తెచ్చి నిలుపుదల చేశారన్నారు. ఇప్పుడు మళ్ళీ విభాగాల వారీగా ప్రైవేటీకరణ జరుగుతుందన్నారు.

## వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

వైద్యులు గట్టిగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారుజ్వరంతోనే సోమవారం రోజున అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని తెలిపింది. అలాగే అధికారులతో సమీక్షలు నిర్వహించారని వెల్లడించింది. సోమవారం రాత్రి నుంచి జ్వరం తీవ్రత పెరిగిందవైద్యులు పరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నారఈ క్రమంలో వైద్యులు పరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నారని జనసేన పార్టీ వర్గాలు వెల్లడించాయి. వైరల్ ఫీవర్ (%ఎఱతీaశ్రీ టవవఙవతీ%) తో బాధపడుతున్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్‌కు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు తెలిపాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ జ్వరంతో ఇబ్బందిపడుతూనే శాఖాపరమైన విషయాలపై అధికారులతో టెలీ కాన్ఫరెన్సులు నిర్వహించారని జనసేన పార్టీ వెల్లడించింది.

## నిరుద్యోగం, అవినీతికి కారణం 'ఓట్ చోరీ'

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: దేశంలో 'ఓట్‌చోరీ' జరిగినంత కాలం నిరుద్యోగం, అవి నీతి పెరుగుతూనే ఉంటుందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మంగళవారం 'ఎక్స్' ద్వారా పేర్కొన్నారు. దేశంలో యువత ఇ ప్పుడు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగమని రాసుకొచ్చారు. కొలువులు కావాలని నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేస్తున్న వీడియోతోపాటు పాటు ప్రధాని మోదీ యోగా చేస్తున్న వీడియో, నెమళ్లకు ఆహారం అందిస్తున్న వీడియోను షేర్ చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఒక ప్రభుత్వానికి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ఓట్‌చోరీ చేసి, రాజ్యాంగ వ్యవస్థలను నియంత్రిస్తూ అధికారంలో కొనసాగుతున్నదని ఆరోపించారు. అలాం టి చర్యలను దేశ యువత చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దేశంలో నిరుద్యోగం గరిష్ఠ స్థాయి వ యసు 45 ఏళ్లకు చేరుకున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా వెలుగు చూ సిన ప్రతి ప్రశ్నాపత్రం లీకేజీ వెనుక అవినీతి కథనాలు ఉంటున్నాయని, యువత తమ భవిష్యత్తు కోసం కష్టపడుతుంటే ప్రధాని మోదీ మాత్రం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పనిలో, సెలబ్రెటీలతో ఫొటోలు దిగే పనిలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఉద్యోగ అవకాశాలు తగ్గడానికి, ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కుప్పకూలడానికి, యువత భ విష్యత్తు అంధకారంలో పడిపోవడానికి 'ఓట్‌చోరీ' కారణమని దుయ్య బట్టారు. బీజేపీ ప్రభుత్వం యువత ఆశలపై నీళ్లు చల్లుతున్నదని, నిరాశ, నిస్పృహలకు గురిచేస్తున్నదని మండిపడ్డారు. నిరుద్యోగం, ఓట్‌చోరీ సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించాల్సిన అ వసరం ఉందని, అది సాకారం చేయడాన్నే యువత దేశభక్తిగా భావించాలని పిలుపునిచ్చారు.

# కదంతొక్కిన మత్స్యకారులు

**కాలుష్య కారక పరిశ్రమలను మూసివేయాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన**
**మా ఆకలి కేకలు ప్రభుత్వానికి పట్టడం లేదంటూ ఆగ్రహం**
**హామీని డిప్యూటీ సిఎం నిలబెట్టుకోవాలని డిమాండ్**



(కాకినాడ జిల్లా) (మనసులోమాట), సెప్టెంబర్ 23: సముద్ర తీరప్రాంతంలో ఏర్పాటు చేసిన కాలుష్య కారక పరిశ్రమలను మూసివేయాలని కోరుతూ మత్స్యకారులు మంగళవారం పెద్ద ఎత్తున కదంతొక్కారు. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ రింగ్ రోడ్డు సెంటర్లో ధర్నా చేశారు. దివీస్, అరవింద ఫార్మా పరిశ్రమల, రొయ్యలు, హెచరీస్ పరిశ్రమల కలుషిత జలాలను సముద్రంలోకి నేరుగా వదిలేయడంతో మత్స్య సంపద అంతరించిపోతోందని, దీనివల్ల చేపల వేటసాగక తమ జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందని వాపోయారు. తమ ఆకలి కేకలు ప్రభుత్వానికి పట్టడం లేదని, కాలుష్యంపైనా, తమ పరిస్థితిపైనా అధికారులకు పలు దఫాలు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరిస్తానని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ గతంలో ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని గుర్తు చేశారు. హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మత్స్య వేట తప్ప వేరే పనిరాని తమను ఆదుకోవాలని కోరుతూ రోడ్డుపై బైఠాయించారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని, ఇక్కడి నుంచి కదిలేదిలేదని తేల్చి చెప్పారు. ఉప్పాడ సర్పంచ్ ఉమ్మిడి మేరీ, జాన్, గంటా విజరు కుమార్, నక్క మణికంఠ, సురాడ రాజు తదితర మత్స్యకార నాయకులు, భారీగా మత్స్యకారులు పాల్గొన్నారు.

**మత్స్యకార పెద్దలతో కమిటీ..**

మత్స్యకారుల ఆందోళన నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు అధికారులు స్పందించి వారితో చర్చలు జరిపారు. మత్స్యకార పెద్దలతో కమిటీ వేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్‌డిఒ మల్లిబాబు, అధికారులు పోలీస్ అధికారులు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. మత్స్యకారుల జీవనోపాధికి గండికొట్టొద్దని సిపిఎం యు.కొత్తపల్లి మండల నాయకులు గురాల్డి డిమాండ్ చేశారు. మత్స్యకారుల ధర్నాకు వారు మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. పరిశ్రమ పెడతామంటూ 2004లో భూములను ఒఎన్‌జిసి సేకరించిందన్నారు. అయితే, ఇక్కడ కాలుష్య కారక ఫార్మా, రొయ్యల పరిశ్రమలు పెట్టారని తెలిపారు. వీటి కాలుష్య జలాలను శుద్ధి చేయకుండా నేరుగా సముద్రంలోకి వదిలేస్తుండడంతో మత్స్యసంపద నాశనం అవుతోందన్నారు. దీనివల్ల ఉపాధి కరువై మత్స్యకారులు వలసపోతున్నారని తెలిపారు. వీరి జీవనోపాధిని కాపాడాలని, కాలుష్య కారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వైసీపీ హయాంలో 3116 తప్పుడు కేసులు పెట్టారు

**2019-24 లో అక్రమ కేసులపై మండలిలో చర్చ**
**పొలిటికల్, మీడియా, అమరావతి ఉద్యమకారులపై అత్యధికంగా కేసులు**
**తర్వాతి కార్యాచరణపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం**
**మండలిలో హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**



అమరావతి(మనసులో మాట) సెప్టెంబర్ 23:గత ప్రభుత్వం అమలు చేసిన తప్పుడు, అక్రమ కేసులపై శాసన మండలిలో చర్చ జరిగింది. కొణిదెల నాగబాబు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ కాలంలో అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడితే వందలాది మందిపై కేసులు పెట్టారని, తన పైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడంతో కడప కోర్టుకు నేను హాజరయ్యానని అన్నారు. గత ప్రభుత్వ చీకటి జీవోలు తెచ్చే సంస్కృతిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొనసాగించదని స్పష్టం చేశారు. అన్ని కేసులను లా ప్రకారం పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యమించిన టీచర్లపై నమోదైన కేసుల్లో 80 శాతం ఎత్తివేశామని, మిగిలిన కేసుల పరిష్కారానికి కూడా చర్యలు కొనసాగుతున్నాయని ఆమె వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2019 నుండి 2024 మధ్యకాలంలో మొత్తం 3,116 తప్పుడు కేసులు పెట్టిందని హోంమంత్రి వంగలపూడి అనిత శాసనమండలిలో వెల్లడించారు. ఈ కేసుల్లో రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వంపై అభిప్రాయాలు వ్యక్తం చేసిన సాధారణ ప్రజలపై కూడా కేసులు పెట్టారని ఆమె చెప్పారు. కేవలం ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే, సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకే లేదా ఫార్వార్డ్ చేసినందుకే ప్రజలపై కేసులు పెట్టారు అని ఆమె విమర్శించారు. అమరావతి రైతులు రాజధాని కోసం చేసిన ఉద్యమంలో వందలాది కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. ఈ కేసుల్లో కొన్ని విచారణ దశలో ఉండగా, మరికొన్ని ట్రయల్ పెండింగ్ లో ఉన్నాయి. కొన్ని కేసులు కోర్టుల పరిధిలో విచారణలో ఉన్నాయి అని వివరించారు. ఈ వ్యవహారంపై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తారని హోంమంత్రి తెలిపారు. పోలీస్ శాఖ, న్యాయ శాఖలతో సమన్వయంగా సమావేశమై కేసుల పరిష్కారంపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. అంతేకాకుండా ఇటీవల సాక్షి పత్రికలో ఎన్డీయే కూటమి సభ్యుల్లో 94 శాతం మందిపై కేసులున్నాయన్న వార్తలపై స్పందిస్తూ, వారు గుర్తించాల్సింది ఒక్కటే %-% మా నాయకులపై కోడి కత్తి కేసులు, గొడ్డలి వేటు కేసులు, లేదా తల్లి, చెల్లెలు పేరుతో పెట్టిన పర్సనల్ కేసులు లేవు. ఇవన్నీ రాజకీయ కేసులే. గత ప్రభుత్వ తప్పుడు విధానాలను ఎత్తిచూపినందుకు మాత్రమే ఈ కేసులు నమోదయ్యాయి అని హోంమంత్రి స్పష్టం చేశారు

## కృష్ణా జలాల్లో తెలంగాణకు 763 టిఎంసిలు కేటాయించండి

**ట్రిబ్యునల్ విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్**



న్యూఢిల్లీ (మనసులోమాట), సెప్టెంబర్ 23: కృష్ణా నది జలాల్లో తెలంగాణకు 763 టిఎంసిలు కేటాయించాలని ఆ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. క్యాచ్‌మెంట్ ఏరియా, బేసిన్‌లోని జనాభా, కరవు ప్రాంతం విస్తీర్ణం, సాగు భూములు వంటి అంశాల ఆధారంగా లెక్కలు వేసామన్నారు. తద్వారా 75 శాతం డిపెండబుల్ వాటర్‌లో 555 టిఎంసిలు, 65 శాతం డిపెండబుల్ వాటర్‌లో 43 టిఎంసిలు, సగటు ప్రవాహాల నుండి 120 టిఎంసిలు, గోదావరి డైవర్షన్ (మళ్లింపు) నుండి మొత్తం 45 టిఎంసిలు తెలంగాణకు రావాలని కోరుతున్నామన్నారు. ఈ విషయంలో తెలంగాణకు న్యాయమైన వాటా రావాలని కృష్ణా జలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ (కెడబ్ల్యుడి)-2 ముందు బలమైన వాదనలు వినిపిస్తున్నట్లు చెప్పారు. గత బిఆర్‌ఎస్ సర్కార్ హయాంలో నీటి కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆ చారిత్రాత్మక తప్పిదాన్ని సరిచేస్తూ, నిబద్ధతతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. కృష్ణా జలాల్లో ఏపి, తెలంగాణ కేటాయింపుల వివాదంపై సోమవారం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ విచారణ ప్రారంభించింది. మూడు రోజులు (23, 24,25) పాటు సాగే ఈ విచారణలో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తోంది. ఈ విచారణకు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధికారులతో కలిసి ట్రిబ్యునల్ ముందు హాజరయ్యారు. తొలిరోజు విచారణ తరువాత ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ నీటి వాటాలపై ఫిబ్రవరి నుండి రాష్ట్ర ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని చెప్పారు.

**దుల్కర్, పృథ్వీరాజ్**

## ఇళ్లల్లో కస్టమ్స్ సోదాలు



కోచి,(మనసులోమాట), సెప్టెంబర్ 23: అత్యంత విలాసవంతమైన ఆ కార్లు దేశంలోకి ఎలా వచ్చాయి? ఎన్ని వచ్చాయి? ఎవరెవరి వద్ద ఉన్నాయి? అని తేల్చేందుకు 'ఆపరేషన్ నుమ్‌ఖోర్'లో పేరుతో రంగంలోకి దిగిన అధికారులు దూకుడు పెంచారు. భూటాన్ మీదుగా అక్రమంగా వందకు మించి దిగుమతి అయిన అత్యంత విలాసవంతమైన ప్రీమియం వాహనాలను ఇప్పటికే ట్రాక్ చేసిన కస్టమ్స్ అధికారులు.. దొంక కేరళలో కదలడంతో అక్కడ వాలిపోయారు. అక్కడ మంగళవారం మలయాళం చిత్రపరిశ్రమకు చెందిన అగ్రశ్రేణి నటులు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమార్ సహా మరికొందరు నటులు, పారిశ్రామికవేత్తలు, ?మరికొందరు బడాబాబుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. నుమ్‌ఖోర్ అంటే.. భూటాన్‌లోని జాతీయ భాష అయిన జోంకాలో వాహనం అని అర్థం! అందుకే.. ఈ ఆపరేషన్‌కు నుమ్‌ఖోర్ అనే పేరు పెట్టారు. కొచ్చిలోని దుల్కర్, పృథ్వీరాజ్ నివాసాలు సహా కేరళ వ్యాప్తంగా 30 నుంచి 35 చోట్ల సోదాలు జరిగాయి. తిరువనంతపురం, కొజికోడ్, మలప్పురం, కుట్టిప్పురం, త్రిస్సూర్‌ల్లో సోదాలు నిర్వహించారు. ఇతర దేశాల నుంచి భారత్‌కు సెకండ్ హ్యాండ్ వాహనాలను దిగుమతి చేసుకోవడంపై నిషేధం ఉందని కస్టమ్స్ అధికారులు స్పష్టం చేశారు. భూటాన్ నుంచి తీసుకొచ్చిన వాహనాల్లో ఒక్కటి కూడా భారత్‌లో తయారైంది లేదని అన్నారు. కొత్త వాహనాలనే తొలుత భూటాన్‌కు అక్రమంగా తీసుకెళ్లి అక్కడ నుంచి తిరిగి సెకండ్ హ్యాండ్ పేరుతో తీసుకొస్తున్నారని అభిప్రాయపడ్డారు. 10-15 సందర్భాల్లో అక్రమ దిగుమతులు జరిగినట్టు గుర్తించామని తెలిపారు. మోటారు వాహనాలకు సంబంధించిన పరివాహన్ వెబ్‌సైట్, కస్టమ్స్ వెబ్‌సైట్‌లోనూ ఫోర్జరీలు చేసి దిగుమతి చేసుకున్నట్టు కనిపిస్తోందని చెప్పారు. అక్రమంగా దిగుమతి చేసుకున్న వాహనాలను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. యజమానులు తగిన పత్రాలను చూపించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆపరేషన్ నుమ్‌ఖోర్‌లో భాగంగా ఇప్పటివరకు కస్టమ్స్ అధికారులు 36 హై ఎండ్ లగ్జరీ కార్లను సీజ్ చేశారు.

# రైల్వేలో నూతన ఆటోమేటిక్ సిగలింగ్ వ్యవస్థ

న్యూఢిల్లీ : భారత రైల్వే త్వరలో నూతన ఆటోమేటిక్ సిగలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకునిరానుంది. మన రైల్వే ఇప్పటికీ అనేక చోట్ల పాత విధానంలోనే సిగలింగ్ వ్యవస్థను అమలు చేస్తోంది. పాత సిగలింగ్ ప్రకారం ఒక ట్రాక్‌పై రైలు ఒక స్టేషన్ నుంచి బయలుదేరి ఆ తర్వాత స్టేషన్‌ను దాటేవరకు ఆ మార్గంలో మరో రైలును అనుమతించరు. దాంతో రైళ్లరాకపోకలు బాగా ఆలస్యమై ప్రయాణికులు అవస్థలు పడుతుంటారు. దీంతో రైల్వేశాఖ సరికొత్త ఆటోమాటిక్ సిగలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తేబోతోంది. ఈ విషయాన్ని రైల్వే అధికారి నవీన్ కుమార్ వెల్లడించారు. కొత్త సిగలింగ్ వ్యవస్థలో ఒక స్టేషన్ నుంచి మరొక స్టేషన్‌కు క్రమం తప్పకుండా సిగల్స్ చేరుతాయన్నారు. అందువల్ల ఒక రైలు సిగల్‌ను దాటగానే మరో రైలు సిగల్‌ను అందుకొని ట్రాక్‌పైకి వస్తుందని చెప్పారు. గతంలో మొదటి రైలు బ్లాక్ సెక్షన్‌ను దాటే వరకు మరొక రైలును అనుమతించే అవకాశం ఉండేది కాదని నవీన్ కుమార్ అన్నారు. కొత్త సిగలింగ్ వ్యవవస్థతో తక్కువ సమయంలో ప్రయాణికులకు ఎక్కువ రైళ్లను అందుబాటులోకి తీసుకురావచ్చని చెప్పారు. కొత్త సిగలింగ్ వ్యవస్థవల్ల రైలు ప్రమాదాలు కూడా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపారు. ఇటీవల ప్రయోగపూర్వకంగా తూర్పు కోస్ట్ రైల్వే.. తాల్చేర్-పారదీప్ ఫ్రైట్ కారిడార్‌లోని కటక్-పారదీప్ ప్రాంతాల మధ్య ఈ అత్యాధునిక సిగలింగ్ వ్యవస్థను విజయవంతంగా ప్రారంభించింది. ఈ ఆటోమాటిక్ సిగలింగ్ వ్యవస్థవల్ల రైల్వే సేవల కాకుండా ప్రయాణికుల భద్రత, రైలు ప్రమాదాల తగ్గుదల, రైళ్లు ఆలస్యం కాకుండా సరైన సమయానికి గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం వంటి లాభాలు ఉంటాయని నవీన్ కుమార్ తెలిపా

# పాలస్తీనా అనుకూల ప్రదర్శనలతో మార్మోగిన ఇటలీ

**ప్రధాని మెలోనీపై వెల్లువెత్తిన ప్రజాగ్రహం**
**సమ్మెతో స్తంభించిన ప్రజా రవాణా**




రోమ్ (మనసులోమాట), సెప్టెంబర్ 23: ఇటలీలోని పలు నగరాల్లోని వీధులు పాలస్తీనా అనుకూల ప్రదర్శనలతో మార్మోగిపోయాయి. పాలస్తీనా దేశాన్ని గుర్తించేందుకు ప్రధాని జియార్జియా మెలోనీ నిరాకరించడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాది మంది ప్రజలు రోడ్లపై కదం తొక్కుతూ తమను అడ్డుకున్న పోలీసులతో ఘర్షణకు దిగారు. రహదారులు, ఓడరేవులను దిగ్బంధించారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమాన్ని నిరసిస్తూ 'ప్రతి దానినీ అడ్డుకోండి' అంటూ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మె జరిగింది. మిలన్ నగరంలో నల్ల దుస్తులు ధరించిన ప్రదర్శకులు పాలస్తీనా పతాకాలు చేతపట్టుకొని సెంట్రల్ స్టేషన్‌లో ప్రవేశించారు. కిటికీ అద్దాన్ని ధ్వంసం చేశారు. పోలీసులపై కుర్చీలు విసిరారు. దీంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. మిలన్ స్టేషన్ వద్ద జరిగిన ఘర్షణలో 60 మంది పోలీస్ అధికారులు గాయపడ్డారని, పది మందిని అరెస్ట్ చేశారని ప్రభుత్వ మీడియా తెలిపింది. పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ కార్మికులు ఓడరేవుల్లో కార్యకలాపాలను అడ్డుకున్నారు. గాజాపై ప్రధాని మెలోనీ అనుసరిస్తున్న వైఖరిని ఆయన రాజకీయ ప్రత్యర్థులు తీవ్రంగా నిరసించారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న హింస సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాలస్తీనా దేశానికి అనుకూలంగా ఇటలీ ఓటు వేసింది. అయితే ప్రధాని మెలోనీ మాత్రం పాలస్తీనాను గుర్తించడానికి నిరాకరిస్తున్నారు. కాగా వెనిస్ ఓడరేవులో కూడా ప్రదర్శకులను అడ్డుకోవడానికి పోలీసులు నీటి ఫిరంగులను ఉపయోగించారు. జెనోవా, లివోర్నో, ట్రిస్టే నగరాల్లోని ఓడరేవుల్లో కార్మికులు నిరసన ప్రదర్శనలు జరిపారు. గాజాలో హమాస్‌కు వ్యతిరేకంగా జరుపుతున్న యుద్ధంలో ఉపయోగించడానికి తమ ఓడరేవుల ద్వారా ఆయుధాలు, ఇతర సరఫరాలు రవాణా అవుతుండడంపై మండిపడిన కార్మికులు వాటిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. బోలోగ్నాలో ప్రదర్శకులు హైవేని దిగ్బంధించారు. వాహనాలను అడ్డుకొని పోలీసులతో ఘర్షణకు దిగారు. దీంతో పోలీసులు నీటి ఫిరంగులను ప్రయోగించారు. రాజధాని రోమ్‌లో వేలాది మంది పాలస్తీనా అనుకూలవాదులు రైల్వే స్టేషన్ వద్దకు చేరుకొని ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన రింగ్ రోడ్డును దిగ్బంధించారు. 'పాలస్తీనాకు విముక్తి కల్పించాలి', 'ప్రతి దానినీ అడ్డుకోండి' అంటూ నినాదాలు చేశారు. దక్షిణాన ఉన్న నాపుల్స్ నగరంలో ప్రదర్శకులు, పోలీసుల మధ్య ఘర్షణలు జరిగాయి. ప్రధాన రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశించేందుకు నిరసనకారులు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. అయినప్పటికీ కొందరు వారి కన్నుగప్పి రైల్వే పట్టాల పైకి చేరుకున్నారు. దీంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జెనోవా నగరంలో వేలాది మంది ప్రజలు పాలస్తీనా పతాకాలతో ప్రదర్శన జరిపారు. నిరసన ప్రదర్శనల కారణంగా దేశంలో ప్రజా రవాణా స్తంభించిపోయింది. మిలన్‌లోని కీలక మెట్రో లైనును మూసివేశారు. తురిన్, బోలోగ్నా నగరాలలో యూనివర్సిటీ విద్యార్థులు తరగతి గదులలోకి అధ్యాపకులు రాకుండా అడ్డుకున్నారు. ఒకవైపు ఐరాస సర్వసభ్య సమావేశంలో పలు దేశాలు పాలస్తీనాను గుర్తిస్తుండగా మరోవైపు అనుకూల ప్రదర్శనలతో ఇటలీ మార్మోగిపోయింది. ప్రదర్శనకారులు విధ్వంసానికి పాల్పడ్డారంటూ ప్రధాని మెలోని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. ఇలాంటి చర్యలతో గాజా ప్రజల జీవితాలలో ఒక్క మార్పు కూడా రాదని

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రైవేటీకరణకు పీపీపీకి మధ్య తేడా తెలియని స్థితిలో వైకాపా వారు ఉన్నారు

- ఈ పీపీపీ పద్ధతి అనేది కొత్తగా మన రాష్ట్రంలోనే లేదు
- రాజమండ్రి మెడికల్ కళాశాలకు వారు ఖర్చు చేసింది రూ. 10 కోట్లు మాత్రమే
- మనం ఈ 15 నెలల్లో రూ. 32 కోట్లు ఖర్చు చేశాం
- ప్రభుత్వాసుపత్రికి సూపర్ స్పెషాలిటీ సర్వీసులు కావాలి
- మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ చెడు మాత్రం చేయొద్దు
- వైకాపా వారికి సూచన



రాజమహేంద్రవరం , (మనసులోమాట), సెప్టెంబర్ 23: గత కొన్ని రోజులుగా వైఎస్సార్‌సీపీ నాయకులు మెడికల్ కళాశాలల ప్రస్తావన తీసుకువచ్చి ప్రైవేటీకరణ అంటూ రాద్ధాంతం చేస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే అన్నారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. ప్రైవేటీకరణకు... పీపీపీకి మధ్య తేడా తెలియని స్థితిలో వైకాపా వారు ఉన్నారని, అటువంటి వ్యక్తులు ప్రతిపక్ష హోదా అడగడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు ఈ పీపీపీ విధానం ఏదో మన ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రయోగాత్మకంగా చేస్తున్నట్లు వారు మాట్లాడుతున్నారు కానీ... ఇప్పటికే కస్తూరిభా మెడికల్ కళాశాల (బెంగుళూర్) ఇది పీపీపీ మోడ్‌లో నడుస్తోందన్నారు. దానితో పాటు శాంతి నికేతన్ మెడికల్ కళాశాల (పశ్చిమ బెంగాల్) పీపీపీ మోడ్‌లో నడుస్తోందని, త్రిపుర మెడికల్ కళాశాల త్రిపుర, అలాగే కర్ణాటకలో 11 మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో నిర్మించి అతి త్వరలోనే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. గతంలో వైకాపా వారు చేసిన తప్పులు... తీసుకున్న అప్పులు తీసుకువచ్చి తిరిగి చెల్లించకపోవడం వల్ల మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలోకి తీసుకురావాల్సి వచ్చిందన్నారు. రాజమహేంద్రవరంలోని మెడికల్ కళాశాల విషయానికి వస్తే వైకాపా అధికారంలో ఉన్న సమయంలో దాని కోసం వారు రెండేళ్లల్లో ఖర్చు చేసింది కేవలం రూ. 10 కోట్లు అయితే కూటమి ప్రభుత్వం ఈ 15 నెలల్లోనే ఖర్చు చేసింది రూ. 32 కోట్లని వివరించారు. ప్రస్తుతం 3వ ఏడాది విద్యార్ధులు వచ్చారని... వారు వచ్చే సమయానికి అక్కడ జి ప్లస్ 5 కింద బాయ్స్ అండ్ గాల్స్ ఏద్కైతే వసతి గృహాలు ఉన్నాయో బ్లాక్స్ నిర్మాణం చేయని స్థితిలో ఉన్నాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు రూ. 20 కోట్లతో నిర్మాణాలు చేసుకుని విద్యార్ధులకు వసతి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. వైకాపా వారు కళాశాలకు శాశ్వత నిర్మాణాలు చేపట్టలేకపోయారు కానీ.... ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న మెడికల్ కళాశాలకు, తాత్కాలిక మెడికల్ కళాశాలకు కూత వేటు దూరంలో ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఆర్ అండ్ బి స్థలంలో వైకాపా వారు రాజ్ మహాల్‌ను తలపించేలా పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకోవడం, దాని వెనుక నుంచి హెలీప్యాడ్‌కు దారి నిర్మించుకోవడం కూడా జరిగిందని ఎద్దేవా చేశారు. అలాగే వైకాపా వారి నిర్లక్ష్యం కారణంగా మరుగునపడిపోయిన అల్లు రామలింగయ్య హోమియో కళాశాలకు చెందిన 23 పీజి సీట్లను మంత్రి సత్య యాదవ్‌తో మాట్లాడి కళాశాల యాజమన్యంతో ఢిల్లీలోని సంబంధిత శాఖామాత్యుల వారికి ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి వారి సహకారంతో వినతి పత్రం ద్వారా తెలియచేసి ఆ సీట్లను సాధించుకోగలిగామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాము ఇలా చేయడం వల్ల గుడివాడ, కడప హోమియో కళాశాలల్లో కూడా పీజీ సీట్ల పునరుద్ధరణ జరిగింద్నారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి రోజుకు 500 నుంచి 600 ఓపీ ఉండగా మనం అధికారంలోకి వచ్చిన తరువాత రోజుకు సుమారు 1800లకు పెరిగిందన్నారు. అయితే ఆసుపత్రికి సూపర్ స్పెషాలిటీ సర్వీసులు అవసరం ఉన్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. ఐఎంఎ వారి సహకారంతో ప్రస్తుతం ఆ సర్వీసులు అందిస్తున్నామని, అయితే సంబంధిత శాఖామాత్యులు ఈ విషయంపై దృష్టి పెట్టి సూపర్ స్పెషాలిటీ వైద్యులను నియమించాలని కోరారు. కాగా ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి వైకాపా వారు ఓర్వలేరు జీర్ణించుకోలేరు.అభినందించలేరని, అయితే రాష్ట్రానికి నష్టం కలిగించే పనులు మాత్రం చేయోద్దని సూచించా

# డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహంతో రాజకీయం

**కాసులకు కక్కుర్తిపడి విగ్రహాన్ని ప్రక్కకు మారుస్తారా!**
**రామకృష్ణాపురం గ్రామ పెద్దలరా ఇది మీకు న్యాయమా! అంబేడ్కర్ మిమ్మల్ని క్షమిస్తారా!**

విశాఖ ,(మనసులోమాట), సెప్టెంబర్ 23: జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దద్దిమి కోటేశ్వరరావు విశాఖ తూర్పు ఆరిలోవ 13వ వార్డు శివారు రామకృష్ణాపురం గ్రామంలో బిఆర్ఎస్ రోడ్డుకు అనుకొని ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఉన్నచోట నుండి ప్రక్కకు మార్చడంలో లాలూచీ ఏమిటో అర్ధం కావడం లేదని విశాఖపట్నం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దద్దిమి కోటేశ్వరరావు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే రామకృష్ణాపురం గ్రామంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చాలా ఏళ్లుగా ఉండేదని అంబేద్కర్ వర్ధంతి, జయంతి కార్యక్రమాలు ఇచ్చటనే తీర్మాణాలు చేసుకోవటమని ప్రశ్నించారు. వినతిపత్రాలు సమర్పిస్తామన్నారు. ఈ ఊరికి చేపడుతున్నామని, స్థానిక గ్రామ సంఘం అంబేద్కర్ విగ్రహం కొంచెం క్రిందకు సంబంధించిన ప్రభుత్వ భూముల్ని అక్రమార్కుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రామ అభ్యుదయ ఉన్నట్లయితే అదే స్థలంలో అంబేద్కర్ విగ్రహానికి చేతిలో పెట్టి సొమ్ము చేసుకుంటున్నారని, ఒక సేవా సంఘం వారు కూడా ఇక్కడే మెరుగులు దిద్ది డెవలప్ చేయాలని గాని కాసుల వ్యక్తి ఆనందం కోసం అంబేద్కర్ ఆశయాలని కార్యక్రమాలు చేపట్టేవారని పేర్కొన్నారు. ఈ కోసం కక్కుర్తిపడి అంబేద్కర్ విగ్రహంతో చంపేశే హక్కు వీరికి ఎవరిచ్చారన్నారు. నేపధ్యంలో అంబేద్కర్ విగ్రహంకు రాజకీయం చేయడం ఏమిటమని వాపోయారు. స్థానికులకు కల్లబొల్లి కబుర్లు చెబుతూ అనుకోని స్థానిక 12వ వార్డు బిజెపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రామ అభ్యుదయ రాజ్యమేలుతున్నారు. వేరొక సామాజిక వర్గానికి నాయకుడు స్థలం వుందని, ఈయన సేవా సంఘం పేరు పెట్టుకొని అంబేద్కర్ ను మేలు కోసం అంబేద్కర్ విగ్రహం మీద స్థలానికి అంబేద్కర్ విగ్రహం అడ్డుగా అవమానపరచడం, లక్షలాది రూపాయలు రాజకీయాలు చేస్తే సహించేది లేదని విశాఖ జిల్లా వుందని, ప్రక్కకు జరపమని స్థానిక గ్రామ దోచుకోవడంపై తీవ్రంగా ప్రతిఘటిస్తామన్నారు. మాల మహానాడు అధ్యక్షుడు దద్దిమి పెద్దలతో లక్షల్లో ఒప్పందం కుదుర్చుకోని దీనిపై జిల్లా కలెక్టర్, జివియంసి కమిషనర్ కు కోటేశ్వరరావు హెచ్చరించారు.



## దుర్గమ్మను దర్శించుకున్న
# గవర కార్పోరేషన్ డైరెక్టర్.



పెందుర్తి(మనసులోమాట)సెప్టెంబరు 23: దుర్గాదేవి శరన్నవరాత్రి సందర్భంగా పెందుర్తిలో పలు అమ్మవారి మండపాలను ఆంద్రప్రదేశ్ గవర కార్పోరేషన్ డైరెక్టర్, పెందుర్తి గౌరీ సేవా సంఘం అద్యక్షులు వేగి పరమేశ్వర్రావు సందర్శించారు. ఉత్తరాంధ్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గల దుర్గాదేవి గుడిలో స్వర్ణకవచాలకృత అవతారంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేసారు.అనంతరం ప్రశాంత్ నగర్ దుర్గాదేవి గుడిలో రజిత అలంకరణ, ఆ తర్వాత రాతిచెరువు భూలోక అమ్మవారి గుడి ఆవరణలో దుర్గాదేవిని, పెందుర్తి వేగి వారి వీధిలో గల దుర్గాదేవిని బాల త్రిపుర సుందరి అవతారంతో, మోటార్ యూనియన్ వారి ఆధ్వర్యంలో దుర్గాదేవిని మరియు పెందుర్తి పాత ఊరులో దుర్గాదేవి మాత అలంకారంలో అమ్మవారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్న పరమేశ్వర్రావు ప్రత్యేక పూజలు చేసారు. అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంతంలోని ప్రజలందరూ సుఖ:సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్ధన చేసినట్లు ఆయన తెలిపారు.

## ఎస్కార్ట్ విధుల్లో
# అప్రమత్తత తప్పనిసరి
## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





అనకాపల్లి (మనసులోమాట )సెప్టెంబర్23: ఎస్కార్ట్ విధులకు బయలుదేరే ముందు నిందితులపై నమో దైన కేసులు, వారి నేర చరిత్ర, నేరాల తీవ్రత గురించి సిబ్బందికి అధికారులు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. కోర్టు కానిస్టేబుల్స్, ఎస్కార్ట్ పోలీసులు, జైలు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ముద్దాయిని చట్టప్రకారం సంకెళ్లతో భద్రంగా బంధించడం తప్పనిసరి. రిమాండ్ ఖైదీలు, కరడుగట్టిన నేరస్థులు, పునరావృత నేరస్తుల విషయంలో అదనపు భద్రతా చర్యలు తీసుకోవాలి. ఎస్కార్ట్ వాహనం మధ్యలో ఆగిన సందర్భంలోనూ, ముద్దాయిపై నిరంతరం నిఘా ఉంచాలి. ముద్దాయి అవసరాల నిమిత్తం వాహనం ఆపినపుడు కనీసం ఇద్దరు సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా ఉండాలి. అలాగే, ఎస్కార్ట్ బాధ్యతల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శ్తుహిన్ సిన్హా ఐపీఎస్ స్పష్టం చేస్తూ... "ముద్దాయిల ఎస్కార్ట్ విధులు అత్యంత అప్రమత్తతతో, చట్టబద్ధతతో, వృత్తి నిబద్ధతతో నిర్వహించాలి. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబడదు" అని తెలిపారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో
# శరన్న నవరాత్రి మహోత్సవాలు



విశాఖ , మనసులోమాట), సెప్టెంబర్ 23: విశాఖ నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శరన్న నవరాత్రి మహోత్సవాల భాగంగా మంగళవారం నాడు రెండో రోజున ఉదయం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆదిలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. అమ్మవారికి లక్ష్మ కుంకుమార్చన ఆలయ అర్చకులు నిర్వహించారు శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి ఆదిలక్ష్మి అలంకరణలో భక్తులు దర్శనమిచ్చారు. నేటి అలంకారం కు విశాఖపట్నం వాస్తవ్యులు ఆర్. గణేష్ శ్వరరావు 35000 చెల్లించి పూజలో పాల్గొన్నారు. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి అలంకరణకు అలంకరించిన పట్టు చీరలు లక్కీ షాపింగ్ మాల్ మరియు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ విశాఖపట్నం అమ్మవారికి సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వాధికారి శోభారాణి వేద పండితులు పాల్గొన్నారు. బుధవారం నాడు ఉదయం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు శ్రీ ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారికి లక్ష చామంతులు పూజ జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు 22వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు శరన్న నవరాత్రులు సందర్భంగా ఉదయం 6:30 నుండి ఉదయం 9 గంటల వరకు శ్రీ అమ్మవారి దర్శనాలు నిలుపు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు పై తేదీల్లో మధ్యాహ్నం జరుగు పంచామృత అభిషేకం ప్రతిమంగళవారం జరుగు అష్టదళ పద్మారాధన శుక్రవారం నాడు జరుగు క్షీరాభిషేకం మరియు శనివారం లక్ష తులసి పూజలు ఉంటాయని ఈ సందర్భంగా కార్యనిర్వాధికారి తెలిపారు.

## తారు రోడ్డు పనులు
# పరిశీలించిన కూటమి నాయకులు.



పెందుర్తి(మనసులోమాట) సెప్టెంబరు 23: జీవిఎంసీ 95వ వార్డు పరిధి, పురుషోత్తపురంలోని కంఫర్ట్ హౌస్ అవుట్ గేట్ నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీ వరకు 40.90 లక్షలతో చేపట్టిన తారు రోడ్డు నిర్మాణ పనులను కూటమి నాయకులు మంగళవారం పరిశీలించారు. పెందుర్తి జనసేన సీనియర్ నాయకులు పెందుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉరిటి లక్కి గోవింద్, పెందుర్తి తెలుగు యువత అధ్యక్షులు కోటిబని శ్రీను యాదవ్, చీర రాజు, కోరడా శ్రీను, దాకారపు ఈశ్వరరావు, జోగ ఏర్నిరాజు, బాదంపూడి కృష్ణ, ఉరిటి శ్రీను, నమ్మి ఆశోక్ తదితర ఉమ్మడి కూటమి నాయకులు ఆ పనుల్ని పరిశీలించి, కాంట్రాక్టర్లతో మాట్లాడి నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని అదికారులు, కాంట్రాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా లక్కీ గోవింద్ మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం కోసం అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబుకు క్రుతజ్ఞతలు తెలియచేసారు. ప్రజల కష్టసు:ఖాలు తెలుసుకొని ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు

# విద్యుత్ ఉద్యోగుల సమస్యల పై జిల్లా కలెక్టర్ కి వినతి వినతిపత్రం అందజేశారు.

రాజమహేంద్రవరం , ్ఎనసులో మాట), సెప్టెంబర్ 23: విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ ఏక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. విద్యుత్ ఉద్యోగులకు కనీసం మెడికల్ సదుపాయాలు లేవని, కాంట్రాక్ట్ వర్కర్స్ సాలేలో విషయంలో జీతభత్యాలు పెంచాలని, కాంట్రాక్ట్ వర్కర్లను పర్మినెంట్ చేసే ప్రతిపాదన ఉన్నప్పటికీ ఎప్పటి వరకు అమలు చేయలేదని ఆయన అన్నారు. కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టిన అనంతరం కలెక్టర్ కీర్తి చేకోరికి వినతిపత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం తమ ప్రతిపాదనలను నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రం లో విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ ఏక్షన్ కమిటీ రాష్ట్ర మరియు డిస్కం ఐక్య కార్యాచరణ కమిటీ



ఆదేశానుసారం దశలవారి ఆందోళనలో భాగంగా రాజమహేంద్రవరం ఈ.పి.డి.సి.ఎల్. సర్కిల్ ఆఫీస్ దగ్గర నుండి కోటిపల్లి బస్సు స్టాండ్, ఆల్కోట్ గార్డెన్స్, బాలాజిపేట మీదుగా బొమ్మూరు కలెక్టర్ ఆఫీస్ వరకు "శాంతియుత ర్యాలి" నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సర్కిల్లో వున్న అన్ని డివిజన్ల యూనియన్లు, అసోసియేషన్ల నుండి పెద్ద యెత్తున సభ్యులు శాంతియుత ర్యాలిలో పాల్గొన్నారు.విద్యుత్ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ గారిని కలిసి తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని విద్యుత్ ఉద్యోగుల సమస్యలు సానుకూలంగా పరిష్కరించవలసిందిగా మెమొరాండం (విజ్ఞాపన పత్రం) అందజేసారుఈ "శాంతియుత బైక్ ర్యాలి" కార్యక్రమం జిల్లా జేఏసీ చైర్మన్ శ్రీ వి.వి.ఎస్. నాగేశ్వరరావు, కా-చైర్మన్ పి రామారెడ్డి, డివిజన్ చైర్మన్ ఎం.శ్రీనివాసు మరియు డివిజన్ కన్వీనర్ కె. శ్రీనివాసు, భారీ సంఖ్యలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వీధి విక్రయదారులకు మేలు చేసేందుకే ఆపరేషన్ లంగ్స్

**అర్హులైన వీధి విక్రయదారుల గుర్తింపుకు జీవీఎంసీ చర్యలు.-అపోహలు, వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దు.**

**యూ.సీ.డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం. సత్యవేణి .**



విశాఖపట్నం (మనసులోమాట), సెప్టెంబర్ 23: ఆపరేషన్ లంగ్స్ పేరుతో జీవీఎంసీ చేపడుతున్న కార్యక్రమం అమలు వారి మేలుకోసమేనని యూసీడి పీడీ సత్యవేణి తెలిపారు. ఫుట్ పాత్, రహదారులు, ముఖ్య కూడళ్లలోని తాత్కాలిక ఆక్రమణలను తొలగించి ప్రజల రక్షణ, సౌకర్యాలను కల్పించడం ఒక వైపు జరుగుతుండగా, మరోవైపు వీధి విక్రయదారుల సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపడుతోందన్నారు. అర్హులైన వీధి విక్రయదారులను గుర్తించి వారికి వ్యాపార అవకాశాలు, జీవనోపాధి ప్రయోజనాలు కల్పించే చర్యలు తీసుకుంటోందని ఆమె స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంపై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దని వీధి విక్రయదారులు, ప్రజలకు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.ఈ దిశగా కమిషనర్ ఆదేశాల మేరకు జోనల్ కమిషనర్లు ఇప్పటికే జోనల్ కార్యాలయాలలో వీధి విక్రయదారుల కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారన్నారు. ఆపరేషన్ లంగ్స్ ముఖ్య ఉద్దేశ్యం నగర పరిశుభ్రత, రక్షణతో పాటు ప్రజలు, పాదచారులు, వాహనదారులకు సౌకర్యాలు కల్పించడం, అలాగే వీధి విక్రయదారుల వ్యాపార ప్రయోజనాలను కాపాడుతూ వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీధి విక్రయదారుల చట్టం మరియు వీధి విక్రయ విధాన మార్గదర్శకాల్లో అర్హులుగా గుర్తింపు పొందిన వారికి ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పిస్తామని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. ఇప్పటికే నగరంలో 21 విక్రయ జోన్లను టౌన్ ప్లానింగ్ శాఖ గుర్తించి ప్రభుత్వానికి నివేదించిందని, అదనంగా మరిన్ని విక్రయ జోన్లను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఆపరేషన్ లంగ్స్‌లో భాగంగా ఆక్రమణల తొలగింపు విషయమై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దని ప్రజలు, వీధి విక్రయదారులకు ప్రాజెక్ట్ డైరెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# కలవరపెడుతున్న కలరా!

## గుంటూరులో మరో నలుగురికి నిర్ధారణ



గుంటూరు ఎనసులో మాట), సెప్టెంబర్ 23: కలరా కేసులు కలవరం పెట్టిస్తున్నాయి. ఇప్పటికే గుంటూరు జిల్లా తెనాలికి చెందిన మహిళ ఈ వ్యాధి బారినపడగా, తాజాగా మరో నాలుగు కేసులు వెలుగులోకి వచ్చాయి. దీంతో, కలరా కేసులు ఐదుకు చేరాయి. అతిసార కేసులూ పెరుగుతున్నాయి. దీంతో, తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. కలరా అనుమానిత లక్షణాలతో గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్‌లో ఏడుగురు చేశారు. వారిలో తవ్వా నాగలక్ష్మి (పొన్నూరు మండలం ఇటికంపాడు), దగ్గు శారద (తాడేపల్లి మండలం పెనుమాక), డాక్టర్ బి.గీతాంజలి (మంగళగిరి), అబ్దుల్ వహాబ్ (తాడేపల్లి)లకు కలరా నిర్ధారణ అయ్యింది. ఎ.లోకేష్ (మంగళగిరి మండలం నవలూరు), షేక్ ఆసిన్ (విజయవాడ), షేక్ సైదా (పాత గుంటూరు) వైద్యనివేదికలు రావాల్సి ఉంది. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో మంగళవారం నాటికి 92 మంది అతిసార రోగులు చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఈ సంఖ్య 84గా ఉంది. అతిసార ప్రభావిత ప్రాంతాలైన గుంటూరులోని ప్రగతి నగర్, వర్కర్స్ కాలనీ, రామిరెడ్డితోట, సీతానగర్, నెహ్రూ నగర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, నగర కమిషనర్ పి.శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలను తనిఖీ చేశారు. జిజిహెచ్‌లో చికిత్స పొంది డిశ్చార్జి అయిన సుద్దపల్లి డొంక వర్కర్స్ కాలనీకి చెందిన వెంకాయమ్మను, కాకాని రోడ్డులోని సీతానగర్‌కు చెందిన షేక్ కరీమున్నీసాను ఇంటికి వెళ్లి వారు పరామర్శించారు. కలరా, డయేరియా వ్యాప్తి చెందిన ప్రాంతాల్లో అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలపై దృష్టి సారించండి



**జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు**
**ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**



పాడేరు(మనసులో మాట) సెప్టెంబర్ 23: ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలపై దృష్టి సారించాలి, జిల్లా సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అధికార యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు మందిరంలో జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, గ్రామీణ నీటిపారుదల శాఖ, బ్యాంకింగ్, లేబర్, డ్వామా, జి.ఎస్.డబ్ల్యు, పంచాయతీరాజ్ శాఖలపై జిల్లా అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. పి జి ఆర్ ఎస్ లో పెండింగ్ లో ఉన్న పిర్యాదులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి హెచ్ఆర్డి మంత్రివర్యులు లోకేష్ సూచనలు పిజిఆర్ఎస్ అర్జీ దారుల మనోవేదనలు సమీక్షించారు. ముందుగా జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్షించారు. మొండి బకాయిలు క్లిర్ అయితే కొత్త ఋణలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వారానికి ఒక టార్గెట్ పెట్టుకొని ఋణల వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి అధికారులు సంబంధిత సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేయనుకోవాలన్నారు. డిజిటల్ ద్వారా బ్యాంక్ లింకేజి చేయాలన్నారు. తదుపరి డ్వామా సమీక్షలో ప్రాజెక్ట్ అధికారి డా విద్యాసాగర్ నేటికీ చేపట్టిన పనులు వివరించారు. పనికి ఆహార పథకం పనులు ఎలా మంజూరు చేయాలో ప్రణాళికలు చేసుకోవాలన్నారు. చేసిన పనులు పూర్తి నాణ్యత ఉండేలా చూడాలన్నారు. మండల స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి మొక్కలు పంపిణి, చేపట్టిన పనులు వివరించారు. 30వేల ఎకరాల్లో పూర్తి స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగాలన్నారు. ముఖ్యమంత్రి కలెక్టర్ కాన్ఫిరెన్స్ లో నిర్దేశించిన అంశాలపై సమీక్షించారు. గ్రౌండ్ వాటర్ అభివృద్ధికి డ్వామా డ్రింకింగ్ వాటర్, ఇరిగేషన్ శాఖలు కలసి ఒక బృందంగా ఏర్పాటు అయి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం ఆర్.డబల్యూ. జెజెఎం పనులపై సమీక్షించారు. నేటికీ పూర్తి అయిన హారఘర్ జల్ పనులు వివరించారు. మండలాల వారీగా చేపట్టిన పనులపై మండల డిఈ, జెఇలతో మాట్లాడి ఆరాతీశారు. నేటికీ ప్రారంభం కానీ పనులు ప్రారంభం అయ్యోలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ శాఖలపై ఈకెవైసి, కౌశల్ పై సమీక్షిచ్చారు. ఎమ్.పి.డి.ఓలు వీక్లీ సమీక్షలో ఈకెవైసి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఆటో డైవర్ సేవలకు సంబంధించి లబ్దిదారుల పెండింగ్ లో ఉన్న దరఖాస్తూలు వెరిఫికేషన్ ఈరోజు రాత్రిలో పూర్తి కావాలన్నారు. అలాగే బ్యాంకింగ్, లేబర్ సమీక్షా జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, పాడేరు సమగ్ర గిరిజన వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, రంపచోడవరం సమగ్ర గిరిజన వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, చింతూరు సమగ్ర గిరిజన వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరద్వాజ్, డ్వామా ప్రాజెక్ట్ అధికారి డా. విద్యాసాగర్ (వర్చువల్), పాడేరు కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రత్యేక ఉప కలెక్టర్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఎం.వి.ఎస్ లోకేశ్వర రావు, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీ, సిపిఓ ప్రసాద్, డిఎల్పిఓ పి ఎస్ కుమార్, ఎల్డిఎమ్ పి. మత్తు నాయుడు, డిపిఓ కె.పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో భారీ వర్షం

**పొంగిన వాగులు**

**- రోడ్లపై నిలిచిన నీళ్లు - జలమయమైన లోతట్టు ప్రాంతాలు**



మహబూబాబాద్/హనుమకొండ, (మనసులోమాట), సెప్టెంబర్ 23: ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షం కురసింది. సోమవారం రాత్రి రెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమై రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ఆత్మకూరు మండలంలో అత్యధికంగా 10.4 సెంటీమీటర్ల వర్షం కురవగా కాజీపేటలో 7.6, ధర్మ సాగర్ లో 6.2 ఎలుకతుర్తిలో 6.0, హనుమకొండలో 5.6లో 5.1 సెంటీమీటర్ల వర్షపా తం నమోదయ్యింది.

హనుమకొండలోప్రధాన రహదారులు మొదలుకొని అంతర్గత వీధుల్లో వరద ప్రవహించడంతో వాగులను తలపించాయి. హనుమకొండ చౌరస్తాలో వర్షం భారీగా కురవడంతో జనం ఇబ్బందులు పడ్డారు. అలాగే ఆర్టీసీ బస్టాండు పూర్తిగా వరదతో నిండి చెరువుగా మారింది. అలాగే ఇందిరమ్మ కాలనీలోకి భారీగా వరద నీరు చేరింది. వరదతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మహబూబాబాద్ జిల్లాలో..

మహబూబాబాద్ జిల్లాలోని గార్ల, కేసముద్రం మండలాల్లో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. డోర్నకల్‌లో 7.3 సెం.మీ.లు, సెంగార్లలో 6.5 సెం.మీ.లు, కేసముద్రంలో 6.2 సెంటీమీటర్ల వర్షం కురిసిం ది. మహబూబాబాద్, గూడూర్, మరిపెడ, బయ్యారం, నరసింహుల పేట, చిన్న గూడూరు మండలాల్లో మూడు సెంటీమీటర్లకు పైగా వర్షం కురిసింది. ఫలితంగా వాగులు పొంగి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగిందికేసముద్రం వద్ద వట్టి వాగు బ్రిడ్జి పైనుండి పొంగి ప్రవహించడంతో గూడూర్, కాట్రపల్లి వైపు రాకపోకలు స్తంభించాయి. భారీ వర్షానికి చెరువులు మత్తళ్లు పోస్తున్నాయి. వాగులన్నీ ఉద్ధృతంగా ప్రవహించాయి. వివిధ మార్గా ల్లో మంగళవారం ఉదయం రాకపోకలు నిలిచిపోయాయి. కొన్ని ఆర్టీసీకేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామస్తులు అర్వణ పల్లి మీదుగా మండల కేంద్రానికి రావడానికి మద్దెల వాగు పొంగి ప్రవహించడంతో మరో మార్గం వెంకటగిరి ద్వారా రాకపోకలు సాగించారు. జనగామ జిల్లాలో సైతం భారీ వర్షం కురిసింది. అత్యధికంగా నర్మెట్టలో 10.1 సెంటీమీటర్ల వర్షం కురవగా స్టేషన్ ఘనాపూర్ లో 5.9, తరిగొప్పుల, జఫర్గడ్, జనగామలో సైతం మూడు సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యిందిరైస్‌మిల్లు గోడ కూలి తండ్రి, కూతురు దుర్మరణంఇంట్లో తండ్రీకూతురు మృతిచెందిన ఘటన కామారెడ్డి జిల్లా కోటగిరి మండల కేంద్రంలో జరిగింది. కోటగిరిలోని ఎస్సీ కాలనీలో రేకు ల షెడ్డులో మహేష్ కుమార్, అతని భార్య, కూతురితో జీవిస్తున్నాడు. ఆయన ఇంటి పక్కన శిథిలావస్థకు చేరిన రైస్‌మిల్లు ఉంవారు ఇంట్లో నిద్రిస్తుండగా.. మంగళవారం తెల్లవారుజామున రైస్‌మిల్లు గోడ కూలి మహేష్ కుమార్ ఇంటిపై పడింది.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక YUPKAR KTV
EDITORIAL

## అవినీతి నేతలకు చెంపపెట్టు!

నేపాల్ యువత ప్రభుత్వంపై, రాజకీయ నాయకులపై, వారి అవినీ తి, బంధుప్రీతి, వారసత్వ, అధికార దాహానికి వ్యతిరేకంగా చేసిన తిరుగుబాటు ఆందోళనలు భారత్ సహా ఉపఖండాన్ని నివ్వెర పరిచిందని చెప్పొచ్చు. నేపాల్ యువత తిరుగుబాటును ఆందోళనగా మాత్రమే చూడకూడదు.. అది దేశం పట్ల వారికి ఉన్న బాధ్యతగా, ఆవేదనగా చూడాలి. నేపాల్‌తో పాటు ఉపఖండంలోని అన్ని దేశాల్లో రాజకీయ నాయకులు, ప్రభుత్వాధినేతలు, అధికారులు పీకల్లోతు అవినీతి ఊబిలో కూరుకుపోయారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.శ్రీలంకకు సుదీర్ఘకా లం ప్రధానమంత్రిగా పనిచేసి ఆపై దేశాధ్యక్ష పదవి చేపట్టిన రణిల్ విక్రమసింగే ఇటీవల అవినీతి ఆరోపణలతో అరెస్టు కావటం, పాకిస్తాన్ ప్రధానమంత్రిగా పనిచేసిన క్రికెటర్ ఇమ్రాన్ ఖాన్ అవినీతి ఆరో పణలతో జైలుకి వెళ్లటం, పాక్ సైన్యాధ్యక్షుడిగా, తర్వాత దేశాధ్యక్షుడిగా పనిచేసిన జనరల్ ముషారఫ్‌పై అవినీతి ఆరోపణలతో ఆ దేశా న్యాయస్థానాలు ఉరిశిక్ష వి ధించాలనే తీర్పునివ్వటంలాంటివి ఆయా దేశాల్లో అవినీతి స్థాయిని చూపిస్తుంది.ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ అవినీతి దేశా ల జాబితా2024 ప్రకారం మొత్తం 180 దేశాల్లో భారత్ 96వ స్థానంలో ఉండగా.. పాకిస్తాన్ 135, శ్రీలంక 121, బంగ్లాదేశ్ 149, నేపాల్ 107, చైనా 76వ స్థానంలో ఉన్నాయి. అవినీతి రహిత దేశంగా డెన్మా ర్క్ ఉంటే.. అత్యంత అవినీతి దేశంగా దక్షిణ సూడాన్ ఆఖరి స్థానంలో నిలిచింది.నేపాల్‌లో తిరుగుబాటు నేపాల్ యువత, విద్యార్థులు ఈ స్థా యిలో తిరుగుబాటు చేస్తారని బహుశా ఆ దేశ పాలకులు కూడా ఊహించి ఉండరు. సీపీఐ- (యుఎంఎల్) కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వంలో అవినీతి తారస్థాయికి చేరడం, దేశంలో నిరుద్యోగం 15 శాతానికి పెరగడం ఉద్యమానికి దారి తీసింది. దీనికి తోడు రాజకీయ వారసు లు, సంపన్నుల విలాసవంతమైన జీవనం తో విసిగిపోయిన యువతలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది.నేపాల్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన రాజకీయ నాయకు ల అవినీతి వ్యతిరేక ఉద్యమానికి సోషల్ మీడియా అండగా నిలబడింది. దేశంలో సోషల్ మీడియాకు ఆదరణ పెరిగిపోవడంతో నేపాల్ ప్రభుత్వం 26 సోషల్ మీడి యా ప్లాట్‌ఫామ్‌లపై నిషేధం విధించింది. దీంతో సెప్టెంబర్ 8న 'జనరేషన్ జెడ్' ఆందోళనలతో నేపాల్ అట్టుడికిపోయింది. ఆందోళనకారులు.. పార్లమెంట్ భవనం, ప్రధానమంత్రి కార్యాలయాలను తగలబెట్టటమే కాకుండా నేపాల్ ఆర్థిక మంత్రి విష్ణు ప్రసాద్ పౌడ్యాల్‌ని రోడ్లపై ఉరికించి మరీ కొట్టారు.మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా, అతని భార్య విదేశాంగ మంత్రి అర్జు రమాదేవుబాపై కూడా ఆందోళనకారులు దాడి చేశారు. మాజీ ప్రధాని కనాల్ భార్య అల్లర్లలో సజీవ దహనం కావడం ఆందోళనను మరింత ఉద్రిక్తత చేసింది. దేశవ్యాప్తంగా అల్లర్లు, ఆందోళనలు పెరిగిపోవడంతో నైతిక బాధ్యత వహిస్తూ నేపా ల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేయక తప్పలేదు. దేశంలో పెరిగిపోయిన అవినీతి, నిరుద్యోగం, రాజకీయ వారసుల సంపన్నుల విలాసవంతమైన జీవనశైలి..నేపాలి యువత ఆగ్రహం కట్టలు తెంచుకొని తిరుగుబాటుగా మా రిందనే చె ప్పాలి. యువత తిరుగుబాటు నేపథ్యం లో ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేసిన ఓలీ స్థానంలో ఎవరు బాధ్య తలు చేపడుతారు అన్న అంశం ఆసక్తిగా మా రింది. ఈ నేపథ్యంలో విధుల్లో నిజాయితీ గా వ్యవహరిస్తారనే పేరున్న నేపాల్ సు ప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కీ సహా 35 సంవత్సరాల యువ నాయకుడు ఖాట్మండు మేయర్ బాలెన్ షా, నేపాల్ ని విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కించిన విద్యుత్ బోర్డ్ మాజీ సీఈవో కుల్మన్ గీసింగ్‌ల పేర్లు పరిగణలోకి వచ్చా యి.నేపాల్ సంక్షోభానికి తాత్కాలికంగా తెరదించాలని ప్రయత్నిస్తున్న సైనిక అధికారులు 'జెన్ జెడ్' యువతతో చేసిన సం ప్రదింపుల అనంతరం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కీని తా త్కాలిక ప్రధానమంత్రిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడ్వాల్ ఆమె నియామకాన్ని ఆమోదించారు. అయితే తాత్కాలిక ప్రధానిగా బా ధ్యతలు చేపట్టిన మరుక్షణమే సుశీల కర్కీ పార్లమెంటును రద్దు చేసి మార్చి 5న ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడం విశేషం.

### దసరా ప్రత్యేకం

## నవరాత్రుల్లో మూడోవ రోజు

# అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ దర్శనం

, విజయవాడ/ఇంద్రకీలాద్రి(విజయవాడ పర్పింమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మూడోరోజు అన్నపూర్ణాదేవీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. సెలవుల నేపథ్యంలో ఆదివారం నుంచి భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దర్శనానికి వచ్చే వీఐపీలు తమకు నిర్దేశించిన సమయంలోనే రావాలని కలెక్టర్ డాక్టర్ సృజన, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు విజ్ఞప్తి చేశారు.


**దుర్గమ్మకు మంగళ సూత్రాల సమర్పణ**

ప్రకాశం జిల్లా కొండేపికి చెందిన చిరువ్యాపారి కళ్లకుంట అంకులయ్య, రాజేశ్వరి దంపతులు దుర్గమ్మకు బంగారు మంగళ సూత్రాలు తయారు చేయించారు. రూ.18 లక్షలు విలువ చేసే 203 గ్రాముల బంగారు మంగళ సూత్రాలను శనివారం సమర్పించారు. అలాగే గుంటూరుకు చెందిన చేబ్రోలు పుల్లయ్య అనే భక్తుడు 5.7 కిలోల వెండితో తయారు చేసిన హంస వాహనాన్ని శనివారం జగన్మాతకు సమర్పించారు. ఈ సందర్భంగా ఈవో కె.ఎస్.రామారావు దాతలను అభినందించారు.

**కనులవిందుగా నగరోత్సవం**

దసరా మహోత్సవాల్లో భాగంగా ఆది దంపతుల నగరోత్సవం నయనమనోహరంగా సాగింది. ఉత్సవమూర్తులతో మల్లేశ్వరాలయం దిగువన ఉన్న మహామండపం నుంచి ప్రారంభమైన నగరోత్సవంలో అర్చకులు, పండితులు, కళాకారులు, అధికారులు పాల్గొని సేవలందించారు. కళావేదికపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.





**నేటి అలంకారం.. శ్రీలలితా త్రిపుర సుందరీదేవి**

ఇంద్రకీలాద్రిు(విజయవాుడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో నాలుగోరోజైన ఆదివారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీదేవిగా భక్తులుకు దర్శనమివ్వనున్నారు. శ్రీచక్ర అధిష్టాన శక్తిగా, పంచదశాక్షరీ మహా మంత్రాధిదేవతగా వేం చేసి ఆరాధించే భక్తులను, ఉపాసకులను అనుగ్రహిస్తుంది. శ్రీలక్ష్మీదేవి, శ్రీ సరస్వతిదేవి ఇరువైపులా వింజామరలతో సేమిుస్తూ ఉండగా, చిరు మందహాసంతో, వాత్సుల్యురూపిణిుగా చెరుకుగడను చేత పట్టుకుని శ్రీ లలితా త్రిపుర సుందరీదేవిగా దర్శనమివ్వనున్నది.

**ద్వారకా తిరుమల నుంచి పట్టువస్త్రాలు**

దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించేందుకు ద్వారకా తిరుమల దేవస్థానం ఈవో మూర్తి, ఆలయ అర్చకులు ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆయనకు, దేవస్థాన అర్చకులకు, దుర్గగుడి దేవస్థానం తరపున ఈవో కె.ఎస్.రామారావు అమ్మవారి ప్రసాదాలను అందచేశారు.

# డెస్క్ జాబ్ చేస్తున్నారా?

### మీ వెన్నెముకను కాపాడుకోండి -ఐటీ నిపుణులకు వైద్యుల సూచన



మీరు మీ రోజులో ఎక్కువ సమయం కంప్యూటర్ ముందు గడుపుతున్నారా? మీ వృత్తి రీత్యా దినచర్యలో భాగంగా నడుము, మెడ, లేదా భుజాల నొప్పి రావడం గమనించారా? అయితే ఈ సమస్య మీకు ఒక్కరికే కాదు, భారతదేశంలో పెరుగుతున్న ఐటీ నిపుణులు ఎక్కువసేపు కంప్యూటర్ ముందు కూర్చొని పనిచేయడం వల్ల నిశ్శబ్దంగా వ్యాప్తి చెందుతున్న వెన్నెముక సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆధునిక కార్పొరేట్ వాతావరణం ఉత్పాదకతను పెంచుతున్నప్పటికీ, అది నెమ్మదిగా వెన్నెముక ఆరోగ్యానికి పెద్ద ముప్పుగా మారింది.అధ్యయనాల ప్రకారం, 50% కంటే ఎక్కు వ మంది భారతీయ ఐటీ నిపుణు లు నడుము నొప్పితో బాధపడుతున్నారని, వారిలో స్త్రీలు, పురుషులు ఇద్దరూ ప్రభావితమవుతున్నారని నివేదికలు చెబు తున్నాయి. ఒక అధ్యయనంలో 54% పురుష ఐటీ ఉద్యోగులు మరియు 42% మహిళా ఉద్యోగులు నడుము నొప్పితో బాధపడుతున్నారని వెల్లడైంది.మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఫీల్ జాబ్స్ చేసేవారితో పోలిస్తే డెస్క్ ఆధారిత ఉద్యోగాలు చేసేవారిలో వెన్నెముక సంబంధిత సమస్యలు నాలుగు రెట్లు ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్యలు తరచుగా సరిలేని కూర్చొనే విధానం, ఎర్గోనామిక్స్ (శరీరానికి అనువైన పని వాతావరణం)పై అవగాహన లేకపోవడం, ఎక్కువసేపు కూర్చోవడం మరియు రోజంతా తగినంత కదలిక లేకపోవడం వంటి వాటితో ముడిపడి ఉంటాయి.వెన్నెముక సమస్యలు మీ దైనందిన జీవితంపై ప్రభావం చూపకముందే వాటిని నివారించడానికి నిపుణులు నిజాంపేట్‌లోని శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్లో స్పైన్ సర్జన్ అయిన డాక్టర్ అనుదీప్ పెద్దినేని మీకోసం ఆరోగ్య సలహాలను పంచుకుంటున్నారు.

**నివారణ చిట్కాలు:**

ఐటీ నిపుణులు తమ వెన్నెముకను ఎలా కాపాడుకోవాలి!

మీ వెన్నును కాపాడుకోవడానికి మీరు మీ జీవనశైలిని పూర్తిగా మార్చుకోవాల్సిన అవసరం లేదు. చిన్న చిన్న మార్పులను స్థిరంగా పాటిస్తే చాలు, అవే పెద్ద తేడాను చూపిస్తాయి.

**ఎర్గోనామిక్ వర్క్‌ప్లేస్‌ను సృష్టించుకోండి:**

నడుముకు సపోర్ట్ ఇచ్చే కుర్చీని ఉపయోగించండి. మీ పాదాలు నేలపై ఉంచి, మీ మోకాళ్లు 90 డిగ్రీల కోణంలో ఉండేలా కుర్చీని సర్దుబాటు చేసుకోండి. మీ మానిటర్‌ను కంటి స్థాయికి మరియు కీబోర్డును మోచేతి ఎత్తులో ఉంచండి. అవసరమైతే, ఫుట్‌రెస్ట్ లేదా సిట్-స్టాండ్ డెస్క్ కన్వర్టర్‌ను ఉపయోగించండి. ప్రతి 30 నిమిషాలకు కదలండి: 30:5 నియమాన్ని పాటించండి. ప్రతి 30 నిమిషాలకు కనీసం 5 నిమిషాల పాటు నిలబడండి లేదా నడవండి. మీకు గుర్తు చేయడానికి రిమైండర్లను సెట్ చేసుకోండి లేదా సాగదీయమని (%ర్తీవ్ఎష్ట్ర%) లేదా భంగిమను మార్చమని సూచించే యాప్‌లను ఉపయోగించండి.

**మీ కోర్ కండరాలను బలోపేతం చేసుకోండి:**

ప్లాంక్స్, కూర్చొని మోకాలిని పైకి లేపడం లేదా బ్రిడ్జెస్ వంటి సాధారణ కోర్ వ్యాయామాలను మీ రోజులో చేర్చుకోండి. బలమైన కోర్ మీ వెన్నెముకను స్థిరంగా ఉంచి, నొప్పిని తగ్గిస్తుంది.

**మీ డెస్క్ వద్ద క్రమం తప్పకుండా స్ట్రెచ్ చేయండి:**

మెడను గుండ్రంగా తిప్పడం, భుజాలను పైకి కిందకి ఆడించడం, కూర్చుని చేసే స్పైనల్ ట్విస్టు మరియు క్యాట్-కౌ స్ట్రెచ్‌ల వంటి సున్నితమైన వ్యాయామాలు బిగుతును తగ్గించి, ఫ్లెక్సిబిలిటీని పెంచడంలో సహాయపడతాయి.

**సరైన పద్ధతిలో కూర్చోండి:**

మీ వీపును నిటారుగా, భుజాలను రిలాక్స్‌గా ఉంచి, రెండు పాదాలను నేలపై ఆనించండి. కాళ్లపై కాలు వేసుకోవడం లేదా ఒక వైపునకు వంగడం వంటివి చేయవద్దు. అవసరమైతే భంగిమను సరిచేసే పరికరాలను ఉపయోగించండి.

**ఒత్తిడిని తగ్గించండి:**

ఒత్తిడి తరచుగా నడుము మరియు మెడ నొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది. మీ కండరాలను మరియు మనస్సును రిలాక్స్ చేయడానికి లోతైన శ్వాస, మైండ్ ఫుల్నెస్ లేదా ధ్యానాన్ని మీ దినచర్యలో చేర్చుకోండి.

**మీ వెన్నెముక ఆరోగ్యం కోసం తినండి, త్రాగండి:**

మీ వెన్నెముక డిస్క్‌ను ఆరోగ్యంగా ఉంచడానికి హైడ్రేట్‌గా ఉండండి (తగినంత నీరు తాగండి). ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కాల్షియం, మెగ్నీషియం మరియు విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాలను తినండి.

**క్రమం తప్పని వెన్నెముక చెక్‌అప్‌లు:**

దీర్ఘకాలిక నొప్పిని విస్మరించ వద్దు. స్పైన్ స్పెషలిస్టతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరపడం వలన సమస్యలను ముందుగానే గుర్తించి, తీవ్రం కాకుండా నివారించవచ్చు.

**డాక్టర్ను ఎప్పుడు సంప్రదించాలి?**

మీకు ఈ క్రింది లక్షణాలు ఉన్నట్లు అనిపిస్తే వైద్య సహాయం తీసుకోవడంలో ఆలస్యం చేయవద్దు.



**నిరంతర మెడ లేదా నడుము నొప్పి**

చేతులు లేదా కాళ్లలో తిమ్మిరి లేదా జలదరింపుఎక్కువసేపు కూర్చున్న తర్వాత నిలబడటంలో ఇబ్బందిమెడ ఒత్తిడితో ముడిపడి ఉన్న తలనొప్పి ఇవి మరింత తీవ్రమైన పరిస్థితికి సంకేతాలు కావచ్చు అందువలన తక్షణమే చికిత్స తీసుకోవాలి.

**ముగింపు**

మీ ఉద్యోగ నిమిత్తం డెస్క్ వద్ద ఎక్కువ సేపు కూర్చోవడం అవసరం కావచ్చు, కానీ దానివల్ల మీ వెన్నెముక బాధపడాల్సిన అవసరం లేదు. ఎర్గోనామిక్ మార్పులు, క్రమం తప్పని కదలిక మరియు నిపుణుల మార్గదర్శకత్వంతో, మీరు డెస్క్ జాబ్‌కు సంబంధించిన చాలా వెన్నెముక సమస్యలను నివారించవచ్చు.

శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్‌లో మేము ఆధునిక నిపుణుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆర్థోపెడిక్ సంరక్షణలో ప్రత్యేకత కలిగి ఉన్నాము. డాక్టర్ అనుదీప్ పెద్దినేని మరియు మా నిపుణుల బృందం మీరు నొప్పి లేకుండా పనిచేయడంలో సహాయపడటానికి అధునాతన రోగ నిర్ధారణ, వ్యక్తిగతీకరించిన చికిత్స మరియు ఫిజియోథెరపీని అందిస్తారు. మీరు నడుము నొప్పి లేదా బిగుతుతో బాధపడుతుంటే, ఈరోజే డాక్టర్ అనుదీప్ పెద్దినేనితో మీ కన్సల్టేషన్‌ను బుక్ చేసుకోండి.

**వెన్నెముకపై డెస్క్ జాబ్స్ ప్రభావం**

లసరిలేని కూర్చొనే విధానం (పూర్ పోశ్చర్): వంగి కూర్చోవడం లేదా స్క్రీన్ వైపునకు వాలడం మీ మెడ మరియు నడుముపై ఒత్తిడిని కలిగిస్తుంది. కాలక్రమేణా ఇది దీర్ఘకాలిక నొప్పి, వెన్నెముక అమరికలో తేడా మరియు ఒత్తిడికి దారితీస్తుంది. 2.డిస్క్ ఒత్తిడి (డిస్క్ కంప్రెషన్): గంటల తరబడి కూర్చోవడం వల్ల వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్‌పై, ముఖ్యంగా నడుము భాగంలో ఒత్తిడి పెరుగుతుంది. ఇది హెర్నియేటెడ్ డిస్క్ (డిస్క్ జారడం), సయాటికా లేదా దీర్ఘకాలిక నడుము నొప్పికి దారితీయవచ్చు. 3.కండరాల అసమతుల్యత (మజిల్ ఇంబ్యాలెన్స్): ఎక్కువసేపు కూర్చోవడం వల్ల మీ కోర్ (శరీర మధ్య భాగం) కండరాలు బలహీనపడతాయి మరియు మీ వీపు, కాలి వెనుక కండరాలు ఎక్కువగా సాగదీయబడతాయి. ఇది అస్థిరత, సరిలేని కూర్చొనే విధానం మరియు గాయం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది. 4.టెక్ నెక్ (డిస్క్ కంప్రెషన్): స్క్రీన్ల వైపు కిందికి చూడటం వలన మెడ వెన్నెముక (సెర్వికల్ స్పైన్) పై ఒత్తిడి పడుతుంది. 'టెక్ నెక్' అని పిలువబడే ఈ పరిస్థితి మెడ నొప్పి, భుజం బిగుసుకుపోవడం మరియు తరచుగా తలనొప్పికి కారణమవుతుంది. 5.రక్త ప్రసరణ తగ్గడం (రెడ్యూస్డ్ బ్లడ్ ఫ్లో): కదలిక లేకుండా కూర్చొని ఉండటం వలన రక్తప్రసరణ పరిమితమవుతుంది. ఇది వెన్నెముక బిగుతుగా మారడాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. మరియు కండరాలు, లిగమెంట్లు

## సీఎం డిమాండ్‌కు ఒవైసీ మద్దతు



హైదరాబాద్: ఇటీవలి జీఎస్టీ రేటు హేతుబద్ధీకరణ వల్ల తెలంగాణకు జరిగిన రూ.7000 కోట్ల ఆదాయ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ చేసిన డిమాండ్‌కు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు తెలిపారు. ఎక్స్ పోస్ట్‌లో ఆర్థిక విధాన మార్పుల వల్ల ప్రతికూలంగా ప్రభావితమైన రాష్ట్రాల ఆందోళనలను పరిష్కరించడం ద్వారా కేంద్రం సమాఖ్య సూత్రాలకు తన నిబద్ధతను నిరూపించుకోవాలని ఒవైసీ అన్నారు."రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన డిమాండ్‌తో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మద్దతు ఇస్తున్నాను, దీనిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆమోదించాలి. ఇది అన్ని రాష్ట్రాలకు సహాయపడుతుంది. కేంద్రం నిజంగా సమాఖ్యవాదాన్ని విశ్వసిస్తుందో లేదో చూపిస్తుంది" అని ఆయన అన్నారు. తెలంగాణ అభివృద్ధి, వృద్ధికి శిక్షించబడకూడదని ఒవైసీ హెచ్చరించారు. సింగరేణి కాలరీస్ ఉద్యోగులకు లాభాల వాటా బోనస్‌లను ప్రకటిస్తూ, ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ మార్పులు రాష్ట్ర ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, రాష్ట్రాల ఆర్థిక స్వయంప్రతిపత్తిని అణగదొక్కలేమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# మేడారంకు జాతరకు సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,.(మనసులోమాట), సెప్టెంబర్ 23: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిములుగు జిల్లా మేడారంలో( పర్యటిస్తున్నారు. సమ్మక్క-సారలమ్మ గద్దెలను సీఎం, మంత్రులు దర్శించుకున్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... గతంలో అభివృద్ధి గురించి నేతలను అడగటమే గగన మైన పరిస్థితి, అభివృద్ధి నిధులు అడిగితే ఏదో భిక్షం ఇస్తున్నట్లు వ్యవహరించేవారిని ఆరోపించారు. అభివృద్ధి అంటే.. అద్దాల మేడలు, గోడలు మాత్రమే కాదన్నారు. గిరిజనుల జీవన స్థితి మెరుగుపరచడమే అసలైన అభివృద్ధి అన్నారు. గిరిజనులకు 4.20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని చెప్పారు. గిరిజనులకు దశాబ్దాల పాటు అన్యాయం జరిగిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని





భావించామని తెలిపారు. ప్రభుత్వ పాలనలో గిరిజనులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించారు.సమ్మక్క-సారలమ్మ గద్దెల పునః నిర్మాణం అవకాశం దక్కడం నా అదృష్టమని సీఎం పేర్కొన్నారు. నిధుల కోసం గతంలో సీతక్క ఇచ్చిన వినతిపత్రాలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు సీతక్క నిధులు ఇవ్వటం కాదు.. నిధుల దస్త్రాలపై ఆమె సంతకం పెడుతోందన్నారు. రాతి కట్టడాలు వందల ఏళ్లు నిలబడి ఉంటాయన్న రేవంత్ రెడ్డి రామప్ప ఆలయం స్ఫూర్తిగా మేడారంలో కూడా రాతి కట్టడాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రాతి కట్టటమైతేనే సమ్మక్క- సారలమ్మల కీర్తి మరో వెయ్యేళ్లు కూడా కనిపిస్తోందన్నారు. మాల వేసుకున్నంత అకుంఠిత దీక్ష వందరోజుల్లోనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుంభమేళాకు వేల కోట్లు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం మేడారం జాతరకు ఎందుకు ఇవ్వట్లేదు? అని సీఎం ప్రశ్నించారు.

## సనాతన ధర్మ రక్షకుడు బండి సంజయ్ కుమార్



కరీంనగర్,(మనసులోమాట), సెప్టెంబర్ 23: సనాతన ధర్మాన్ని నిలబెట్టడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని, సనాతన ధర్మ రక్షకులుగా బండి సంజయ్ చరిత్రలో నిలిచిపోతారని ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి అన్నారు. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో మంగళవారం రోజున హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి వేలాదిగా తరలివచ్చిన మహిళలకు సౌందర్య లహరి, కనకధారాస్తోత్రాలతో పాటు వివిధ దేవతా స్తోత్రాలు పారాయణం చేస్తూ సవివరంగా అర్థమయ్యే రీతిలో భక్తులకు వివరించారుఅలాగే ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశాన్ని కాపాడడానికి సైనికులు, దేశభక్తులు ఎంత కష్టపడుతున్నారో అలాగే సనాతన ధర్మాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని తెలిపారు. రాజకీయాలే ముఖ్యమని భావించకుండా ధర్మాన్ని నిలబెట్టడానికి కార్పొరేటర్ నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన కూడా ధర్మాన్ని బండి సంజయ్ విడిచిపెట్టలేదని, ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషికి అమ్మవార్ల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు.ఇక్కడ శ్రీ మహాశక్తి దేవాలయాన్ని నిర్మించి ధర్మ రక్షణ కోసం బండి సంజయ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నేడు ఈ దేవాలయాన్ని దర్శించడానికి ఎన్నో వేలమంది వస్తున్నారని, అమ్మవారి దీక్షను ఎంతో మంది చేపట్టడం, వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారుపసుపు కొమ్ముల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు....శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రోజున పసుపు కొమ్ముల అలంకరణలో, గాయత్రి దేవి రూపంలో దుర్గా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం లింగార్చన నిర్వహించారుబుధవారం అమ్మవారికి శాకాంబరి అలంకరణశ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాదుర్గ అమ్మవారు శాకంబరీ అలంకరణలో, శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## రికార్డు స్థాయిలో వర్షం.. జనజీవనం అస్తవ్యస్తం



కోల్‌కతా,(మనసులోమాట), సెప్టెంబర్ 23: కోల్‌కతా దాని పరిసర ప్రాంతాల్లో సోమవారం రాత్రి రికార్డు స్థాయిలో వర్షం కురిసింది. భారీ వర్షాలకు దీంతో మంగళవారం పలు ప్రాంతాలు మోకాలి లోతు నీటిలో మునిగిపోయాయి. దీంతో రోజువారీ జీవితం అస్తవ్యస్తమైంది. నగరంలో కనీసం ఏడుగురు విద్యుత్ షాక్‌తో మరణించారని అధికారులు తెలిపారు. నగరం అంతటా 300 మి.మీ.లకు పైగా వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. భారీ వర్షాలకు రైలు సేవలు, మెట్రో సేవలు అంతరాయం కలిగింది. కోల్‌కతాలో దాదాపు ప్రతి రహదారి నీటితో నిండిపోవడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. కోల్‌కతా దాని శివారు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా అనేక దుర్గా పూజ మండపాలు దెబ్బతిన్నాయి. దీని వలన పూజ నిర్వాహకులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. కోల్‌కతాలోని అనేక ఇళ్ళు, నివాస సముదాయాలలోకి రోడ్లు మునిగిపోవడంతో నీరు ప్రవేశించింది. కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ (కెఎంసి) నగరం నుండి హుగ్లీ నదిలోకి నీటిని మళ్లించడానికి యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తోందని అధికారులు వెల్లడించారు.

## ఏవో గొప్పలు సాధించినట్లు మంత్రి ఉత్తమ్ ప్రచారం..

హైదరాబాద్,(మనసులోమాట), సెప్టెంబర్ 23: మాజీ ఎంపీ వినోద్ కుమాం మంగళవారం తెలంగాణ భవన్ లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ సమ్మక్క సారక్క బ్యారేజ్ కు అనుమతులు సాధించినట్లు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ఛత్తీస్‌ఘడ్ తో యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు ప్రచారం చేసుకుంటున్నారని.. 2001లో కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి భయపడి అప్పట్లో చంద్రబాబు దేవాదుల ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేశారని అన్నారు. రూ. 811 కోట్ల రూపాయల వ్యయంతో అప్పట్లో దేవాదులకు జీవో ఇచ్చారు.. కానీ 2009 వరకు కూడా ప్రాజెక్టు పూర్తి కాలేదన్నారు. రూ.15 వేల కోట్ల నుంచి 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా ఆ ప్రాజెక్టు నుంచి సరిగా నీళ్లు తొడలేకపోయారని తెలిపారు. ఫుట్ వాల్ కూడా సరిగా పెట్టకుండా దేవాదుల డిజైన్ చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించకుండా కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టును సరిదిద్దారని పేర్కొన్నారు. దేవాదులను పటిష్ఠం చేసేందుకు ఏడు టీఎంసీల సామర్థ్యంతో సమ్మక్క సారక్క బ్యారేజ్ ను కేసీఆర్ నిర్మించారని గుర్తుచేశారు. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌ఘడ్ అభ్యంతరాలతో సీడబ్ల్యూసీ అనుమతులు ఇవ్వలేదని, 2023 ఎన్నికల సందర్భంగా ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కేసీఆర్ కు అనుమతులు దక్కకుండా చేశారన్నారు. అప్పుడు ఛత్తీస్‌ఘడ్ సంతకం చేసిన ఒప్పంద పత్రాన్ని ఉత్తమ్ తీసుకొచ్చి గొప్పగా చెప్పుకుంటున్నారని, దేవాదుల నుంచి నీళ్లు తెచ్చి నిల్వ



చేసుకునేందుకు పది రిజర్వాయర్లు నిర్మించిన ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు. పెండింగ్ రిజర్వాయర్లను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలని, 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలని పేర్కొన్నారు.

### వాణినికేతన్ కళాశాలలో
## వైభవంగా బతుకమ్మ సంబరాలు



కరీంనగర్(మనసులోమాట), సెప్టెంబర్ 23: కరీంనగర్ లోని వాణినికేతన్ గ్రూప్ ఆఫ్ కళాశాలల్లో మంగళవారం బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించారు. ముకరంపురలోని స్తానిక వాణికేతన్ డిగ్రీ పిజి కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల వేడుకలకు వాణికేతన్ విద్యాసంస్థల సెక్రటరీ కరెస్పాండెంట్ ఇలినాని దీపిక ముఖ్య అతిధిగా హాజరయ్యారు. నవదుర్గ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇలినాని దీపిక మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే సాంస్కృతిక ఉత్సవం అని తెలిపారు. విధ్యార్థులు పండుగల ద్వారా ఆనందాన్ని మాత్రమే కాకుండా వాటి వెనుక ఉన్న విలువలను సైతం అర్ధం చేసుకోవాలని సూచించారు.సాంప్రదాయాలకు గౌరవమిస్తూ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలన్నారు. అమ్మాయిల జీవితంలో పండుగల ప్రాధాన్యం ఎంతో గొప్పదని, బతుకమ్మ పండుగలో ఆడపడుచుల సంతోషం, ఐక్యత , సృజనాత్మకత ప్రతిఫలిస్తుందని వివరించారు. విద్యార్థులు తమ విద్యలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే కాకుండా సంస్కృతిని గౌరవించి సాంప్రదా యాలను నిలుపుకోవడమూ ఎంతో అవసరమన్నారు.దసరా నవరాత్రులు ధైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయని, ఈ విలువలను జీవితంలో అవలంబించాలని విధ్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విధ్యార్థినులు తీరొక్కపూలతో వివిధ ఆకర్షణీయమైన బతుకమ్మలను పేర్చారు.బతుకమ్మల ఆక%-%తిలో వారి సృజనాత్మక కనిపించింది. అనంతరం విధ్యార్థినులు బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ సాంప్రదాయ గీతాలను ఆలపించారు.

### నవరాత్రుల శోభ...
## మణికొండలో అమ్మవారి వైభవం



మణికొండ,(మనసులోమాట), సెప్టెంబర్ 23: మణికొండ పురవీధులు భక్తి పారవశ్యంతో పులకించిపోతున్నాయి. ప్రఖ్యాత పోచమ్మ ఆలయ ప్రాంగణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా ప్రారం భమ య్యాయి. లోక కల్యాణాన్ని, ప్రజల సుఖసంతోషాలను ఆకాంక్షిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారు రోజుకో అలం కారంలో భాగంగా రెండవ రోజు గాయత్రీ దేవీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ప్రతి అవతారానికి విశిష్ట పూజలు, ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల్లో ప్రముఖులు దొడ్డి లక్ష్మణ్ రాఘవ రెడ్డి, భక్తులు, బి శ్రీశైలం బి నవీన్ బి దిలీప్ ఎం సంతోష్ డి శ్రీరాములు స్థానికులు పాలుపంచుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## కూతురి ముందే భార్యను పొడిచిన భర్త.. అక్కడికక్కడే మృతి



బెంగళూరు,(మనసులోమాట), సెప్టెంబర్ 23: బస్ స్టాండ్‌లో 32 ఏళ్ల మహిళను ఆమె భర్త తన టీనేజ్ కుమార్తెముందే కత్తితో పొడిచి చంపాడని పోలీసులు మంగళవారం తెలిపారు. ఈ జంట మూడు నెలల క్రితమే వివాహం చేసుకున్నారు. ఇది వారిద్దరికీ రెండవ వివాహం అని ప్రాథమిక దర్యాప్తును ఉటంకిస్తూ ఒక పోలీసు అధికారి తెలిపారు. సోమవారం ఉదయం సుంకడకట్టె బస్ స్టాండ్ వద్ద ప్రజలందరూ చూస్తుండగానే ఈ సంఘటన జరిగిందని వారు తెలిపారు. పక్కనే ఉన్నవారు లోహితాశ్వ (35) ను ఆపడానికి ప్రయత్నించారు. కానీ అతను వారిపై కత్తిని చూపి, రేఖ ఛాతీ, కడుపులో అనేకసార్లు పొడిచి, అక్కడి నుండి పారిపోయాడని పోలీసులు తెలిపారు. ఈ దాడిలో ఆమె అక్కడికక్కడే మరణించింది. ఆమె కుమార్తె ఈ నేరానికి సాక్షి అని వారు తెలిపారు. ప్రాథమిక దర్యాప్తును ఉటంకిస్తూ, ఒక సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ, ఈ జంట కేవలం మూడు నెలల క్రితమే వివాహం చేసుకున్నారని చెప్పారు.ఇది వారిద్దరికీ రెండవ వివాహం. రేఖ కాల్ సెంటర్‌లో పనిచేస్తుండగా, లోహితాశ్వ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేశారు. వారు పరస్పర స్నేహితుల ద్వారా కలుసుకున్నారు. ఏడాదిన్నర ప్రేమాయణం తర్వాత వివాహం చేసుకున్నారు. ఈ నేరానికి వివాహేతర సంబంధం కారణంగా అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ జంట సుంకడకట్టే సమీపంలోని ఒక అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. వివాహం నుండి ఆమె పెద్ద కుమార్తె వారితోనే నివసిస్తుండగా, ఆమె చిన్న కుమార్తె రేఖ తల్లిదండ్రులతో ఉంటోంది. వివాహం జరిగినప్పటి నుంచి ఈ జంట తరచూ గొడవ పడుతుండేవారని స్థానికులు తెలిపారు. ఆ సంఘటన జరిగిన రోజు కూ3 ఏళ్ల కుమార్తెతో కలిసి బస్ స్టాండ్ కు బయలుదేరింది. వెంటనే జోక్యం చేసుకోవడంతో, అతను కత్తి తీసి ఆమెను పొడిచి చంపాడని అధికారి తెలిపారు. కామాక్షిపాల్య పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదైందని, పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు.

### కోర్టులేమైనా డబ్బు
## రికవరీ ఏజెంట్లా: సుప్రీంకోర్టు



(మనసులోమాట), సెప్టెంబర్ 23:: కోర్టులు డబ్బులు రికవరీ చేసే ఏజెంట్లు కాదని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణిపై అసహనం వ్యక్తంచేసింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ కేసును విచారిస్తూ ఈవిధంగా స్పందించింది.డబ్బు రికవరీ వంటి సివిల్ వివాదంలో అరెస్ట్‌ను ఒక సాధానంగా ఉపయోగించకూడదని సుప్రీంధర్మాసనం పేర్కొంది. ఆ వివాదంలో కిడ్నాప్ అభియోగాలు మోపడంపై ఆందోళన వ్యక్తంచేసింది. క్రిమినల్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తోన్న ట్రెండ్‌ను ఇది ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించింది. జస్టిస్ డెలివరీ సిస్టమ్‌కు ఈ కేసు తీవ్ర ముప్పు అని పేర్కొంది. "బకాయిల మొత్తాన్ని వసూలుచేయడానికి కోర్టులేమీ రికవరీ ఏజెంట్లు కావు. న్యాయవ్యవస్థ దుర్వినియోగాన్ని అనుమతించబోం" అని తేల్చిచెప్పింది.అరెస్టులు చేసే ముందు తమవద్దకు వచ్చిన కేసు క్రిమినలా..?సివిలా..? అని పోలీసులు సరిగా పరిశీలించాలని సూచించింది. ఇలాంటి కేసులు పోలీసుల్ని క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేస్తాయని ఉత్తర్‌ప్రదేశ్‌ప్రభుత్వం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ అంగీకరించారు. కొన్ని సందర్భాల్లో అలాంటి గందరగోళం ఉంటుందన్న సుప్రీం ధర్మాసనం.. సివిల్ వివాదాల్లో వేధింపుల సాధనంగా క్రిమినల్ చట్టాలను ఉపయోగించకుండా నిరోధించేందుకు తెలివిగా వ్యవహరించాలని సూచించింది.

# ప్రధాని ఉండే రోడ్డులోనూ గుంతలు: డీకే శివకుమార్ విమర్శలు



కర్ణాటక: భారీ వర్షాలు, నిర్వహణ లోపాలతో గుంతల మయమైన బెంగళూరు రోడ్లపై సర్వత్రా చర్చ జరుగుతుంది. ఈ సమస్యపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. ఈసందర్భంగా గుంతల సమస్య దేశమంతటా ఉందని, ప్రధాని మోదీ ఉండే రోడ్డులో కూడా ఉందని వ్యాఖ్యానించారుసోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'నేను నిన్న దిల్లీలో పర్యటించాను. ప్రధాన మంత్రి నివాసానికి వెళ్లే రహదారిపై కూడా గుంతలు ఉన్నాయి. కేవలం బెంగళూరునే లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఈ గుంతల సమస్య దేశమంతటా ఉందని పెద్ద ఐటీ కంపెనీలకు చెప్పాలనుకుంటున్నా. వాటిని పూడ్చడమే మన కర్తవ్యం. మీడియా కూడా ఈ సమస్య కేవలం కర్ణాటకలోనే ఉన్నట్లు చూపిస్తోంది. భాజపా అంతా సరిగ్గా చేస్తే.. రోడ్లు ఇలా ఎందుకు ఉంటాయి' అని డీకే వ్యాఖ్యానించారు. ఈసందర్భంగా భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ.. పౌర బృందాలు రోజుకు వేల గుంతలు పూడ్చుతున్నారని తెలిపారబెంగళూరులో రోడ్ల పరిస్థితిపై 'బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ పెట్టిన పోస్టు తీవ్ర చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. రహదారులన్నీ గుంతలు, దుమ్ముతో నిండిపోయాయని ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్లలో పరిస్థితిలో మార్పేమీ రాలేదని, ఇక్కడినుంచి తాము వెళ్లిపోదామని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. దీనిపై డీకే స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు, బ్లాక్‌మెయిల్‌ను ప్రభుత్వం కనీసం పట్టించుకోదంటూ ఘాటుగా బదులిచ్చారు. రోడ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.1,100 కోట్లు కేటాయించిందని వెల్లడించారు.

# కోల్‌కతాలో భారీ వర్షాలు.. ఐదుగురు మృతి



కోల్‌కతా: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు కోల్‌కతాను ముంచెత్తాయి. వరదల కారణంగా ఉత్తర కోల్‌కతాలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. ప్రధాన రహదారులు జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ షాక్ వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. వరదల్లో కొట్టుకుపోయి మరో ఇద్దరు మరణించారు. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉన్నందున దక్షిణ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో రానున్న కొన్ని గంటల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖహెచ్చరికలు జారీ చేసింది. వానల వల్ల పలు విమానాల రాకపోకలకు అంతరాయం కలిగినట్లు విమానయాన సంస్థలు వెల్లడించాయి. అటు ఎయిరిండియా, ఇండిగో ప్రయాణికులకు అలర్ట్‌లు పంపించాయి. తాజా అప్‌డేట్‌లను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించాయి.భారీ వర్షాలకు అనేక ప్రాంతాలు నీట మునిగాయి. ఈదురుగాలులకు చాలా ప్రాంతాల్లో చెట్లు కూలిపోయాయి. కొన్ని భవనాలు ధ్వంసమయ్యాయి. దీంతో ప్రజలు సాధ్యమైనంతవరకు ఇళ్లల్లోనే ఉండాలని.. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు. భారీ వరదల వల్ల షాహిద్ ఖుదిరామ్, మైదాన్ స్టేషన్ల మధ్య పలు రైల్వే కార్యకలాపాలను నిలిపివేసినట్లు అధికారులు ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకరస్థాయిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ు విరిగిపడుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. పఠాన్‌కోట్, గుర్‌దాస్‌పుర్, ఫాజిల్కా, కపుర్థలా, తరన్‌తరన్, ఫిరోజ్‌పుర్, హోశియార్‌పుర్, అమృత్‌సర్ జిల్లాల్లోని పలు గ్రామాలు నీట మునిగాయి.

# తనువు కాలిపోతున్నా... 1,500 మంది విద్యార్థుల్ని రక్షించాడు

(మనసులోమాట), సెప్టెంబర్ 23:భారత వైమానిక దళం (ఐఏఎఫ్)లో 62 సంవత్సరాల పాటు విశేష సేవలందించిన మిగ్–21 యుద్ధ విమానాలకు దేశ రక్షణ రంగంలో అపూర్వమైన చరిత్ర ఉంది. ఈ నెల 26న వాటి సేవలను పూర్తిగా ఉపసంహరించనున్నారు. ఆ విమానాలు కార్గిల్, ఇండో–పాక్ యుద్ధాల్లో ఎంతో కీలక పాత్ర పోషించాయి. ఆ ఫైటర్‌జెట్‌తో ఎందరో పైలట్ల సాహసోపేత, ఉత్తేజకరమైన త్యాగాలు చరిత్రపుటల్లో శాశ్వతంగా నిలిచిపోయాయి. అలాంటి సాహసికుల్లో ఫ్లైట్ లెఫ్టినెంట్ మన్ను అఖౌరి ఒకరు. ఒక గ్రామాన్ని, 1,500 మంది విద్యార్థులను కాపాడటం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన అమరుడు ఆయన. ఝార?ండ్‌కు చెందిన పలాము జిల్లా మేదినీనగర్‌లో మన్ను అఖౌరి 1984 జనవరి 21న జన్మించారు. చిన్నతనం నుంచే భారత వైమానిక దళంలో చేరాలని కలలు కన్నారు. పఠాన్‌కోట్‌లోని ఆర్మీ పబ్లిక్

**మిగ్-21 ఫ్లైట్ లెఫ్టినెంట్ ప్రాణ త్యాగం**





స్కూల్‌లో విద్యను అభ్యసించి 2006 జూన్ 17న ఫ్లయింగ్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు.ధైర్య సాహసాలను ప్రదర్శించి ఫ్లైట్ లెఫ్టినెంట్ అయ్యారు. 2009 సెప్టెంబరులో పంజాబ్‌లోని ముక్త్‌సర్ యుద్ధ విన్యాసాల్లో మన్ను పాల్గొన్నారు. ఆయన నడుపుతున్న విమానంలో సాంకేతిక సమస్య తలెత్తి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో విమానం భలైయాణా గ్రామ గగనతలంలో ఉంది. ఆ గ్రామ ప్రజలకు ప్రమాదం జరగకూడదనే ఉద్దేశంతో విమానాన్ని పక్కకు మళ్లించారు. ఆ తర్వాత విమానాన్ని ఓ పాఠశాలపై కిందకు దించాలని భావించినా... సుమారు 1,500 మంది విద్యార్థులు అక్కడ ఉన్నట్లు గ్రహించి ముక్త్‌సర్–భటిండా రహదారి పక్కనున్న పొలం వైపు మళ్లించారు. మంటలు అప్పటికే విమానమంతటికీ విస్తరించాయి. బయటకు వచ్చే అవకాశం లేక ప్రమాదానికి గురై మరణించారు. గ్రామ ప్రజలు, విద్యార్థులను కాపాడటం కోసం తన ప్రాణాలను ఫ్లైట్ లెఫ్టినెంట్ మన్ను త్యాగం చేశారు.

## పైలట్లపై నిందలు దురదృష్టకరం



దిల్లీ,(మనసులోమాట), సెప్టెంబర్ 23: అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికలోని ఎంపిక చేసిన భాగాలను కొంచెం కొంచెంగా వేరుచేసి బహిర్గతం చేయడంపై సుప్రీంకోర్టు ఆందోళనవ్యక్తం చేసింది. ఇది దురదృష్టకరం, బాధ్యతారాహిత్యమని పేర్కొంది. ఈ చర్య పైలట్లపై నిందలు మోపేలా మీడియాలో కథనాల సృష్టికి కారణమైందని తెలిపింది. ప్రమాద బాధితుల గౌరవంతో ముడిపడిన విషయం కనుక దర్యాప్తు పూర్తయ్యేవరకు పూర్తి గోప్యతను పాటించటం ముఖ్యమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం పేర్కొంది. అంతకుముందు.. పిటిషన్ దాఖలు చేసిన 'సేఫ్టీ మ్యాటర్స్ ఫౌండేషన్' తరఫున న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఇంధన స్విచ్చులకు సంబంధించి పైలట్లను నిందించేలా ఉన్న ప్రాథమిక నివేదికలోని భాగాల వల్ల విమానం కూలిపోవడానికి వారే కారణమంటూ అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయని తెలిపారు. ప్రమాదానికి అసలు కారణాలేమిటో ప్రజలకు తెలియాల్సి ఉందని, ఫ్లైట్ డేటా రికార్డర్‌లోని సమాచారాన్ని వెల్లడించాలని కోరారు.ప్రస్తుత దశలో ఆ సమాచారాన్ని బహిర్గతం చేయాలని ఆదేశించడం తగదంటూ జస్టిస్ సూర్యకాంత్ వారించారు. విమాన ప్రమాదంపై స్వతంత్ర, పారదర్శకమైన, సత్వర దర్యాప్తు జరిపించాలన్న పిటిషనర్ అభ్యర్థన సముచితమేనని ధర్మాసనం తెలిపింది. దీనిపై అభిప్రాయం తెలపాలంటూ కేంద్రం, పౌరవిమానయాన డైరెక్టరేట్ జనరల్(డీజీసీఏ), విమాన ప్రమాద దర్యాప్తు విభాగం (ఏఏఐబీ)కి ధర్మాసనం నోటీసు జారీ చేసింది. జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో 260 మంది చనిపోయారు. దీనిపై నియమించిన దర్యాప్తు కమిటీలో డీజీసీఏకి చెందిన ముగ్గురు అధికారులను సభ్యులుగా చేర్చడాన్ని పిటిషనర్ ప్రశ్నించారు. డీజీసీఏ పాత్రపై విచారణ జరగాల్సి ఉండగా ఆ సంస్థ సభ్యులను దర్యాప్తు కమిటీలో చేర్చడం ప్రయోజన విరుద్ధమైన అంశంగా పేర్కొన్నారు.

### హెచ్1బీ వీసా ఫీజులపై
## ట్రంప్ లాజిక్ ఏంటో శశిథరూర్




(మనసులోమాట), సెప్టెంబర్ 23:: హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్‌మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్‌ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చన్నారు. శశిథరూర్ దీనిపై మాట్లాడారు. 'ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయి. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయి' అని పేర్కొన్నారు.సుంకాలను మాయా సాధనంగా భావిస్తున్నారుఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్‌లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈసందర్భంగా ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు. అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

# ప్రతి వర్గానికీ ప్రయోజనం





దిల్లీ,(మనసులోమాట), సెప్టెంబర్ 23: తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు ఖర్చులను తగ్గించి సమాజంలోని ప్రతి వర్గానికీ ప్రత్యక్షంగా ప్రయోజనం కలిగిస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. "ఈరోజు దేశవ్యాప్తంగా జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాయి. అవి ప్రజలపై అనుకూల ప్రభావం చూపడం ప్రారంభమైంది. జీఎస్టీ మిగులు సంబరాలకు అంకురార్పణ జరిగింది" అని భారతీయులందరినీ ఉద్దేశించి సోమవారం రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. దీన్ని ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 2047 నాటికి 'వికసిత భారతాన్ని' ఆవిష్కరించాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు ఈ సంస్కరణలు అనివార్యమయ్యాయని తెలిపారు. "ఈ సంవత్సరం పండగ సీజన్ మరో సంతోషాన్ని తెచ్చిపెట్టింది. మేం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు రైతులు, మహిళలు, యువత, పేద, మధ్య తరగతి ప్రజలు, వ్యాపారులకు ప్రత్యక్షంగా ప్రయోజనం కలిగిస్తాయి. దుకాణదారులు జీఎస్టీ సంస్కరణలకు పూర్వం, తరువాత అంటూ ధరల బోర్డులు పెట్టడం ఆనందంగా ఉంది. రూ.12 లక్షల వార్షిక ఆదాయం వరకూ ఆదాయపన్నును సున్నా శాతానికి తగ్గించడం ద్వారా ప్రజలకు ప్రయోజనం కలిగించాం. ఆదాయపన్ను రాయితీ, జీఎస్టీ సంస్కరణల్ని కలిపితే దేశ ప్రజలకు రూ.2.5 లక్షల కోట్లు ఆదా అవుతున్నాయి. 2017లో ప్రారంభమైన జీఎస్టీ.. ప్రజలు, వ్యాపార సంస్థలను బహుళ పన్నుల జాలం నుంచి విముక్తి కలిగించింది. తాజా సంస్కరణలు 'ఆత్మనిర్భర్ భారత్' ఆవిష్కారానికి దోహదపడతాయి. దుకాణదారులు, వ్యాపారులు భారత్‌లో ఉత్పత్తయిన వస్తువుల్ని మాత్రమే విక్రయించాలి. ఈ పండగ సీజన్‌లో జీఎస్టీ ఆదా ఉత్సవాన్ని జరుపుకొందాం" అని మోదీ పిలుపునిచ్చారు.

# ప్రజాధనం.. మీ నేత విగ్రహాలకా సుప్రీంకోర్టు



చెన్నై,(మనసులోమాట), సెప్టెంబర్ 23: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే దివంగత నేత కరుణానిధి విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తప్పుపట్టింది . 'మీ నేతలను కీర్తించేందుకు ప్రజాధనాన్ని ఎలా వినియోగిస్తారు" అని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ప్రభుత్వం తన పిటిషన్‌ను ఉపసంహరించుకొని, ఈ వ్యవహారంపై మద్రాస్ హైకోర్టునే ఆశ్రయించాలని సూచించింది. తిరునెల్వేలి జిల్లాలోని వల్లియూర్ వెజిటేబుల్ మార్కెట్ ప్రవేశద్వారం వద్ద కరుణానిధి కాంస్య విగ్రహం ఏర్పాటుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరింది. ఆ పిటిషన్‌పై అసహనం వ్యక్తంచేసిన అత్యున్నత న్యాయస్థానం. గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాల ఏర్పాటుకు అనుమతిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వలేదని హైకోర్టు అప్పుడు స్పష్టంచేసింది. ఇలాంటి ఏర్పాట్ల వల్ల ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడతారని అనుమతి నిరాకరించింది. విగ్రహాల ఏర్పాటుకు ఎలాంటి అనుమతి ఇవ్వకూడదంటూ గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేసింది. ఆ నేపథ్యంలో ప్రభుత్వాలు అనుమతి ఇవ్వడం సాధ్యంకాదని తేల్చిచెప్పింది. తమిళనాడు రాజకీయాలపై కరుణానిధి చెరగని ముద్ర వేశారు. దశాబ్దాల పాటు డీఎంకే పార్టీని నడిపిన ఆయన.. ఐదుసార్లు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. తమిళం మాట్లాడే ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు.

## విమానం ల్యాండింగ్ గేర్లో అఫ్గాన్ నుంచి దిల్లీకి




దిల్లీ,(మనసులోమాట), సెప్టెంబర్ 23: విమానం ల్యాండింగ్ గేర్ భాగంలోకి ఏదోవిధంగా చేరుకున్న ఓ 13 ఏళ్ల బాలుడు ఏకంగా అఫ్గాన్ రాజధాని కాబూల్ నుంచి దిల్లీకి చేరుకున్నాడు. కేఏఎం విమానయాన సంస్థ విమానం ఆర్‌క్యూ–4401 దాదాపు రెండు గంటలు ప్రయాణించి ఆదివారం ఉదయం 11 గంటలకు దిల్లీ విమానాశ్రయానికి చేరుకుంది. ఆ తర్వాత ఆ విమానం దగ్గర్లో అటూఇటూ తిరుగుతున్న బాలుడిని విమానయాన సంస్థ వర్గాలు గుర్తించి భద్రత బలగాలకు తెలిపాయి. కుందూజ్ నగరానికి చెందిన బాలుడిని బలగాలు పట్టుకుని సీఐఎస్ఎఫ్ బలగాలకు అప్పగించాయి. కాబూల్ విమానాశ్రయంలోకి రహస్యంగా చొరబడి.. వెనకవైపున్న సెంట్రల్ ల్యాండింగ్ గేర్ లోపలకు వెళ్లానని, కేవలం ఉత్సాహంతోనే అలా చేశానని బాలుడు వెల్లడించాడు. కొంతసేపు ప్రశ్నించిన తర్వాత బాలుడిని ఆదివారం అదే విమానంలో వెనక్కి పంపించారు.

# గర్భిణీ స్త్రీలు ఆ డ్రగ్ వాడొద్దు: డొనాల్డ్ ట్రంప్



న్యూయార్క్: గర్భిణీ స్త్రీలు పెయిన్ కిల్లర్ టైలినాల్ వాడవద్దు అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్( ప్రకటించారు. టైలినాల్ వాడకం వల్ల ఆటిజం పిల్లలు పుట్టే అవకాశాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. టైలినాల్ వల్లే అమెరికాలో ఆటిజం కేసులు పెరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు. టైలినాల్‌కు, ఆటిజంకు లింకు ఉన్నట్లు అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నా.. ఆ అంశంపై నిపుణుల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. సోమవారం వైట్‌హౌజ్ నుంచి ఆయన ప్రసంగించారు. మహిళలు అసిటమినోఫిన్ డ్రగ్‌ను వాడవద్దు అని ట్రంప్ పేర్కొన్నారు. టైలినాల్ బ్రాండ్ పేరుతో అమ్మే ఆ మందును ప్రెగ్నెన్సీ సమయంలో పూర్తిగా వాడకూడదని ఆయన తెలిపారు. వ్యాక్సిన్ల పట్ల కూడా ట్రంప్ కొంత ఆందోళన వ్యక్తం చేశారు.టైలినాల్‌ను ఇతర దేశాల్లో పారాసిటమాల్ మందుతో పోల్చుతారు. కానీ ఆ డ్రగ్ వల్ల ఆటిజం వస్తుందనడానికి ఆధారాలు లేవని కొందరు నిపుణులు అంటున్నారు. తొందరలోనే అమెరికా డాక్టర్లు ఇక టైలినాల్ పెయిన్ కిల్లర్‌ను సూచించరు అని ట్రంప్ తెలిపారు. ఆరోగ్యశాఖ మంత్రి రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్ కూడా ప్రకటన సమయంలో ఉన్నారు. అసిటమినోఫెన్ ఉన్న ఆ మందును కేవలం జ్వరం వచ్చిన సందర్భంలోనే మాత్రమే తీసుకోవాలని ట్రంప్ తన ప్రకటనలో సూచించారు.

### టెక్సాస్‌లోని హనుమాన్ విగ్రహంపై

# రిపబ్లికన్ నేత వివాదాస్పద వ్యాఖ్యలు



వాషింగ్టన్: అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో సుమారు 90 అడుగుల ఎత్తైన హనుమాన్ విగ్రహాన్నిఇటీవల ప్రతిష్టించిన విషయం తెలిసిందే. అయితే ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆ రాష్ట్రానికి చెందిన రిపబ్లికన్ నేత అలెగ్జాండర్ డంకన్ తప్పుపట్టారు. అమెరికా అంటే క్రైస్తవులకు చెందిన దేశమని ఆయన అన్నారు. టెక్సాస్‌లోని సుఘర్ ల్యాండ్ పట్టణంలో ఉన్న శ్రీ అష్టలక్ష్మీ ఆలయ పరిసరాల్లో స్టాచ్యూ ఆఫ్ యూనియన్ పేరుతో భారీ హనుమంతుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చిన్నయజీయర్ స్వామి ఆధ్వర్యంలో ఆ విగ్రహాన్ని స్థాపించారు.%హిందువులు ఆరాధించే ఆంజనేయుడి విగ్రహ ఏర్పాట్ల పట్ల రిపబ్లికన్ నేత అలెగ్జాండర్ అసహనం వ్యక్తం చేశారు. హిందువులు పూజించే దేవుడు నకిలీ అని, ఆ దేవుడి విగ్రహాన్ని ఎందుకు టెక్సాస్‌లో ఏర్పాటు చేశారని ఆయన ప్రశ్నించారు. ఇది క్రైస్తవులు ఉండే దేశమని తన ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేశారు. సుఘర్ ల్యాండ్‌లో ఉన్న విగ్రహానికి చెందిన వీడియోను కూడా షేర్ చేశారాయమరో సోషల్ మీడియా పోస్టులో ఆయన బైబిల్ సూక్తిని వ్యాఖ్యానించారు. నేను, విగ్రహాన్ని ఏర్పాటు చేయరాదు అని, ఎటువంటి చిత్రాన్ని పెట్టవద్దని బైబిల్‌లో చెప్పిన సూక్తిని ఆయన వల్లించారు.

# పాలస్తీనాకు వ్యతిరేకంగా జార్జియా మెలోని నిర్ణయం..




రోమ్: పాలస్తీనా అనుకూల ఆందోళనలతో ఇటలీ అట్టుడికింది. పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించాలంటూ చారిత్రక నగరం రోమ్ సహా దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసనలు హింసకు దారితీశాయి. పాలస్తీనా జెండాలతో రోడ్లపైకి వచ్చిన ఆందోళన కారులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో నిరసన కారులు షాపుల అద్దాలను ధ్వంసం చేశారు. ఈ ఘర్షణల్లో 60 మంది పోలీసులు గాయపడ్డారు. 10 మంది ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నామని ప్రకటించిన ఇటలీ.. ఐక్యరాజ్యసమితిలోజరిగిన ఓటింగ్‌లో అనుకూలంగా ఓటు వేసింది. అయితే ఆ నిర్ణయాన్ని ప్రధాని జార్జియా మెలోని వెనక్కి తీసుకున్నారు. ప్రస్తుతానికి పాలస్తీనాను అధికారికంగా గుర్తించకూడదని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు దేశవ్యాప్తంగా స్ట్రైక్‌కు పిలుపునిచ్చారు. అన్నిటినీ బ్లాక్ చేయండి ) అనే నినాదంతో ఆందోళనలకు దిగారు. రోమ్‌తోపాటు జనోవా, లివర్నో, ట్రీస్టే నగరాల్లోని ఓడరేవుల్లో కార్మికులు నిరసన తెలిపారు. వెనీస్ ఓడరేవు వద్ద ప్రదర్శన కారులను చెదరగొట్టడానికి పోలీసులు వాటర్ క్యానన్ (నీటి ఫిరంగి) లను ఉపయోగించారు. బొలొంగాలో జాతీయ రహదారిని ఆందోళన కారులు దిగ్బంధించారు. వాహనాలను అడ్డుకున్నారు. రోమ్‌లో రైల్వే స్టేషన్ వెలుపల వేలాది మంది బైఠాయించారు. కాగా, దేశవ్యాప్తంగా జరిగుతున్న ఆందోళనలపై ప్రధాని మెలోని ఆగ్రమం వ్యక్తం చేశారు. హింసను సిగ్గుచేటుగా అభివర్ణించారు.

### హెచ్-1బీ ఫీజు పెరిగినా..
### ఈ మార్గాలు ఉన్నాయి: కంపెనీల వ్యూహం



అమెరికాలోకి టెక్ ఉద్యోగాలకు కీలకమైన హెచ్-1బీ వీసా ఫీజును 1,00,000 డాలర్లు (రూ.88 లక్షలు)కు పెంచడంతో చాలామంది భారత యువత నిరాశలో మునిగిపోయింది. అయితే, అగ్రరాజ్యంలో ఉద్యోగాలు చేయడానికి అవసరమైన వీసాల్లో అది ఒక కీలక మార్గం మాత్రమే. దానికి కొంతమేరకు ప్రత్యామ్నాయ మార్గాలూ ఉన్నాయి. ఇప్పుడు టెక్ కంపెనీలు వీటిని అన్వేషించే పనిలో పడ్డాయి. వీటిల్లో అత్యంత ముఖ్యమైన ఎల్-1, ఒ-1 వీసాలు కీలకమైనవి. పెరిగిన హెచ్-1బీ వీసా ఫీజుతో పోలిస్తే వీటి ఫీజులు చాలావరకు అందుబాటులో ఉన్నాయి. కాకపోతే వీటి ఎంపిక విధానాలు కఠినంగా ఉంటాయి. దరఖాస్తు చేశాక వీసా వచ్చే అవకాశాలు కూడా హెచ్-1బీతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు ఒ-1 వీసాకు 12,000 డాలర్లు ఖర్చవుతుంది. వీటి జారీకి ఎటువంటి పరిమితి, లాటరీ విధానం లేదు. ఇప్పటి వరకు ఉన్న గణాంకాలను పరిశీలిస్తే దరఖాస్తు చేసినవారిలో 93శాతం మందికి లభించింది. అదే హెచ్-1బీకి వచ్చిన దరఖాస్తుల్లో 73శాతం తిరస్కరణకు గురయ్యాయి. అసలు ఈ వీసాలు ఏమిటో తెలుసుకొందాం.ఎల్-1 వీసాలు..ఈ శ్రేణి వీసాలను బహుళ జాతి కంపెనీలు విదేశీ బ్రాంచుల నుంచి అమెరికాలోని బ్రాంచుల్లో పనిచేయడానికి ఎగ్జిక్యూటివ్, మేనేజర్లు ఎల్-1ఏ, ఆ రంగంలో నిపుణుల ఎల్-1బీ రకం వీసాలను జారీ చేస్తారు. కాకపోతే ఆ కంపెనీ విదేశీ శాఖలో ఆ ఉద్యోగి కనీసం ఏడాదైనా పనిచేసి ఉండాలి. అది కూడా దరఖాస్తు చేసిన నాటికి ముందు మూడేళ్లలోనే. ఇక ఆ కంపెనీ పేరెంట్-సబ్సిడరీ బ్రాంచ్‌కి సంబంధం ఉండాలి. ఈ వీసా లభిస్తే భవిష్యత్తులో ఈబీ-1సీ గ్రీన్ కార్డు పొందవచ్చు. ఇక ఎల్-1బీ కింద వచ్చేవారు ఆ రంగంలో నిపుణుడు అని నిరూపించుకోవాలి. సదరు సంస్థకు ఉద్యోగి స్వదేశం, అమెరికాలో కార్యాలయాలు ఉండాలి. 2024 ఆర్థిక సంవత్సరంలో అమెరికా జారీ చేసిన ఎల్-1 వీసాల్లో 26శాతం భారతీయులకు దక్కాయి. పదేళ్ల క్రితం ఇది 30శాతం వరకు ఉండేది.ఒ-1 వీసాలు..ఆర్ట్స్, సైన్సెస్, విద్యారంగం, బిజినెస్, అథ్లెటిక్స్‌లో అసాధారణ ప్రతిభావంతులకు ఇచ్చే నాన్ ఇమిగ్రెంట్ వీసా ఇది. టీవీ, ఫిల్మ్ రంగంలోని ప్రతిభావంతులకు కూడా ఇస్తారు. అతడి ప్రతిభను నిరూపించే అంతర్జాతీయ, జాతీయ అవార్డులు, ఆ రంగానికి అతడు చేసిన సేవ, గుర్తింపుపొందిన విజయాలు ఉండాలి. దీనికి ఉన్న 8 ప్రమాణాల్లో కనీసం మూడింటినైనా అందుకోగలగాలి.

# యుద్ధాలపైనే ప్రధాన చర్చ



ఐక్యరాజ్యసమితి: గాజా, ఉక్రెయిన్ యుద్ధాలతో పాటు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాలతో ప్రపంచం అతలాకుతలమవుతున్న నేపథ్యంలో 150కుపైగా దేశాల అధినేతలు మంగళవారం నుంచి న్యూయార్క్‌లో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ వార్షిక సర్వ ప్రతినిధుల సభ సమావేశంలో పాల్గొననున్నారు. యుద్ధాలతో పాటు.. పర్యావరణ అంశాలు, టెక్నాలజీ, ఐరాస సంస్కరణలు ఇతర కీలక అంశాలపై ప్రపంచ నేతలు చర్చించనున్నారు. ఈ సమావేశానికి భారత్ తరఫున విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరుకానున్నారు. మొత్తం 193 సభ్య దేశాలు ఈ వార్షిక సమావేశంలో వివిధ అంశాలపై తమ గళాన్ని వినిపించనున్నాయి. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో గాజాలో నెలకొన్న మానవతా సంక్షోభంపై ఇటీవల సర్వప్రతినిధుల సభ ఆమోదించిన 'న్యూయార్క్ డిక్లరేషన్'పైనా చర్చ జరిగే అవకాశం ఉంది. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా ఆదివారం బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా గుర్తించిన నేపథ్యంలో ఈ సమావేశాల్లో ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ కూడా అధికారికంగా గుర్తించే అవకాశం ఉంది. పాలస్తీనా ఎప్పటికీ దేశం కాబోదని వ్యాఖ్యానించిన నెతన్యాహు ఇజ్రాయెల్ ప్రధానిగా తన దేశం తరఫున సభలో వాదనలు వినిపించనున్నారు. పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్‌కు అమెరికా వీసా నిరాకరించిన నేపథ్యంలో ముందే రికార్డుచేసిన వీడియో సందేశంలో ఆయన వర్చువల్‌గా ప్రసంగిస్తారు.

## కార్గో నౌక నుంచి సముద్రంలో పడి.. భారతీయుడి గల్లంతు

: సముద్రంలో ప్రయాణిస్తున్న కార్గో నౌక నుంచి పడిపోయి ఓ భారతీయుడు గల్లంతైనట్లు తెలుస్తోంది. మాల్దీవులు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.భారతీయ జెండాతో ఉన్న ఎంఎస్‌వీ దౌలా నౌక సోమవారం మాల్దీవుల సమీపంలో ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో ఆ నౌకలో పనిచేస్తున్న సిబ్బంది ఒకరు ప్రమాదవశాత్తూ సముద్రంలో పడిపోయారు. మాల్దీవుల జాతీయ రక్షణ దళానికి (%వీచీణఖీ%) సమాచారం అందిన వెంటనే సిబ్బంది అక్కడికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. గల్లంతైన వ్యక్తి కోసం కోస్ట్‌గార్డ్ అధికారులు గాలింపు చర్యలు ప్రారంభించారు. దాదాపు 8 గంటల నుంచి గాలిస్తున్నా.. ఆ వ్యక్తి ఆచూకీ తెలియలేదని అధికారులు పేర్కొన్నారు. పడిపోయిన వ్యక్తికి సంబంధించిన వివరాలు ఏమీ వెల్లడించలేదు. అతడు ఎలా పడిపోయాడనే విషయాన్ని కూడా తెలపలేదు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు.

# హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నుంచి డాక్టర్లకు మినహాయింపు!




వాషింగ్టన్: హెచ్-1బీ వీసా ఫీజు పెంపు అనేక రంగాలపై ప్రభావం చూపనుంది. సాఫ్ట్‌వేర్ కంపెనీలతోపాటు వైద్యరంగానికి భారం కానుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై అన్నివర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తవడంతో ఆయన కార్యవర్గం కాస్త వెనక్కి తగ్గింది. కొత్త వీసాలకు మాత్రమే లక్ష డాలర్లు చెల్లించాలంటూ ప్రకటించింది. తాజాగా వీసా పెంపు నుంచి డాక్టర్లు, మెడికల్ రెసిడెంట్లకు మినహాయింపు ఇవ్వనున్నట్లు తెలుస్తున్నది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు విదేశీ వైద్యులే ఆధారం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారంఫిజీషియన్ వర్క్‌ఫోర్స్‌లో అంతర్జాతీయ గ్రాడ్యుయేట్లే కీలకమని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాబీ ముక్కామల తెలిపారు. అందువల్ల వైద్య నిపుణుల నియామకానికి హెచ్1బీ వీసాలపైనే ఆరోగ్య సంస్థలు ఆధారపడ్డాయన్నారు. మయో క్లినిక్, క్లీవ్‌ల్యాండ్ క్లినిక్, సెయింట్ జూడ్ చిల్డ్రన్స్ రిసెర్చ్ హాస్పిటల్ వంటి ప్రముఖ సంస్థలకు విదేశీ డాక్టర్లే ఆధారమని నిపుణులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో వీసా ఫీజు పెంపు వల్ల వైద్య సిబ్బంది కొరత తీవ్రమవుతుందని ఆరోగ్య సంస్థలు హెచ్చరించాయి.

# మరో ఏడాది అణ్వస్త్ర పరిమితికి కట్టుబడతాం: పుతిన్

మాస్కో: అమెరికాతో కుదుర్చుకున్న అణ్వాయుధాల పరిమితికి మరో ఏడాదిపాటు కట్టుబడి ఉంటామని రష్యా ప్రకటించింది. 2026 ఫిబ్రవరి 5తో ప్రస్తుత ఒప్పందం ముగియబోతున్న నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం ఈ ప్రకటన చేశారు. దీనిని అమెరికా కూడా పాటించాలని కోరారు. 2010లో కుదిరిన 'న్యూ స్టార్ట్' ఒప్పందాన్ని ముగించేస్తే విపరిణామాలకు దారితీసి అణ్వాయుధాలకు ఆజ్యం పోసే అవకాశం ఉంటుందని టెలివిజన్ ప్రసంగంలో పేర్కొన్నారు. "వ్యూహాత్మక ఆయుధాల పోటీపరంగా కవ్వింపులకు అడ్డుకట్టవేసి, ఆమోదనీయ స్థాయిలో సంయమనాన్ని పాటించాల్సి ఉంది. దానికోసం మునుపటి ఒప్పందంపై యథాతథస్థితి కొనసాగడమే సబబు అని భావిస్తున్నాం. ఆ తర్వాత పరిస్థితిని సమీక్షించి.. స్వచ్ఛందంగా పాటిస్తున్న స్వీయ నియంత్రణపై ఒక నిర్ణయానికి వస్తాం. అమెరికా కూడా ఇలాగే ఆచరించి, సంయమనానికి భంగం కలిగించని రీతిలో చర్యలు చేపడుతుందని విశ్వసిస్తున్నాం. అమెరికా కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాల్సిందిగా మా సంస్థల్ని ఆదేశించాం. ముఖ్యంగా వ్యూహాత్మక ఆయుధాలపై నిఘా ఉంటుంది. అమెరికా క్షిపణి రక్షణ వ్యవస్థలు, అంతరిక్ష కార్యకలాపాలకు సన్నద్ధత సహా అన్నింటిపై కన్నువేసి ఉంచుతాం. అస్థిరపరిచేలా ఎవరైనా చర్యలు చేపడితే దానికి తగ్గ రీతిలో మేం స్పందిస్తాం. ఒప్పందాన్ని మేం గౌరవించడం వల్ల అమెరికాతో వ్యూహాత్మక చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. ద్వైపాక్షిక అని పుతిన్ చెప్పారు. అమెరికా, రష్యాల వద్ద గరిష్ఠంగా 1,550 అణు వార్‌హెడ్లు, 700 క్షిపణులు/ బాంబర్లు మాత్రమే ఉండాలని న్యూ స్టార్ట్ ఒప్పందం చెబుతోంది. అది ముగియవస్తుండటం, దాని కొనసాగింపుపై చర్చలు లేకపోవడంతో ఆయుధ నియంత్రణను కోరుతున్నవారిలో కలవరం వ్యక్తమవుతోంది.


# ప్రతిభావంతులకు గాలం..

అమెరికా కఠిన నిబంధనలతో నిపుణులను ఆకర్షిస్తున్న ఇతర దేశాలు

హెచ్1బీ వీసాపై అమెరికా కఠిన నిబంధనలతో నిపుణులను ఆకర్షించేందుకు ఇతర దేశాల యత్నాలు

నిపుణులకు వీసా ఫీజుల రద్దుకు బ్రిటన్ సర్కారు యోచన

హెచ్1బీ తరహాలో కే వీసా ప్రకటించిన చైనా ప్రభుత్వం




లండన్ : విదేశీ ప్రతిభావంతులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఫీజును అనూహ్యంగా లక్ష డాలర్లకు పెంచి ప్రతిభావంతులైన ఉద్యోగుల రాకకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బ్రేక్ వేసిన వేళ.. అలాంటి ప్రతిభావంతులను ఒడిసిపట్టడానికి ఇతర దేశాలు సన్నద్ధమవుతున్నాయి. నిపుణులను తమ దేశానికి ఆకర్షించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. అమెరికా హెచ్1బీ తరహాలో చైనా కే వీసాను ప్రకటించింది. బ్రిటన్ కూడా ప్రతిభావంతులకు వీసా ఫీజును రద్దు చేయాలని నిర్ణయించింది. మరో భారత్ కూడా నిపుణులైన ప్రవాసీయులను తిరిగి స్వదేశానికి ఆహ్వానిస్తున్నది.తన ఇమిగ్రేషన్ రూల్స్‌లో చైనా స్టేట్ కౌన్సిల్ భారీ మార్పులు చేసి కొత్తగా కే-వీసాను ప్రకటించింది. సైన్స్, టెక్నాలజీ, ఇతర స్టెమ్ రంగాల్లోని యువ విదేశీ ప్రతిభావంతులను ఆకర్షించడమే లక్ష్యంగా దీనిని ప్రకటించింది. ఈ కే-వీసాను చాలా సులభంగా పొందవచ్చునని తెలిపింది. దీనికి స్థానిక కంపెనీల స్పాన్సర్ షిప్ అవసరం ఉండదునిపుణులకు బ్రిటన్ స్వాగతమొన్నటి వరకు వలస ఉద్యోగులను ఎలా పంపాలా అని కిందామీద పడిన యూకే ప్రభుత్వం హఠాత్తుగా యూటర్న్ తీసుకుంది. నిపుణులను అందిపుచ్చుకోవడానికి బ్రిటన్ ముందడుగు వేస్తున్నది. విదేశీ నిపుణుల కోసం కొన్ని వీసా ఫీజులను రద్దు చేయాలని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ యోచిస్తున్నారని ఫైనాన్షియల్ టైమ్స్ వార్తా కథనాన్ని ప్రచురించింది. దేశ ఆర్థిక స్థాయిని పెంచే సైంటిస్టులు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఇప్పటికే స్టార్మర్ ఆధ్వర్యంలో 'గ్లోబల్ టాలెంట్ టాస్క్ ఫోర్స్' చురుకుగా పనిచేస్తున్నదని తెలిపింది. ప్రపంచంలోని టాప్ 5 యూనివర్సిటీల్లో చదివిన వారిని, వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మక బహుమతులను గెల్చుకున్న వారికి వీసా ఫీజును సున్నాకు తగ్గించాలని వీరు యోచిస్తున్నారుదేశ ఆర్థిక వృద్ధిని పెంచే ప్రయత్నంలో ప్రపంచంలోని అత్యుత్తమ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించే ఆలోచనలపై పనిచేస్తోందని, నెంబర్ 10 డౌన్‌టౌన్ స్ట్రీట్‌లో, ట్రెజరీ లోపల జరిగిన చర్చలపై వివరించిన వ్యక్తులను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. 'విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలి' విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలంటూ పీఎంవో కార్యాలయం ముఖ్య అధికారి డాక్టర్ పీకే మిశ్రా పిలుపునిచ్చారు. 'కెపాసిటీ బిల్డింగ్ కమిషన్'లో భాగంగా ప్రతిభావంతులైన ప్రవాస భారతీయులను భారత్‌కు తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారుహెచ్-1బీ ఫీజు పెంపు నుంచి డాక్టర్లకు మినహాయింపు వైట్ హౌస్ ప్రతినిధి అంచనాట్రంప్ ప్రభుత్వం తాజాగా పెంచిన హెచ్-1బీ వీసా ఫీజు నుంచి డాక్టర్లకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉన్నట్లు వైట్ హౌస్ సోమవారం వెల్లడించింది. గ్రామీణ అమెరికాలో ఇప్పటికే ఉన్న డాక్టర్ల కొరతను దృష్టిలో ఉంచుకుని దిగ్గజ వైద్య సంస్థలు వ్యక్తం చేసిన ఆందోళనను పురస్కరించుకుని ట్రంప్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు వైట్ హౌస్ అధికార ప్రతినిధి టేలర్ రోజెర్స్ బ్లూమ్‌బర్గ్ న్యూస్‌కి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవకులకు తీవ్ర కొరత ఉన్న కారణంగా దవాఖానలకు డాక్టర్ల నియామకాల కోసం హెచ్-1బీ ప్రోగ్రామ్ అత్యంత కీలకంగా మారింది. పెద్ద దవాఖానలు డాక్టర్లను, హెచ్-1బీ ప్రోగ్రామ్ ద్వారా స్పాన్సర్ చేస్తుంటాయి. తమ వైద్య శ్రామిక శక్తిలో అంతర్జాతీయ మెడికల్ గ్రాడ్యుయేట్లు కీలక భాగస్వాములని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబీ తెలిపారు. డాక్టర్ల కొరత ఉన్నట్లు గుర్తించిన ప్రదేశాలలో 7.6 కోట్ల మందికి పైగా అమెరికన్ పౌరులు నివసిస్తున్నట్లు సమాచారం.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మార్కెట్లను అలరించని జీఎస్టీ తగ్గింపు

### సెన్సెక్స్ 460 పాయింట్ల పతనం

ముంబయి : వస్తు సేవల పన్ను (జీఎస్టీ) శ్లాబులను 5 శాతం, 18 శాతాలకు పరిమితం చేసినప్పటికీ దలాల్ స్ట్రీట్‌లో ఎలాంటి ఉత్సాహం కానరాలేదు. కొత్త శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయినప్పటికీ మార్కెట్ల పట్ల ఇన్వెస్టర్లు ఆసక్తి కనబర్చలేదు. దేశ ఆర్థిక వ్యవస్థలో బలహీనతల భయాలు, హెచ్1బీ వీసా ఫీజును అమెరికా అమాంతం పెంచడం ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో బీఎస్ఈ సెన్సెక్స్ 460 పాయింట్లు లేదా 0.56 శాతం పతనమై 82,160కి పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 125 పాయింట్లు లేదా 0.49 శాతం నష్టంతో 25,202 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎటెర్నల్, బజాజ్ ఆటో, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు రాణించగా.. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టీసీఎస్, సిప్లా,



హెచ్‌సీఎల్ టెక్, డాక్టర్ రెడ్డీస్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.67 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.17 శాతం చొప్పున తగ్గాయి.

# పాలిష్డ్ డైమాండ్స్ ఎగుమతుల్లో 20 శాతం పతనం.. -

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్ విధించిన అధిక టారిఫ్‌లు భారత వజ్రాల వ్యాపారాన్ని తీవ్ర ప్రభావితం చేయనున్నాయని రేటింగ్ ఎజెన్సీ కేర్‌ఎడ్జ్ విశ్లేషించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో కట్ అండ్ పాలిష్డ్ డైమండ్స్ (సీపీడీ) రంగం ఎగుమతులు 17-20 శాతం పతనమై సుమారు 11 బిలియన్ డాలర్లకు పరిమితం కావొచ్చని అ సంస్థ అంచనా వేసింది. ఇంతక్రితం ఏడాది 2024-25లోనూ 17.5 శాతం క్షీణతతో 13.3 బిలియన్ డాలర్లకు పడిపోగా.. ఈ రంగం మరింత ఒత్తిడిని ఎదుర్కొనుందని హెచ్చరించింది. ఈ రంగం ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ తగ్గడం, అమెరికా విధించిన అధిక సుంకాలు, ల్యాబ్‌లో తయారైన డైమండ్స్ (ఎల్‌జీడీ) నుంచి పెరుగుతున్న పోటీ వంటి బహుముఖ సవాళ్లను ఎదుర్కొంటోందని కేర్‌ఎడ్జ్ తెలిపింది. ప్రపంచంలోని పాలిష్డ్ డైమాండ్స్ ఉత్పత్తిలో భారత్ 90 శాతం వాటాను కలిగి ఉంది. అమెరికా ఒక్కటే ప్రపంచ పాలిష్డ్ డైమండ్ వినియోగంలో 40 శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉందని గురి చేసింది.



అమెరికా ఇటీవల విధించిన 50 శాతం వరకు సుంకాలు అక్కడి మార్కెట్‌లో ధరలను పెంచే ప్రమాదం ఉందని తెలిపింది. అధిక టారిఫ్‌లు వినియోగదారుడిపై భారాన్ని పెంచడంతో డిమాండ్ తగ్గనుందని తెలిపింది.

# రేపు అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ ప్రారంభం

బెంగళూరు: సెప్టెంబర్ 22 నుండి అమలయ్యే విశేషమైన సంస్కరణలను భారతదేశం అమలు చేస్తున్నందున, ప్రత్యేకమైన స్టోర్ ఫ్రంట్ ద గ్రేట్ సేవింగ్స్ సెలబ్రేషన్, ప్రారంభిస్తున్నట్లు ఈరోజు ప్రకటించింది. గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్, నిత్యావసరాలు, ఆరోగ్య సంరక్షణ, ఫ్యాషన్ , ఇంకా ఎన్నో వాటిలో సెప్టెంబర్ 23న, 2025 ప్రారంభమయ్యే అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ ప్రారంభమవుతున్న సమయంలోనే ఆదాలతో స్టోర్ ఫ్రంట్ ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది. సెప్టెంబర్ 22 అర్ధరాత్రి నుండి ఆరంభమయ్యేని 24 గంటలు ముందస్తుగా ప్రైమ్ సభ్యులు ఆనందించవచ్చు. భాగంగా, వర్తించే ఆదాలను సూచించే ఉత్పత్తులపై బ్యాడ్జీలను స్టోర్ ఫ్రంట్ ప్రదర్శిస్తుంది, ఈ ఆఫర్లను కస్టమర్లు గుర్తించడానికి, కొనుగోలు చేయడానికి వారికి సులభం చేసింది. ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ సమయంలో, ఈ బ్యాడ్జీలు "ప్రైమ్ డీల్ ం ఆదాలు"ను, ప్రధానమైన కార్యక్రమం ఆదాలతో డీల్" సమయంలో చదువుతాయి. ఆదాలు, ప్రైమ్ డీల్స్ కు అదనంగా, కస్టమర్లు విక్రేతల నుండి పండగ డీల్స్ యొక్క విస్తృతమైన ఎంపికను, అమేజాన్ పే లేటర్ ద్వారా నో-కాస్ట్ వంటి వ్యయభరితంగా లేని ఎంపికలు, అమేజాన్ పే రివార్డ్స్ గోల్డ్ పై వర్తించే నియమాలు షరతులు పొందవచ్చు) ద్వారా ప్రైమ్ సభ్యుల కోసం 5% వరకు క్యాష్ బాక్ హామీ వంటి ప్రయోజనాలన కూడా కనుగొనవచ్చువిక్రేతలకు మద్దతు ఇవ్వడం, ప్రభుత్వ సంస్కరణలకు




అనుగుణంగా ఉండటాన్ని సులభతరం చేయడంలో తమ నిబద్ధతలో భాగంగా అమేజాన్ సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి వచ్చే కొత్త రేట్లకు విక్రేతలు సజావుగా సహాయపడే విధానాలను అమలు చేసింది. సరైన రేట్లను నిర్ధారించడానికి విక్రేతలు బాధ్యతవహిస్తారు , ప్రోడక్ట్ టాక్స్ కోడ్స్ తమ ఉత్పత్తులకు వర్తింపచేయబడతాయి, , తమ జాబితాల్లో ఖచ్చితత్వం సమీక్షించడానికి , నిర్వహించడానికి సాధనాలు , మార్గదర్శకత్వంతో అమేజాన్ వారిని ముందస్తుగా మద్దతు చేస్తోంది. సాధ్యమైన చోట, అమేజాన్ ఎంపిక చేయబడిన ఉత్పత్తి శ్రేణుల కోసం విక్రేతల జాబితాలపై ఆటోమేటిక్ గా రేట్లను , లను నవీకరిస్తుంది. పన్ను కోడ్స్ యొక్క సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడంపై మాస్టర్ క్లాసెస్ సహా మేము విక్రేతలకు సమగ్రమైన వ్యవస్థలను కూడా అందచేస్తున్నాము. పై విక్రేతలు ఉత్పత్తుల యొక్క ధరలపై పూర్తి నియంత్రణను కొనసాగిస్తుండగా, వర్తించే ఉత్పత్తి శ్రేణుల్లో కస్టమర్లకు తగ్గింపుల యొక్క ప్రయోజనాలను మేము వాటిని సౌకర్యవంతంగా అందచేయడానికి మేము వారికి వీలు కల్పిస్తున్నాము. ఈ పండగ సీజన్ లో, ప్రయోజనాలు, ఉత్తేజభరితమైన ఆఫర్లు , సాటిలేని ఎంపికతో తమ ఆదాలను అత్యధికం చేయడానికి కస్టమర్ల కోసం అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సరైన సమయం. కస్టమర్లు 1 లక్షకు పైగా ఉత్పత్తులు , శామ్ సంగ్, ఆపిల్, ఇంటెల్, టైటాన్, లిబాస్, , లోరియల్ సహా ప్రముఖ బ్రాండ్స్ నుండి 30,000ం కొత్త విడుదలల్ని అన్వేషిస్తారు. రూ. 43,749కి 15, రూ. 71, 999కి శామ్ సంగ్ గాలక్సీ %వా24 ఖశ్రీతీఖ 5+% గొప్ప డీల్స్ సహా ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ, హెూమ్, , నిత్యావసరాలపై 80% వరకు తగ్గింపు పొందవచ్చు. కస్టమర్లు %వాదీ×% క్రెడిట్ , డెబిట్ కార్డ్స్ పై 10% తక్షణ డిస్కౌంట్ , %జువీ×% లావాదేవీలను, ఇతర ప్రముఖ బ్యాంక్స్ నుండి ప్రముఖ ఆఫర్లు , అమేజాన్ పే %×జ×జ×% బ్యాంక్ క్రెడిట్ కార్డ్ తో అపరిమితమైన క్యాష్ బాక్ ను కూడా ఆనందించవచ్చు. ఇవే కాకుండా, స్టైల్ గా సంబరం చేయడానికి మీకు అవసరమైన సంప్రదాయబద్ధమైన అలంకరణ నుండి ట్రెండీ ఎలక్ట్రానిక్స్ వరకు ప్రతిది నవరాత్రి, దసరా స్టోర్ మీకు అందచేస్తుంది-అన్ని పండగ అవసరాలపై కనీసం 50% తగ్గింపను ప్రదర్శిస్తుంది.

### దీపావళి కానుకల కోసం

# ఖర్చు వద్దు: ఆర్థిక శాఖ



దీపావళి వేళ కానుకలు ఇచ్చిపుచ్చుకుంటూ పండగ ఆనందాన్ని ఇతరులతో పంచుకుంటాం. అయితే ఇకపై దీపావళి లేక ఇతర పండగల సమయాల్లో కానుకల కోసం ప్రజల సొమ్ము ఖర్చుపెట్టొద్దని కేంద్ర ఆర్థికశాఖ ఆదేశాలు ఇచ్చింది. ఈమేరకు అన్ని మంత్రిత్వశాఖలు, విభాగాలకు నోటీసులు ఇచ్చింది. ఆర్థిక క్రమశిక్షణను పాటించేందుకు, అనవసర ఖర్చులు అరికట్టేందుకు ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాల్లో ఇదో భాగమని పేర్కొంది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని వ్యయవిభాగం వెల్లడించింది. "ఆర్థిక క్రమశిక్షణను ప్రోత్సహించడం, అనవసరమైన ఖర్చులను అరికట్టడం లక్ష్యంగా ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన వ్యయ విభాగం ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తోంది. ప్రజావనరులను మరింత సమర్థవంతంగా వినియోగించేలా.. దీపావళి, ఇతర పండగలకు బహుమతులు, సంబంధిత వస్తువుల కోసం మంత్రిత్వశాఖలు ఎలాంటి ఖర్చు చేయరాదు" అని ఇటీవల జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది. మామూలుగా పండగ సమయాల్లో పలు విభాగాల్లో కానుకలు పంచడం సంప్రదాయంగా వస్తోంది. ఈ ఆదేశాలతో దానికి ముగింపు పలికే అవకాశం ఉంది.

### బంగారం ఆల్‌టైమ్ రికార్డు..

# 10గ్రా. రూ.1.18 లక్షలు



బంగారం ధర రోజురోజుకు రికార్డు స్థాయిలో దూసుకెళ్తోంది. తాజాగా దిల్లీలో మరో రూ.2 వేలకుపైగా పెరిగి రూ.1,18,900లకు చేరుకుంది. ముందు రోజు రూ.1,16,000గా నమోదైన విషయం తెలిసిందే. అటు వెండి కూడా భారీగా పెరిగింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం దిల్లీ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,39,600కు చేరుకుంది. ఓవైపు డాలరుతో రూపాయి విలువ కనిష్ఠ స్థాయికి పడిపోవడం, హెచ్-1బీ వీసా రుసుము పెంపు నేపథ్యంలో బంగారం ధర సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది.

# జీఎస్టీ 2.0తో ధరల తగ్గింపు లేదంటూ ఫిర్యాదులు..

ఎస్‌టీ సంస్కరణలు అమల్లోకి రావడంతో నిత్యావసరాల నుంచి కార్ల వరకు పన్నుల భారం తగ్గి, కొనుగోలుదార్లకు భారీగా సొమ్ము ఆదా కానుంది. జీఎస్టీ 2.0 అమల్లోకి వచ్చినప్పటికీ కొన్ని ఈ-కామర్స్ వేదికలు ఆ ప్రయోజనాలను బదిలీ చేయడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఈ ఫిర్యాదులపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించాయి. "ధరల మార్పును పర్యవేక్షిస్తున్నాం. ఈ ఫిర్యాదులపై ఇప్పుడే స్పందించలేం. సెప్టెంబర్ 30లోగా క్షేత్రస్థాయిలో జీఎస్టీ అమలుపై నివేదిక అందనుంది" అని పేర్కొన్నాయి. సెప్టెంబర్ ప్రారంభంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ పాలకమండలి 56వ సమావేశంలో 12%, 28% పన్ను శ్లాబులను తొలగించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 5%, 18% శ్లాబులను కొనసాగిస్తున్నారు. ఈ జీఎస్టీ 2.0 సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చింది. దాంతో కిరాణా సరకులపై కుటుంబ ఖర్చులు 13% తగ్గనుండగా, ఒక చిన్న కారు కొనుగోలు చేస్తే దాదాపు రూ.70,000 వరకు ఆదా కానుంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం.. స్టేషనరీ, దుస్తులు, పాదరక్షలు, ఔషధాలపై ఖర్చులు 7-12% తగ్గనున్నాయి. వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఉన్న 18% పన్నును తొలగించడంతో.. ఈ మేరకు ఆదా కానుంది. మొత్తం 375 రకాల వస్తువులపై జీఎస్‌టీ రేట్లు తగ్గాయి. ఈ నేపథ్యంలో జీఎస్టీ (%+ూ%) కొత్త శ్లాబుల అమలు




సరిగా జరుగుతుందా లేదా? అని పరిశీలించేందుకు ప్రత్యేకంగా వ్యవస్థను ఏర్పాటు చేయకపోయినా.. ప్రస్తుత మార్కెట్ ట్రెండ్‌లను కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు గమనిస్తోంది. ఇప్పటికే పలు సంస్థలు పన్ను కోతలతో వచ్చే ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తామని ప్రకటించాయి. కాగా.. దాదాపుగా వ్యక్తిగత వస్తువులన్నింటికీ పన్ను తగ్గించడం ద్వారా దేశీయ వినిమయాన్ని పెంచి.. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్‌టీ మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది.

# కార్ల విక్రయాల్లో 'జీఎస్టీ 2.0' కళ.. తొలి రోజే రికార్డులు



: జీఎస్టీ 2.0 సంస్కరణలు అమల్లోకి రావడంతో వాహనాల ధరలు గణనీయంగా తగ్గాయి. నవరాత్రి తొలిరోజు ఈ తగ్గింపులు కార్ల మార్కెట్‌కు మరింత కలిసొచ్చింది. దేశవ్యాప్తంగా కార్ల అమ్మకాలు జోరందుకున్నాయి. ఈ జీఎస్టీ రాయితీల ప్రభావంతో ముఖ్యంగా ప్యాసింజర్, కమర్షియల్ వాహనాలు ధరలు తగ్గాయి. నవరాత్రి, జీఎస్టీ అమల్లోకి వచ్చిన తొలినాడే మారుతీ సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్ వంటి కార్ల తయారీ సంస్థలు రికార్డుస్థాయిలో అమ్మకాలు జరిపాయి. ఒక్క రోజులోనే మునుపెన్నడూ లేనివిధంగా విక్రయాలు చేసి రికార్డు సృష్టించాయిరేట్లు తగ్గించిన తొలిరోజే దాదాపు 30 వేల కార్లను డెలివరీ చేసినట్లు మారుతీ సుజుకీ తెలిపింది. అలాగే 80 వేల ఎన్‌క్వైరీలు నమోదయ్యాయని పేర్కొంది. 35 ఏళ్లలో వినియోగదారుల నుంచి ఈ స్థాయిలో స్పందన రావడం ఇదే తొలిసారి అని కంపెనీ తెలిపింది. నవరాత్రి తొలిరోజు, జీఎస్టీ అమలుపై కస్టమర్ల స్పందన ప్రోత్సాహకరంగా ఉందని మారుతీ సుజుకీ తెలిపింది. మొదటిరోజే 80వేల కస్టమర్ ఎన్‌క్వైరీలు వచ్చాయని చిన్న కార్లపై బుకింగ్‌లు 50 శాతం పెరిగాయని వెల్లడించిందిఅలాగే హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ 11 వేల యూనిట్ల డీలర్ బిల్లింగ్‌ను నమోదు చేసింది. ఇలా ఒక్క రోజులోనే అత్యధిక సంఖ్యలో అమ్మకాలు నమోదవడం గత ఐదేళ్లలో ఇదే తొలిసారి అని కంపెనీ పేర్కొంది. "జీఎస్టీ ప్రయోజనాలను వినియోగదారులకు పూర్తిగా బదిలీ చేసిన తొలి కంపెనీల్లో ఒకటిగా ఉండటం మాకు ఆనందంగా ఉంది. పండగ సీజన్‌లో వినియోగదారుల ఉత్సాహం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఉత్సాహం ఇలాగే కొనసాగుతుందని ఆశిస్తున్నాం" అని హ్యుందాయ్ ఎండీ తరుణ్ గార్గ్ తెలిపారు.

# హెచ్-1బీ వీసా ఫీజుల వేళ..

### రెండు అమెరికా కంపెనీల్లో భారతీయులకు సీఈఓ పదవి

హెచ్1బీ వీసాల ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం తెలిసిందే. ఈ పరిణామాల వేళ రెండు అమెరికా దిగ్గజ కంపెనీలు తమ సంస్థలకు సీఈఓలుగా ఇద్దరు భారతీయుల పేర్లను ప్రకటించాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయా సంస్థలు తీసుకున్న నిర్ణయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికా టెలికాం దిగ్గజ సంస్థ టి-మొబైల్‌తమ కంపెనీకి సీఈఓగా 55 ఏళ్ల శ్రీనీ గోపాలన్ )ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. నవంబర్ 1న శ్రీనీ గోపాలన్ సీఈఓగా విధుల్లో చేరనున్నట్లు ప్రకటించింది. ఐఐఎం అహ్మదాబాద్ పూర్వ విద్యార్థి అయిన శ్రీనీ.. ప్రస్తుతం టి-మొబైల్‌లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. హిందుస్థాన్ యునిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా వృత్తి జీవితం ప్రారంభించిన ఆయన.. అనంతరం భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్, క్యాపిటల్ వన్, డ్యూష్ టెలికామ్ వంటి సంస్థలలో పలు కీలక పదవులు నిర్వహించారు. టి-మొబైల్ సీఈఓగా ఎంపిక చేయడంపై శ్రీనీ ఆనందం వ్యక్తంచేశారు. తాను పనిచేస్తున్న సంస్థకు సీఈఓగా మారడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. చికాగోకు చెందిన పానీయాల సంస్థ మల్సోన్ కూర్స్



సైతం తమ నూతన సీఈఓగా 49 ఏళ్ల రాహుల్ గోయల్ అనే భారతీయుడిని నియమిస్తున్నట్లు ప్రకటించింది. మైసూర్‌లో ఇంజినీరింగ్ పూర్తి చేసిన రాహుల్ మల్సోన్ కూర్స్ సంస్థలో 24 ఏళ్లుగా పని చేస్తున్నారు. కంపెనీని మరింత ముందుకుతీసుకువెళ్లడానికి, ఎటువంటి సవాళ్లను అయినా ఎదుర్కోవడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు రాహుల్ తెలిపారు. హెచ్-1బీ వీసా కొత్తగా జారీ చేసే హెచ్-1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన లక్ష డాలర్ల ఫీజుతో ఐటీ రంగంలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈనెల 21 నుంచే కొత్త నిబంధన అమల్లోకి వచ్చింది. ఇందుకోసం అధ్యక్షుడు జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఒక ఏడాది పాటు అమల్లో ఉంటుంది. ఈలోపు అమెరికా చట్టసభ కాంగ్రెస్‌లో చట్టం చేస్తే, ఆ తర్వాత పూర్తిస్థాయిలో అమల్లో ఉంటుంది. మనదేశం నుంచి హెచ్-1బీ వీసాపై అమెరికాకు వెళ్లే ఒక ఉద్యోగి సగటు వార్షిక వేతనం 60,000- 140,000 డాలర్ల మధ్యలో ఉంటుంది. ఈ పరిస్థితుల్లో హెచ్-1బీ వీసా కోసం ఒక ఉద్యోగిపై లక్ష డాలర్ల ఫీజు చెల్లించడానికి కంపెనీలు ముందుకురావటం ఎంతో కష్టం. అయితే అమెరికా అవసరాల కోసం.. వైద్య, ఆరోగ్య పరిశోధనలు, రక్షణ వంటి రంగాలకు ఈ ఫీజును మినహాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





# అతడో బ్యాటంబాంబు

ఇన్నింగ్స్‌లో అది తొలి ఓవర్. పేసర్ షహీన్‌షా అఫ్రిది సంధించిన తొలి బంతి సర్రున దూసుకొచ్చింది. అంతే వేగంగా స్టాండ్స్‌లో తేలింది..! కొట్టింది అభిషేక్ శర్మ. ఒకప్పుడు సెహ్వాగ్ ఇలాగే నిర్భీతిగా మొదటి బంతి నుంచే బాదుడు మొదలెట్టేవాడు. ఇప్పుడు అతడిని తలపిస్తూ అబి ,షేక్ ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నాడు. ఆసియాకప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌లు చాలు ఈ లెఫ్ట్ హ్యాండర్ దూకుడు ఏ స్థాయిదో అర్థమవుతుంది. అనిశ్చితికి మారు పేరైన టీ20ల్లో స్థిరంగా ఆడుతూ ఈ కుర్రాడు ఔరా అనిపిస్తున్నాడు. ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించడం.. భారత జట్టుకు వచ్చాక తేలిపోవడం! గత కొన్నేళ్లలో చాలామంది యువ క్రికెటర్ల పరిస్థితి ఇది. కానీ అభిషేక్ వేరు.. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసక బ్యాటర్‌గా వెలుగులోకి వచ్చిన అతడు.. అదే ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఎడాపెడా బాదేయడం కాదు.. కొలిచి కొట్టినట్లు ఎంతో పకడ్బందీగా షాట్లు ఆడడం ఈ కుర్రాడి స్టయిల్. 2018 నుంచి ఐపీఎల్‌లో ఆడుతున్నా.. గత రెండేళ్లుగా అతడు ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో ఈ ఓపెనర్ పాత్ర ఎంతో ఉంది. గత రెండు సీజన్లలోనూ అతడు 190పైన స్ట్రైక్‌రేట్‌తో 400పైన పరుగులు చేశాడు. ట్రావిస్ హెడ్‌తో కలిసి ప్రత్యర్థి బౌలింగ్‌ను ఊచకోత కోశాడు. ఇదే జోరును అంతర్జాతీయ స్థాయికి తీసుకొచ్చి చెలరేగుతున్నాడు. ఇప్పుడు ఆసియాకప్‌లో పాక్ పేసర్లు అఫ్రిది, హారిస్ రవూఫ్‌ల బౌలింగ్‌లో అతడు ఆడిన తీరే ఇందుకు నిదర్శనం. వారిద్దరిని అతడు లెక్కే చేయలేదు. సెహ్వాగ్ ఫుట్‌వర్క్ విషయంలో ఫిర్యాదులు ఉండేవి. కానీ అభిషేక్‌కు మంచి ఫుట్‌వర్క్ ఉంది. బంతి పడుతుండగానే క్రీజులో వదిలి ఆఫ్‌సైడ్ బ్యాట్ ఝుళిపించడం, వికెట్లకు కాస్త పక్కకు జరుగుతూ మెరుపు ఫ్లిక్స్ కొట్టడం.. బుల్లెట్ స్ట్రెయిట్ డ్రైవ్‌లు ఇలా చాలా ఉన్నాయి ఈ కుర్రాడి ఆటలో. ఇన్‌సైడ్ ఔట్ షాట్లు అయితే చూసి తీరాల్సిందే. అంతర్జాతీయ టీ20ల్లో సెంచరీ చేయడం తేలికేం కాదు. అలాంటిది అభిషేక్ రెండుసార్లు మూడంకెల మార్కు దాటడం విశేషం. ఇప్పటిదాకా 21 టీ20ల్లో దాదాపుగా 200 స్ట్రైక్‌రేట్‌తో 708 పరుగులు సాధించిన ఈ ఓపెనర్.. కఠిన ప్రత్యర్థి ఇంగ్లాండ్‌పై 5 మ్యాచ్‌ల్లో 279 పరుగులు చేశాడు.యువీ బాటలో..: భారత క్రికెట్లో తనకుంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాందించిన ఆటగాడు యువరాజ్ సింగ్. గొప్ప క్రికెటర్ కాగలడని క్రికెట్ పండితులు అభిప్రాయపడుతున్న అభిషేక్ వెనుక కూడా యువీనే ఉన్నాడు. ఈ పంజాబ్ క్రికెటర్‌ను ప్రోత్సహించింది.. అతడి సత్తాను గుర్తించి సానబట్టింది ఈ మాజీ స్టారే. అండర్-12 స్థాయి నుంచి అభిషేక్ ముందుండి నడిపించాడు యువీ. అతడి పర్యవేక్షణలో గంటల తరబడి ప్రాక్టీస్‌తో అభిషేక్ రాటుదేలాడు. మరో పంజాబ్ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌తో కలిసి చేసిన సాధన కూడా అభిషేక్‌ను ఓ ప్రత్యేకమైన ఆటగాడిగా మార్చింది. ఒత్తిడికి తలొగ్గకపోవడం.. ప్రత్యర్థి బౌలర్ ఎవరైనా సరే ఎదురుదాడికి దిగడం అభిషేక్ చిన్నప్పుడే నేర్చుకున్నాడు. స్టాన్స్, లాఫ్టెడ్ షాట్లు, మణికట్టును బలంగా ఉపయోగిస్తూ కొట్టే ఫ్లిక్స్ యువీని మాదిరి ఓ స్వింగ్ ఉంటుంది. ఇదే తేలిగ్గా మెరుపు షాట్లు ఆడేందుకు సాయం చేస్తుంది పస్తుత ఆసియాకప్‌లో 208.43 స్ట్రైక్‌రేట్‌తో 173 పరుగులు చేసిన అభిషేక్ అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బ్యాట్‌తోనే కాదు బంతితోనూ మాయ చేయగల సత్తా అభిషేక్‌కు ఉంది. సెహ్వాగ్, యువీ మాదిరే ఉపయుక్తమైన స్పిన్నర్ కూడా. "అభిషేక్ తొలి బంతి నుంచే బాదేందుకు సిద్ధంగా ఉంటున్నాడు. సాధారణంగా మొదటి బంతిని ఏ బ్యాటర్ కూడా దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించరు.



# గుజరాత్‌పై బెంగళూరు విజయం

## గుజరాత్, బెంగళూరు మ్యాచ్‌లో...

జైపూర్: ప్రొ కబడ్డీ లీగ్‌లో బెంగళూరు బుల్స్ 28-24తో గుజరాత్ జెయింట్స్‌పై విజయం సాధించింది. విరామానికి 17-13తో ఆధిక్యంలో ఉన్న బెంగళూరు.. ఆ తర్వాత కూడా ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఆధిక్యాన్ని 23-16కు పెంచుకుంది. గుజరాత్ గట్టిగా ప్రయత్నించినప్పటికీ కీలక సమయాల్లో బెంగళూరు డిఫెన్స్ బలంగా నిలిచింది. బుల్స్ తరఫున ఆకాశ్ షిండే (7), యోగేశ్ (6) రాణించారు. గుజరాత్ తరఫున విశ్వనాథ్, లక్కీ శర్మ చెరో అయిదు పాయింట్లు సాధించారు. మరో మ్యాచ్‌లో యూపీ యోధాస్ 39-22తో తమిళ్ తలైవాస్‌ను ఓడించింది. యూపీ తరఫున గగన్ గౌడ (7), భవాని రాజ్‌పుత్ (6) సత్తా చాటారు. తలైవాస్ జట్టులో నితేశ్ కుమార్ (7) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

# కెప్టెన్సీ నుంచి తప్పుకున్న శ్రేయాస్ అయ్యర్..



లక్నో వేదికగా ఆస్ట్రేలియా-ఏతో జరగనున్న రెండో అనధికారిక టెస్టుకు కేవలం కొన్ని గంటల ముందు ఇండియా-ఏ జట్టులో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. జట్టు కెప్టెన్, స్టార్ మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఆకస్మికంగా ఈ మ్యాచ్ నుంచి తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాల వల్ల తాను ఆడలేకపోతున్నానని జట్టు యాజమాన్యానికి తెలిపి, ముంబైకి తిరిగి వెళ్లినట్లు సమాచారం. ఈ ఊహించని మార్పుతో మొదటి టెస్టులో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించిన వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్ నుంచి తప్పుకున్నప్పటికీ, అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో ప్రారంభమయ్యే టెస్ట్ సిరీస్‌కు తాను అందుబాటులో ఉంటానని సెలక్టర్లకు స్పష్టం చేసినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇటీవల రెడ్ బాల్ క్రికెట్‌లో అయ్యర్ ఫామ్ ఆందోళనకరంగా ఉంది. ఆస్ట్రేలియా-ఏ తో జరిగిన మొదటి టెస్టులో కేవలం 8 పరుగులు మాత్రమే చేసిన శ్రేయాస్, అంతకుముందు దులీప్ ట్రోఫీలోనూ పెద్దగా రాణించలేకపోయాడు. ఈ నేపథ్యంలోనే అతను ఈ విరామం తీసుకుని ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారుమరోవైపు, కొత్త కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన ధ్రువ్ జురెల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. మొదటి అనధికారిక టెస్టులో దేవదత్ పడిక్కల్ (150)తో కలిసి జురెల్ (140) అద్భుత శతకంతో రాణించాడు. వీరిద్దరి ప్రదర్శనతో ఆ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ నేపథ్యంలో రెండో మ్యాచ్‌లో జట్టును ఎలా నడిపిస్తాడనేది ఆసక్తికరంగా మారింది.ఇక జట్టులోనూ కొన్ని మార్పులు చేశారు. పేసర్ ఖలీల్ అహ్మద్ స్థానంలో సీనియర్ బౌలర్ మహమ్మద్ సిరాజ్‌ను తుది జట్టులోకి తీసుకున్నారు. మోకాలి గాయంతో బాధపడుతున్న యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి ఇంకా విశ్రాంతినిచ్చారు. సీనియర్ జట్టులో స్థానం కోసం ఎదురుచూస్తున్న పలువురు ఆటగాళ్లకు ఈ సిరీస్ కీలకం కావడంతో రెండో టెస్టుపై అందరి దృష్టి నెలకొంది.



# లెజెండరీ అంపైర్ డికీ కన్నుమూత

క్రికెట్‌ను ప్రాణంగా ప్రేమించి.. అంపైరింగ్ వృత్తిలో విశేషంగా రాణించిన డికీ బర్డ్ ˇన్నుమూశాడు. ఇంగ్లండ్‌కు చెందిన ఆయన మంగళవారం తుది శ్వాస విడిచాడ క్రికెట్‌ను ప్రాణంగా ప్రేమించి.. అంపైరింగ్ వృత్తిలో విశేషంగా రాణించిన డికీ బర్డ్ కన్నుమూశాడు. ఇంగ్లండ్‌కు చెందిన ఆయన మంగళవారం తుది శ్వాస విడిచాడు. తనదైన అంపైరింగ్‌తో అభిమానుల మనసులు చూరగొన్న డికీ వృద్ధాప్య సమస్యలతో 92 ఏళ్ల వయసులో మరణించాడు. ఆయన మృతి పట్ల యార్క్‌షైర్ క్రికెట్ క్లబ్ సంతాపం తెలియజేసింది.అంతర్జాతీయ మ్యాచులకు అంపైర్‌గా డికీ కెరీర్ చాలా గొప్పగా సాగింది. క్రికెట్ చరిత్రలో ముఖ్యంగా ఐసీసీ వరల్డ్ కప్ చరిత్రలో చిరస్థాయిగా ఆయన పేరు నిలిచిపోతుంది అని యార్క్‌షైర్ క్లబ్ ఒక ప్రకటనలో తెలిపింది. యుక్తవయసులో క్రికెటర్‌గా కెరీర్ ప్రారంభించాడు డికీ. దేశవాళీలో యార్క్‌షైర్, లీసెస్టర్‌షైర్ జట్లు ఆడిన అతడు 93 ఫస్ట్ క్లాస్ మ్యాచుల్లో 3,314 రన్స్ కొట్టాడు. ఆ తర్వాత అంపైరింగ్ వైపు ఆకర్షితులయ్యాడు.1973లో అంపైర్‌గా కెరీర్ ప్రారంభించాడు డికీ. 20 సంవత్సరాలకు పైగా కొనసాగిన ఆయన మొదటి మూడు ప్రపంచ కప్ ఫైనల్స్‌కు అంపైరింగ్ చేశాడు.



# ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్‌కు గాయం..

మహిళల వన్డే వరల్డ్ కప్ సన్నద్ధత సిరీస్‌లో భారత జట్టును ఓడించి జోరు మీదుంది ఆస్ట్రేలియా మరోసారి టైటిల్ కొల్లగొట్టాలని వ్యూహాలు పన్నుతున్న ఆ జట్టుకు అనుకోకుండా భారీ షాక్ తగిలింది. ప్రపంచ కప్ మరో ఏడు రోజుల్లో ప్రారంభం కానుందనగా ఆల్‌రౌండర్ గ్రేస్ హ్యారిస్ టోర్నీకి దూరమైంది. వరల్డ్ కప్ ఆడాలని ఎన్నో కలలు కన్న ఆమెను గాయం రూపంలో దురదృష్టం వెంటాడింది. దాంతో.. నిరాశగా స్వదేశం బయల్దేరనుంది హ్యారిస్. ఈ స్టార్ ఆల్‌రౌండర్ స్థానంలో హీథర్ గ్రాహం ను స్క్వాడ్‌లోకి తీసుకున్నట్టు ఆస్ట్రేలియా క్రికెట్ వెల్లడించింది.%ప్రపంచ కప్ సన్నాహకంగా భారత జట్టుతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో హ్యారిస్ ఒకేఒక మ్యాచ్ ఆడింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మూడో వన్డేకు ముందు తొడ కండరాల నొప్పితో అనాబెల్ సథర్‌లాండ్ ఇబ్బందిపడింది. దాంతో హ్యారిస్‌కు ఛాన్స్ వచ్చింది. కానీ.. ఫీల్డింగ్ చేస్తుండగా ఆమె గాయపడిందిసో.. వరల్డ్ కప్ ఆడాలనే కల నెరవేరకుండానే హ్యారిస్ ఇంటిముఖం పట్టనుంది. 2019 తర్వాత మొదటిసారిగా వరల్డ్ కప్ ముందు మ్యాచ్ ఆడిన ఆమె.. ఈ మెగా టోర్నీలో చెలరేగిపోవాలని భావించింది. అయితే.. గాయం వెంటాడంతో ఉసూరుమంటూ తిరిగి వెళ్లనుందిఆస్ట్రేలియా స్క్వాడ్ : అలీసా హేలీ(కెప్టెన్), తహ్లియా మెక్‌గ్రాత్(వైస్ కెప్టెన్), డార్సీ బ్రౌన్, అషే గార్డ్‌నర్, కిమ్ గార్త్, హీథర్ గ్రాహం, అలనా కింగ్, ఫొబే లిచ్‌ఫీల్డ్, సోఫీ మొలినెక్స్, బేత్ మూనీ, ఎలీసా పెర్రీ, మేగన్ షట్, అనాబెల్ సథర్‌లాండ్, జార్జియా వొల్, జార్జియా వరేహమ్‌ప్రపంచ కప్‌లో అధిపత్యం చెలాయించే ఆసీస్ ఈసారి కూడా మెగా టోర్నీకి పక్కా ప్లాన్‌తో వస్తోంది. టాపార్డర్‌లో దంచికొట్టేందుకు అలీసా హేలీ, డార్సీ బ్రౌన్, ఫొబే లిచ్‌ఫీల్డ్ ఉన్నారు. తహ్లియా మెక్‌గ్రాత్, జార్జియా వరేహం, ఎలీసా పెర్రీ, అషే గార్డ్‌నర్ ఆల్‌రౌండర్లుగా ఇరగదీయడం ఖాయం.

# సెహ్వాగ్‌తో లైవ్ చాట్‌లో.. పాక్ బౌలర్ల పరువు తీసిన అభిషేక్ శర్మ

దుబాయ్: పాకిస్థాన్ బౌలర్ల పరువు తీశాడు అభిషేక్ శర్మ. సోనీ లైవ్ ఛానల్‌లో వీరేంద్ర సెహ్వాగ్‌తో చాట్ చేస్తున్న సమయంలో అభిషేక్ శర్మకొన్ని కామెంట్స్ చేశారు. ఆసియాకప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన సూపర్ ఫోర్ మ్యాచ్‌లో అభిషేక్ శరవేగంగా 74 రన్స్ చేసిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో హరీశ్ రౌఫ్, షాహీన్ షా అఫ్రిది లాంటి బౌలర్లను అభిషేక్ చితక్కొట్టాడు. ఎటువంటి తడబాటు లేకుండానే ఆ బౌలర్లను కొట్టేశాడు అభిషేక్. అయితే స్పోనీ స్పోర్ట్స్ చాటింగ్‌లో అతను ఆసక్తికరమైన కామెంట్ చేశారు. వీరేంద్ర సెహ్వాగ్ లాంటి బ్యాటర్ ఎదుర్కొన్న బౌలర్లు ప్రస్తుతం పాకిస్థాన్ జట్టులో లేరని అభిషేక్ అన్నాడు. అందుకే పాక్ బౌలర్లు తన దూకుడు ను అడ్డుకోలేకపోయినట్లు చెప్పాడు. పాకిస్థాన్ జట్టులో గతంలో ఉన్నట్లు ఉత్తమ బౌలర్లు లేరని, వీరేంద్ర సెహ్వాగ్ ఎదుర్కొన్న లాంటి బౌలర్లు



ఇప్పుడు లేరని అభిషేక్ పేర్కొన్నాడు. వీరూ కొట్టినటువంటి బౌలర్లు ఇప్పుడు తనకేమీ కనిపించడం లేదన్నాడుఆ ఛాటింగ్ సమయంలో వీరేంద్ర సెహ్వాగ్ ఓ సూచన చేశాడు. 50, 70 రన్స్ చేసిన సమయంలో.. ఆ స్కోర్లను సెంచరీలుగా మార్చుకోవాలని అభిషేక్‌కు సలహా ఇచ్చాడు. భవిష్యత్తులో ఏదో సందర్భంలో సెంచరీ చేయలేకపోయామే అన్న బాధ కలుగుతుందని సెహ్వాగ్ అన్నాడు. 70 స్కోర్ చేసినప్పుడు, 100 మిస్ కావొద్దు అని సునీల్ గవాస్కర్ చెప్పాడని వీరూ గుర్తు చేశాడు. రిటైర్ అయిన తర్వాత 70, 80 రన్స్ స్కోరు చేసిన ఇన్నింగ్స్ గుర్తు వస్తుంటాయని, ఒకవేళ ఆ ఇన్నింగ్స్‌లను సెంచరీగా మలిస్తే కెరీర్ అద్భుతంగా ఉంటుందని, ఎందుకంటే అవకాశాలు మళ్లీ మళ్లీ రావు అని సెహ్వాగ్ అన్నాడు. బాగా ఆడుతున్న రోజు, నాటౌట్‌గా ఉండేందుకు ప్రయత్నించాలని, అదే ఉత్తమం అని అభిషేక్‌తో సెమ్వాగ్ చెప్పాడు.

# బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ ముందు హాజరైన యువరాజ్ సింగ్



న్యూఢిల్లీ: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌తో లింకున్న మనీ ల్యాండరింగ్ కేసులో ఇవాళ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ హాజరయ్యాడు. బెట్టింగ్ యాప్ 1%ఇదీవ్% కేసులో దర్యాప్తు కొనసాగుతున్న విషయం తెలిసిందే. 43 ఏళ్ల యువీ తెలుపు రంగు టీషర్ట్, పాంట్‌లో ఈడీ ఆఫీసుకు వచ్చాడు. సెంట్రల్ ఢిల్లీలో ఉన్న ఈడీ కార్యాలయానికి 12 గంటలకు చేరుకున్నాడు. తన లీగల్ బృందంతో యువీ ఈడీ ఆఫీసుకు వెళ్లాడు. మాజీ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. పీఎంఎల్‌ఏ కేసులో యువీని ప్రశ్నించారు. ఇదే కేసులో ఇన్‌ఫ్లుయెన్సర్ అన్వేషి జైన్ కూడా ఇవాళ ఈడీ ముందు హాజరయ్యాడు.ఇప్పటికే ఈ కేసులో మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్, రాబిన్ ఊతప్పలను ఈడీ ప్రశ్నించింది. టీఎంసీ మాజీ ఎంపీ, నటుడు మిథున్ చక్రవర్తి, బెంగాలీ నటుగు అన్‌కుష్ హజ్రాలను కూడా కొన్ని వారాల క్రితమే ఈడీ విచారణ చేపట్టిందిబెట్టింగ్ యాప్ కేసులో బుధవారం ఫిల్మ్ స్టార్ సోనూ సూద్‌ను కూడా ఈడీ విచారించనున్నది. 1%ఇదీవ్% బెట్టింగ్ యాప్ ద్వారా కోట్లల్లో స్కామ్ చేసి ప్రజల్ని మోసం చేస్తున్నారని ఈడీ ఆరోపిస్తున్నది. పన్నులు కట్టకుండా ఎగవేస్తున్నారని ఈడీ పేర్కొన్నది. 1%ఇదీవ్% బెట్టింగ్ యాప్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్నది. ఆ బుక్‌మేకర్ సంస్థ సుమారు 18 ఏళ్లుగా బెట్టింగ్ ఇండస్ట్రీలో వ్యాపారం చేస్తున్నదికస్టమర్లు వేల రకాల క్రీడలపై బెట్టింగ్ పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఆ కంపెనీకి చెందిన వెబ్‌సైట్ , యాప్ దాదాపు 70 భాషల్లో అందుబాటులో ఉంటుంది. బెట్టింగ్ యాప్ కేసులో మరికొంత మంది క్రీడాకారులు, మూవీ నటులు, ఆన్‌లైన్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, సెలబ్రిటీలను ప్రశ్నించనున్నారు.

మనసులో మాట

# ఆ ఒక్కటి తప్పా కియారా ఖాళీ!





కనీసం వార్ 2 తోనైనా బ్యాలెన్స్ చేద్దామంటే? ఆ సినిమా కూడా తీవ్ర నిరాశనే మిగిల్చింది. మరి ఇప్పుడు కియారా చేతిలో ఎన్ని సినిమాలున్నాయి? అంటే ఒకే ఒక్క చిత్రం కనిపిస్తోంది.భూల్ భూలయ్యా2 తర్వాత కియారా అద్వాణీ సక్సెస్ కి దూరమైంది. ఆ తర్వాత నటించిన జిగ్గజియోగోవింద్ నామ్ మేరాగేమ్ ఛేంజర్ రీసెంట్ రిలీజ్ వార్ 2 కూడా ఫ్లాప్ ఖాతాల్లోనే పడ్డాయి. టాలీవుడ్ నుంచి రిలీజ్ అయిన గేమ్ ఛేంజర్ పై చాలా ఆశలు పెట్టుకుంది కానీ పనవ్వలేదు. హిట్ తో టాలీవుడ్ లో బిజీ అవ్వాలనుకుంది? కానీ వైఫల్యం మళ్లీ వెనక్కి నెట్టింది. కనీసం వార్ 2తోనైనా బ్యాలెన్స్ చేద్దామంటే? ఆ సినిమా కూడా తీవ్ర నిరాశనే మిగిల్చింది. మరి ఇప్పుడు కియారా చేతిలో ఎన్ని సినిమాలున్నాయి? అంటే ఒకే ఒక్క చిత్రం కనిపిస్తోంది.ఇంతకీ ఎవరు హీరోయిన్:అదే కన్నడ చిత్రం టాక్సిక్యశ్ కథానాయకుడిగా తెరకెక్కుతోన్న సినిమా పాన్ ఇండియాలో రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమాలో కియారా పాత్ర ఇంపార్టెన్స్ ఎంత? అన్నది ఆసక్తికరం. ఈ చిత్రంలో చాలా మంద తారాగణం ఉంది. నయనతార, తారా సుతారియా, హ్యూమా ఖురేషీ లాంటి అందమైన భామలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో యశ్ కి జోడీగా ఎవరు నటిస్తున్నారు? అన్నది ఆసక్తికరంగా మారింది. ఆ ఛాన్స్ నయన్ అందు కుందా? కియారాకి వచ్చిందా? వీరిద్దరు గాక మిగతా వాళ్లలో ఎవరైనా ఉన్నారా? అన్న లేకపోలేదు. మరోవైపు టాక్సికక్ పై ఏమంత గొప్పగా బజ్ లేదుటాక్సిక్ పై బజ్ ఎక్కడఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు రోటీన్ గా ఉన్నాయి. మేకింగ్ పరంగానూ కొత్తగా అనిపించలేదనే విమర్శ వ్యక్తమవుతోంది. మరోవైపు ఇప్పటి వరకూ సంగం షూటింగ్ కూడా పూర్తవ్వలేదు. రిలీజ్ కు చాలా సమయం పడు తుంది? అన్నది నెగివిటీని తీసుకొస్తుంది. ఇలాంటి సన్నివేశం ఉన్న చిత్రంలో కియారా భాగమవ్వడం..బాలీవుడ్ లో కొత్త చిత్రాలు వేటికి కమిట్ అవ్వకపోవడంతో ఆందోళన కరంగా మారింది. అలాగే గత ఏడాది ఒక్క సినిమాతో కూడా ప్రేక్షకుల మధ్యలో లేదుకొత్త సినిమాలెప్పుడు కియారా:మరి ఈ ఫేజ్ ని దాటి కియారా కొత్త అవకాశాలు ఎలా అందుకుంటుంది? అన్నది చూడాలి. ప్రస్తుతం కియారా టాక్సిక్ చిత్రీకరణతో పాటు, కుటుంబానికే పరిమితమైంది. తాజాగా బెంగుళూరులో కొత్త షెడ్యూల్ అక్టోబర్ నుంచి మొదలవుతుండటంతో హాజరు కానుంది. ఇది లాంగ్ షెడ్యూల్. ఇందులో యశ్-కియారాలపై కొన్ని కాంబినేషన్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. మరి ఈ సినిమా చిత్రీకరణ ముగిసే లోపు కియారా కొత్త ఛాన్సులేవైనా అందుకుంటా? అన్నది చూడాలి.

## సీతమ్మ స్పీడ్ ఒక్కసారిగా 20కి పడిపోయిందే!

బాలీవుడ్ నటి అలియాభట్ అలియాస్ సీతమ్మ రెండేళ్ల క్రితం వరకూ ఇండస్ట్రీలో ఎంత యాక్టివ్ గా సినిమాలు చేసేదో? చెప్పాల్సిన పనిలేదు. ఏడాదికి రెండు..మూడు సినిమాలతోనైనా ప్రేక్షకుల మధ్యలో ఉండేదిదాదాపు దశాబ్దం పాటు అమ్మడు ప్రయాణం అలాగే సాగింది. ఒక సినిమా సెట్స్ లో ఉండగానే మరో ప్రాజెక్ట్ ఒకే చేయడం పట్టాలెక్కించడం జరిగేది. మధ్య లో హాలీవుడ్ ని కూడా టచ్ చేసింది. బాలీవుడ్లో బిజీగా ఉన్నా హాలీవుడ్లో చిన్న రోల్ అయినా కాదనకుండా పని చేసింది. అంత బిజీగా ఉండే అలియాభట్ స్పీడ్ ఒక్కసారిగా తగ్గిపోయిందిరెండు సినిమాలతోనే బిజీగాప్రస్తుతం అమ్మడి లైనప్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. సెట్స్ లో ఉన్నది రెండు సినిమాలే. ఒకటి ఆల్ఫాఅయితే మరోకటి లవ్ అండ్ వార్ఆల్ఫాఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అమ్మడు స్పై పాత్రలో కనిపించనుంది. యశ్ రాజ్ ఫిలింస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తోన్న చిత్రమిది. అలాగే లవ్ అండ్ వార్ సెట్స్ లో ఉంది. ఈ సినిమా షూటింగ్ నెమ్మదిగా జరుగుతోంది. మరోసారి రణబీర్ కపూర్ తో కలిసి నటిస్తోన్న చిత్రమిది. చేతిలో ఈ రెండు ప్రాజెక్ట్ లు తప్ప కొత్త సినిమాలేవి లేవుకథలు వినడం మానేసిందాకథలు వింటున్నట్లు కూడా బాలీవుడ్ మీడియాలో ఎక్కడా ప్రచారం కూడా జరగలేదు. దీంతో అలియాభట్ ఖాళీ సమయంలో ఏం చేస్తున్నట్లు? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సాధరాణంగా అలియా ఖాళీగా ఉండటం అంటూ తన డిక్షనరీలో ఉండదని ఓ సందర్భంలో తెలిపింది. ఖాళీ సమయంలో కొత్త కథలు వినడం..దర్శక రచయితలో ఇంటరాక్ట్ వంటివి చేస్తానని గతంలో తెలిపింది. వాటిలో నచ్చిన కథలు ఉంటే పిక్ చేసుకుంటుంది. కానీ అలియా ఇప్పుడా పద్దతిని పక్కన బెట్టినట్లు తెలుస్తోందిహాలీవుడ్ గుర్తింపు ప్రత్యేకంఆల్ఫా%-% చిత్రం ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. %-%లవ్ అండ్ వార్%-% మాత్రం వచ్చే ఏడాది రిలీజ్ ప్రాజెక్ట్ గా ప్రకటించారు. అలియా భట్ గతేడాది %-%జిగ్రా%-% సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమా వాటిని అందుకోవడంలో విఫలమైంది. అంతకు ముందు ఏడాదే %-%హార్ట్ ఆఫ్ స్టోన్%-% తో హాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో అమ్మడి పాత్ర చిన్నది కావడంతో విమర్శలకు గురైనా? హాలీవుడ్ పరంగా మంచి గుర్తింపు దక్కింది.

## దీపికా పదుకొణే తీరు అక్కడా అంతేనా!



దీపికా పదుకొణే ఇప్పుడు సంచలనంగా మారిన పేరు. %-%స్పిరిట్%-% చిత్రానికి నో చెప్పడం..అటుపై %-%కల్కి 2%-% నుంచి నిర్మాణ సంస్థ తొలగించడంతో? నెట్టింట టార్గెట్ అయింది. ఎలాంటి కారణాలతో అవకాశాల్ని వదులుకుంది? అన్నది పక్కన బెడితే? ఎవరి వాదనలు వాళు వినిపిస్తున్నారు. ఈ విషయంలో దీపిక కూడా ఎంత మాత్రం తగ్గలేదు. తనవైపు నుంచి తాను చెప్పాలనుకున్నది ప్రత్యక్షంగానో..పరోక్షంగా చెప్పే ప్రయత్నం చేస్తుంది. కానీ వేళ్లన్నీ తప్పంతా దీపిక వైపే చూపిస్తున్నాయి. ఇదంతా టాలీవుడ్కి సంబంధించిన ఎపిసోడ్. తన భాష కాదుఆ స్థానంలో కృతి సనన్తాను లాంచ్ అయిన పరిశ్రమ కాదు కాబట్టి అలా అనుకోవచ్చు. మరి బాలీవుడ్ లోనూ అమ్మడు ఇదే తీరుతో ఉందా? అంటే అవుననే ఓ వార్త వెలుగులోకి వచ్చింది. ఓ ప్రాజెక్ట్ విషయంలో దీపిక తెలుగు సినిమాలను రిజెక్ట్ చేసినట్లే హిందీ చిత్రాన్ని రిజెక్ట్ చేసిందన్న వార్త వెలుగుకి వచ్చింది. టెయిల్%-% కి సీక్వెల్ గా %-%కాక్ టెయిల్ 2%-%ని ప్రకటించిన సంగతి తెలిసిందే.



## ఆ విషయంలో కాంతార టీమ్ ఫెయిలైనట్టే!

ఈ నేపథ్యంలో చాలా మంది ప్రమోషన్స్ పై స్పెషల్ కేర్ తీసుకుంటే మరికొందరు మాత్రం ఉన్న హైప్ చాలనుకుని సరిపెట్టేసుకుంటారు.ఎలాంటి సినిమాకైనా ప్రమోషన్లు అవసరమని సినీ ఇండస్ట్రీలో తలలు పండిన పెద్దలే ఒప్పుకున్నారు. సినిమా ఫలితాలు, ఓపెనింగ్స్ లో ప్రమోషన్లు చాలా కీలక పాత్ర వహిస్తాయని ఎన్నో సినిమాలు నిరూపించాయి. ఈ నేపథ్యంలో చాలా మంది ప్రమోషన్స్ పై స్పెషల్ కేర్ తీసుకుంటే మరికొందరు మాత్రం ఉన్న హైప్ చాలనుకుని సరిపెట్టేసుకుంటారు.కాంతారకు ప్రీక్వెల్ గా కాంతార చాప్టర్1కన్నడ సినిమా కాంతార చాప్టర్1 కూడా అలానే చేస్తోంది. 2022లో వచ్చిన కాంతార సినిమా భారీ బ్లాక్ బస్టర్ గా నిలవగా, ఇప్పుడు ఆ సినిమాకు ప్రీక్వెల్ గా కాంతార చాప్టర్1 వస్తోంది. మొదటి సినిమాకు దర్శకత్వం వహించిన రిషబ్ శెట్టినే ఈ సినిమాకు కూడా దర్శకత్వం వహిస్తూ నటిస్తుండగా, అక్టోబర్ 1న ఈ క్రేజీ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందికాంతార చాప్టర్1 ట్రైలర్ కు మిక్స్డ్ రెస్పాన్స్రిలీజ్ కు పట్టుమని రెండు వారాలు కూడా లేదు. అయినా సరే మేకర్స్ ఈ సినిమా ప్రమోషన్స్ ను వేగవంతం చేయడం లేదు. దానికి తోడు రీసెంట్ గా కాంతార చాప్టర్1 నుంచి రిలీజైన థియేట్రికల్ ట్రైలర్ అనుకున్న రెస్పాన్స్ ను అందుకోలేకపోయింది. ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతుందనుకుంటే ఆ ట్రైలర్ ఆడియన్స్ నుంచి మిక్స్డ్ రెస్పాన్స్ ను అందుకుంది.ను వాడుకోవడంలో ఫెయిల్ అవుతున్న కాంతార టీవ్మామూలుగా ఏదైనా సినిమాకు సీక్వెల్ గానీ, ప్రీక్వెల్ గానీ వస్తుంటే సాధారణంగానే ఆ మూవీపై మంచి క్రేజ్ ఉంటుంది. కాంతార లాంటి బ్లాక్ బస్టర్ మూవీకి ప్రీక్వెల్ వస్తుందన్నప్పుడు కూడా అదే రకమైన హైప్ ఏర్పడింది.




Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamediapvtltd@gmail.com, CELL : 8374758811*